వాసంత్ గత వారం రోజుల్లో వివిధ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
22-12-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 321 పేజీలు: 16 వెల: 6.50

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్ 45
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# మరింత సంక్షేమం.. మరికొంత వికాసం



## దేశవ్యాప్తంగా గ్రామీణులకు పనిదినాలు పెంచిన 'విబిజి రామ్‌జీ'

### కొత్త బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ముర్ము

### శాశ్వత మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

### వ్యవసాయం, జలసంరక్షణకు ప్రాధాన్యం

### సామాజిక భద్రతకు సరికొత్త వ్యూహం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** గ్రామీణప్రాంత నిరుపేదలకు వ్యవసాయ కార్మికులకు నిరంతరపనిదినాలను కల్పించే లక్ష్యంతోమరింత సామాజిక భద్రతను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం అమలుకు తెచ్చిన వికసిత్‌భారత్ గారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ) పథకం ఇపుడు దేశవ్యాప్తంగా గ్రామీణులకు ఉపాధి దినాలను మరింత పెంచేదిగా ఉంది. ఇప్పటివరకూ ఉన్న 100 రోజుల పనిదినాలను విధిగా ఇపుడు 125 రోజులు పనిదినాలు కల్పించాలని దిశా నిర్దేశంచేస్తోంది. విబిజి రామ్‌జీ 2025 పేరిట కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన ఈ బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతోపాటు రాష్ట్రపతిసైతం ఆమోదించడంతో చట్టరూపంలో అమలు లోనికి వచ్చేసింది. గ్రామీణుకు ఉపాధి కల్పించడంతోపాటు >>2

# బడుగులకే పెద్దపీట

### టిడిపి లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

### మొత్తం 25 మందిలో 14 బడుగు, బలహీనవర్గాలకే

### విజయవాడకు గద్దె అనూరాధ, తిరుపతికి పనబాక లక్ష్మి

### పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పోస్టులకు వచ్చిన ప్రతిపాదనలను వడపోసి, వివిధ సామాజిక సమీకరణాల్ని దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు జాబితాను ఖరారు చేశారు. మొత్తం 25 మంది అధ్యక్షుల్లో 14 బడుగు బలహీన వర్గాలకే కేటాయించడం విశేషం. మొత్తం 25 మంది పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుల జాబితాలో బీసీలు 8, మైనార్టీ 1, ఎస్సీలు 4, ఎస్టీ 1, ఉండగా మిగిలిన 11మంది ఓసీలు ఉన్నారు. 5 గురు మహిళలకు చోటు కల్పించారు.

జిల్లా పార్టీ అధ్యక్షులుగా పిలవబడే తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులను అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఆ జాబితా పరిశీలిస్తే, శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా మోదవలస రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పీరికట్ల విఠల్‌రావు నియమితులయ్యారు. విజయనగరానికి కిమిడి నాగార్జున, ప్రసాదుల వరప్రసాద్‌లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులయ్యారు. అరకు(ఎస్టీ) పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా మోజోరు తేజోవతి, ప్రధాన కార్యదర్శిగా దత్తి లక్ష్మణరావు ఎంపికయ్యారు. విశాఖపట్నం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా చోడే వెంకట పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శిగా లొడగల కృష్ణకు బాధ్యతలు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశి నాయుడు ఎంపికయ్యారు. అమలాపురం జిల్లా పార్టీ అధ్యక్షుడుగా గుత్తల సాయి, ప్రధాన కార్యదర్శిగా పాలం రాజు నియమితులయ్యారు. కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులుగా జ్యోతుల నవీన్, ప్రధాన కార్యదర్శిగా పెంకే శ్రీనివాస్ బాబా ఎంపికయ్యారు. రాజమండ్రి జిల్లా పార్టీ అధ్యక్షుడుగా బొడ్డు వెంకట రమణ చౌదరి, ప్రధాన కార్యదర్శిగా కాసి నవీన్‌లకు బాధ్యతలు అప్పగించారు. ఏలూరుపార్టీ అధ్యక్షుడుగా బడేటి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ముత్తారెడ్డి జగ్గవరపు నియమితుల య్యారు. నర్సాపురం జిల్లా పార్టీ అధ్యక్షుడుగా మంతెన రామరాజు, ప్రధాన కార్యదర్శిగా పితాని మోహన్ రావు ఎంపికయ్యారు. విజయవాడ జిల్లా పార్టీ అధ్యక్షుడుగా గద్దె అనురాధ, ప్రధానకార్యదర్శిగా చెన్నుబోయిన చిట్టిబాబు లకు బాధ్యతలు అప్పగించారు. మచిలీపట్నం పార్టీ అధ్యక్షుడుగా వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యద >>2

# శాంతిభద్రతలో రాజీలేదు

### తప్పు చేసినవారికి శిక్ష తథ్యం..

### ఎవరిపైనా కక్ష సాధింపులుండవు..

### టిడిపి విధానాల వల్లే సీమ ఇప్పుడు ఫ్యాక్షన్ రహితం

### మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ డిసెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించాలని ప్రయత్నించే అరాచకశక్తులను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఏ ఒక్కరిపైన ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు పాల్పడటం, అక్రమ కేసులు పెట్టడం జరగదన్నారు. చట్టాన్ని అతిక్రమించి నేరాన్ని చేసిన వారెవ్వరైన ఉపేక్షించేది లేదన్నారు. ఈ విషయంలో మన,తన ఉండదన్నారు. గత పాలకుల అరాచకానికి ప్రజలతో పాటు నేనూ బాధితుడినేననిఅన్నారు. తప్పుడు కేసులతో వేధించడానికి అరెస్టు చేసి జైల్లో పెట్టారనీ... జైల్లో కూడా తన కదలికలు చూడ్డానికి డ్రోన్ ఎగరేశారనీ అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి పై ఇష్టాగోష్టి సమావేశంలో సిఎం చంద్రబాబు స్పందిస్తూ "గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు.

స్పీకర్ అయ్యన్న పాత్రుడుపై అత్యాచారయత్నం కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన కేసుల బాధితులే. నాపై 17 కేసులు పెట్టి వేధించారు. ఇది అరాచకానికి పరాకాష్ట. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారు. అంగళ్లలో నాపై దాడి చేయించి మళ్లీ నా పైనే కేసులు పెట్టారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు తొలగించి వేధించారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జెసి ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బిటెక్ రవి, కూన రవి ఇలా నేతలపై కేసులు పెట్టి వేధించారు. గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే. అమరావతి రైతులు, మహిళలు రాజధాని కోసం పోరాడుతుంటే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారు. అమరావతి రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం పాదయాత్రకూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారు. గత పాలకుల అరాచకాలు భరించలేక పారిశ్రామికవేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారు. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారు. ఆఖరుకు సింగపూర్ లాంటి ప్రభుత్వంపైనా అభాండాలు వేసి ప్రాజెక్టు నుంచి వైదొలిగేలా చేశారు. 2019-24 వరకూ రాష్ట్రం తీవ్రస్థాయిలో అరాచకాలను భరించింది. గత పాలకులు టిడిపి కార్యాలయంపై కూడా దాడి చేశారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. బాధ్యత కలిగిన నాయకుడిని కాబట్టే ప్రజలు నన్ను నాలుగోసారి ఎన్నుకున్నారు.

కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టు చేసి ఉండేవాళ్లం. గతంలో సిఎంగా ఉండగా అలిపిరి వద్ద నక్సల్స్ 23 క్లైమోర్ మైన్లు బ్లాస్ట్ చేశారు. అలాంటి పరిస్థితుల నుంచి బయటపడ్డాను. రాజకీయ, ఆర్థిక, సామాజిక, సమస్యల గురించి నక్సల్స్ కు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తే నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నా ప్రాణాలు త్యాగం చేయడానికైనా సిద్ధపడ్డాను. రాయలసీమలోనూ కరడు గట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను రూపుమాపాం. టిడిపి తీసుకున్న విధానాల వల్లే రాయలసీమలో ఇప్పుడు ఫ్యాక్షన్ లేదు. ఉమ్మడి రాష్ట్రంలో మత విద్వేషాలనూ సమర్ధవంతంగా కట్టడి చేశాం. గత పాలకుల హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఎమ్మెల్యేల ఆవేశానికీ అర్థం ఉంది. అయితే వారు ప్రవర్తించిన విధంగానే మనం >>2

# ఆటోలు, క్యాబ్‌ల కోసం ప్రత్యేక యాప్

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రూపకల్పన

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** మెట్రో సిటీలు, పెద్ద నగరాల్లో ప్రయాణాలకు ఆటోలు, ట్యాక్సీలు, క్యాబ్‌లు బుక్ చేసుకోవడానికి ప్రభుత్వ ఆధీనంలో ఓ పోర్టల్/యాప్‌ను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రూపొందించారు. త్వరలోనే యాప్‌ను విడుదల చేస్తామని, ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వెల్లడించారు. విజయవాడ దుర్గ గుడి, భవానీ ద్వీపం, కృష్ణా నది తీరం వెంబడి ఆలయాల సందర్శనకు వచ్చే పర్యాటకులకు చౌకగా, భద్రంగా రవాణా సేవలు అందించడానికి ఉపయోగపడేలా దీన్ని తయారు చేశారు. సందర్శకుల నుంచి స్థానిక ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఎక్కువ రుసుము డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో, ఆంధ్రా ట్యాక్సీ యాప్‌తో మోసాలకు చెక్ పెట్టనున్నట్లు చెబుతున్నారు. సందర్శకులను చౌకధరల్లో సౌకర్యంగా, భద్రంగా తిప్పడమే ఈ యాప్‌ఉద్దేశం. దీని ద్వారా పర్యాటకం వృద్ధి చెందుతుందని, వాహన దారులకు కచ్చితమైన ఉపాధి లభిస్తుందని >>2




# పోలీసులకు సంక్షేమ రుణాలు ఒక్క రోజులోనే

### పూర్తిగా డిజిటలైజ్ చేసిన ప్రక్రియ

**విజయవాడ.డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ సిబ్బంది సంక్షేమం కోసం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. సంక్షేమ రుణాల మంజూరు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేస్తూ 'అపోలీస్' (ఆటోమేటెడ్ పోలీస్ ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) అనే నూతన విధానాన్ని డిజిపి హరీశ్ కుమార్ గుప్తా ప్రారంభించారు. ఈ కొత్త విధానం ద్వారా గతంలో మూడు నెలల సమయం పట్టే సంక్షేమ రుణ మంజూరు ప్రక్రియ ఇప్పుడు కేవలం ఒక్క రోజులోనే పూర్తవుతుంది.

ఈ సందర్భంగా డిజిపి హరీశ్ కుమార్ గుప్తా ఒక పోలీస్ ఉద్యోగికి తన కుమార్తె వివాహం కోసం రూ.3 లక్షల సంక్షేమ రుణాన్ని కొత్త వ్యవస్థ ద్వారా తక్షణమే మంజూరు చేసి విడుదల చేశారు. అవసరమైన పత్రాలను పరిశీలించిన తర్వాత, దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే రుణం అందించేలా ఈ వ్యవస్థను రూపొందించారు.

పోలీసు శాఖలో పరిపాలనా విధులను సులభతరం చేసేందుకు, కాగిత రహిత పాలనను ప్రోత్సహించేందుకు 'అపోలీస్' ఇఆర్‌పి ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేశారు. డిజిపి కార్యాలయం నుంచి బెటాలియన్లు, యూనిట్ కార్యాలయాల వరకు అన్ని విభాగాలను ఈ ప్లాట్‌ఫామ్ పరిధిలోకి తీసుకువస్తారు. భవిష్యత్తులో మెరుగైన నిర్ణయాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీలను కూడా దీనికి అనుసంధానం చేయనున్నామని తెలిపారు. ఈ >>2



# రైలు టిక్కెట్లు పెంపు

### పెరిగిన ఛార్జీలు 26 నుంచి అమలు

### 215 కి.మీ దాకా మార్పు లేదు..

### ఆపై పైసా, రెండు పైసలు చొప్పున అదనపు ఛార్జీ

### నాన్ ఎసి రైలులో 500 కి.మీకి అదనంగా రూ. 10 పెంపు

### సబర్బన్ ఛార్జీలు యధాతథం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** భారతీయ రైల్వే శాఖ టికెట్ ధరలను సవరించింది. ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం పొందడమే లక్ష్యంగా, టికెట్ ధరలను పెంచింది. పెంచిన ధరలు ఈనెల 26 నుంచి అమల్లోకి వస్తాయని రైల్వే తెలిపింది. తాజా ధరల సవరణలుచూస్తే 215 కిలోమీటర్ల వరకు జనరల్ టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. అంతకుమించి ఎక్కువ దూరం ప్రయాణించే వారికి కిలోమీటరుకు 1 పైసా చొప్పున అదనపు చార్జీ పడుతుంది. అదే సమయంలో ఎక్స్ ప్రెస్, మెయిల్, నాన్ ఎసి రైళ్లలో కిలోమీటరుకు రెండు పైసలు చొప్పున పెరగనుంది. అటు, నాన్ ఎసి రైళ్లలో 500 కిలోమీటర్ల >>2

# తొలి టి20 మ్యాచ్‌లో భారత్ మహిళలు అదుర్స్

### ఎనిమిది వికెట్లతో శ్రీలంక మహిళా జట్టు ఓటమి

2లో



# తొలి టి20 మ్యాచ్‌లో భారత్ మహిళలు అదుర్స్

## ఎనిమిది వికెట్లతో శ్రీలంక మహిళా జట్టు ఓటమి

**విశాఖపట్టణం, డిసెంబరు 22:** మహిళల ఐదు టి20 సిరీస్‌లో భాగంగా భారత జట్టు తొలి సిరీస్‌ను విజయంతో ఆరంభించింది. విశాఖపట్టణంలో షురూ అయిన వన్‌డే ఛాంపియన్ టోర్నీలో తొలి మ్యాచ్‌లోనే భారత మహిళలు అదరగొట్టారు. జెమీమా రోడ్రిగ్స్ 69 నాటౌట్‌గా క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగి శ్రీలంకను చిత్తుగా ఓడించింది. స్మృతి మంధాన25తో హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేసింది. మంధాన ఔటైనా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 15 నాటౌట్‌తో కలిసి కూల్‌గా ఆడిన జెమీమా టీమిండియాను 8వికెట్లతో గెలిపించింది. మరో 5 ఓవర్లు మిగిలి ఉండగానే ప్రత్యర్థిని మట్టికరిపించిన భారత్ ఐదు టీ20ల సిరీస్‌లో 10తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. స్వదేశంలో ఇటీవలే వన్డే ప్రపంచకప్ పట్టేసిన టీమిండియా టీ20 వరల్డ్‌కప్ సన్నద్ధతను ఘనంగా ఆరంభించింది. శ్రీలంకతో విశాఖలో జరిగిన తొలి టీ20లో భారత్ భారీ విజయం సాధించింది. మొదట శ్రీ చరణి1-30, క్రాంతి గౌడ్1-23లు లంకను 121కే కట్టడి చేశారు. అనంతరం స్వల్ప ఛేదనలో షఫాలీ వర్మ9 విఫలమైనా స్మృతి మంధాన 25 తన స్టయిల్లో రెచ్చిపోయింది. ఈ ఫార్మాట్లో 4 వేల క్లబ్‌లో చేరిన మంధాన కాసేపటికే రణవీర ఓవర్లో సిక్సర్‌కు యత్నించి వెనుదిరిగింది. దాంతో రెండో వికెట్‌కు జెమా రోడ్రిగ్స్ 69 నాటౌట్‌తో నెలకొల్పిన 54 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 15 నాటౌట్ తో కలిసి జట్టును గెలుపు దిశగా నడిపించింది జెమీమా. గిమ్హాని వేసిన 12వ ఓవర్లో రెండు ఫోర్లతో అర్థ శతకం పూర్తి చేసుకున్న ఆమె చివరి రెండు బంతుల్ని బౌండరీకి తరలించింది. రణవీర వేసిన 15వ ఓవర్లో జెమీమా సింగిల్ తీయగా 8 వికెట్ల తేడాతో టీమిండియా గెలిచింది. సిరీస్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక ఇన్నింగ్స్ నత్తనడకన సాగింది. ఓపెనర్లు విష్మి గుణరత్నే39, చమరి ఆటపట్టు 15, శుభారంభమిచ్చిన ఆ తర్వాత బ్యాటర్లు సద్వినియోగం చేసుకోలేకపోయారు.

# శాంతిభద్రతలో రాజీలేదు

>> కూడా ప్రవర్తించకూడదు. తప్పు చేసిన ఎవరికైనా శిక్ష తధ్యం. చట్ట ప్రకారం ప్రభుత్వం వ్యవహరిస్తుంది. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కు అనుగుణంగా ఏపీ ముందుకు వెళ్లాలి. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం కట్టడికి చర్యలు..**

"సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటాం. గత పాలకుల హయాంలో అధికారులపై ఒత్తిడి తెచ్చి పోలీసు వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారు. కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నేరస్థులకు అండగా ఉండే రాజకీయాలను నేను ఇంతవరకూ చూడలేదు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలి. వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారు. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండే నాపై కూడా సామాజిక మాధ్యమాల్లో ఫేక్ పోస్టులు పెడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేటియం బ్యాచ్‌లను పెట్టి పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేయిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారం పోయాక మరోలా ప్రవర్తిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా తీవ్రస్థాయిలో వేధింపులు చేస్తున్నారు. వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశాం.

ఫేక్ ప్రచారాలు చేసే నేరస్తులు ప్రపంచంలో ఎక్కడున్నా తీసుకువస్తాం. మహిళలపై కించపరిచేలా పోస్టులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలపై సీరియస్‌గా వ్యవహరిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్నూ ఏమార్చారు. అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారు. ఏమీ తెలియని వారిలా అమాయకంగా వచ్చి స్టేట్ మెంట్ ఇచ్చారు. చివరకు గుండె పోటు కాదు గొడ్డలి పోటు అని తేలింది. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ. రాజకీయపరంగా చాలా మందిని ఎదుర్కొన్న నేను ఇప్పుడు నేరస్తుల్ని ఎదుర్కోవాల్సి వస్తోంది". అని సీఎం అన్నారు.

**మహిళలపై నేరాలను కట్టడి చేశాం..**

మహిళలపై రాష్ట్రంలో నేరాలుతగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతం మేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43 శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15 తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 810 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలుచేపట్టాం.

శక్తి టీమ్‌లను ఏర్పాటు చేసి మహిళల రక్షణపట్ల చర్యలు చేపడుతున్నాం. సెక్సువల్ అఫెండర్లపైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం, ఆన్ లైన్ లోనూ నేరస్తుల ఫోటోలు పెడతాం. రాష్ట్రంలో ఓ ఉద్యమంగా డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నాం. ఈగల్ టాస్క్ ఫోర్సు ద్వారా గంజాయి, మాదకద్రవ్యాలను కట్టడి చేస్తున్నాం. రాష్ట్రంలో గంజాయిని జీరో కల్టివేషన్ స్థాయికి తీసుకువచ్చాం. అయితే పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర అక్రమంగా రవాణా అవుతోంది.

రాష్ట్రంలో సైబర్ ఫ్రాడ్స్ కోట్లలో నష్ట పోతున్నారు. బాగా చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి డబ్బు నష్ట పోతున్నారు. సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్ ఉచ్చులో పడొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేకంగా కార్యాచరణ చేపట్టాం. ఫోరెన్సిక్స్ ను కూడా బలోపేతం చేస్తున్నాం. శాంతిభద్రతల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు" అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



ఆదివారం హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతివనాన్ని సందర్శించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్. చిత్రంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

# క్యాబ్‌ల కోసం ప్రత్యేక యాప్

>> ఆంధ్రా ట్యాక్సీ పోర్టల్/ యాప్‌లో క్యాబ్, ఆటోలను వాట్సప్, ఫోన్‌కాల్, యాప్, క్యూఆర్ కోడ్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఏ ప్రాంతం నుంచి కావాలో యాప్‌లో ఎంటర్ చేస్తే, అక్కడ స్థానికంగా రిజిస్టర్ అయినవి డ్రైవర్ వివరాలతో సహా ఉంటాయి. రవాణా శాఖ అధికారుల ద్వారా పరీక్షి ంచి, ఫిట్‌నెస్ ఉన్నవాటికే అనుమతి ఇస్తారు. మహిళల భద్రత దృష్ట్యా వాహనాల డేటా, బుకింగ్ సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్లకు అందేలా యాప్‌ను రూపొందించారు. ఈ యాప్‌లో నమోదైన వాహనాల సమాచారం రాష్ట్ర డేటా కేంద్రానికి చేరుతుంది. ప్రయాణికుల వ్యక్తిగత డేటా భద్రంగా ఉంటుంది. విజయవాడతో పాటు ఎన్టీఆర్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు రవాణాతో పాటు హోటల్ గదులు బుక్ చేసుకునేందుకు ఆప్షన్స్ ఇచ్చారు. మొత్తం ప్యాకేజీగానూ ఎంచుకోవచ్చు. రైతుల అవసరాల మేరకు డ్రోన్ సేవలు కూడా అందించనున్నారు. కొందరు ఆటో డ్రైవర్లతో ప్రయాణికులకు ఎదురయ్యే సమస్యలకు చెక్ పెట్టేలా పోలీస్ శాఖ క్యూఆర్ కోడ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీనిలో భాగంగా ప్రతి ఆటో డ్రైవర్ సీటు వెనక క్యూఆర్ కోడ్ అతికిస్తున్నారు. దీని ద్వారా ఎవరైనా డ్రైవర్ దురుసుగా ప్రవర్తించినా, మద్యం తాగి వాహనం నడుపుతున్నా, విలువైన వస్తువులు ఆటోలో పోగొట్టుకున్నా సరే ప్రయాణికులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పంపితే చాలు వెంటనే ఆ ఆటో వివరాలతో సహా ఎక్కడుందనేది కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులకు సమాచారం త్వరితగతిన అందుతుంది. దాంతో పోలీసులు అప్రమత్తమై వెంటనే చర్యలు తీసుకుంటారు. మహిళల భద్రతకు అందుబాటులో ఉన్న 100, 112, 181 నంబర్లను సైతం ప్రతి ఆటోలో పొందుపరిచారు.

# రైలు టిక్కెట్లు పెంపు

>> దూరం ప్రయాణానికి టికెట్‌పై అదనంగా రూ.10 పెంచారు. గడచిన దశాబ్దకాలంలో రైల్వే శాఖ తన కార్యకలాపాలను మరింత విస్తృతం చేసిందని, అందుకు అనుగుణంగా మానవ వనరుల శక్తి పెంచుకోవాల్సి ఉందని, ఆదాయం కూడా అవసరమని రైల్వే శాఖ తన ప్రకటనలో పేర్కొంది. 2024-25లో జీతాలు, ఇతర ఖర్చుల రూపేణా రూ.1.15 లక్షల కోట్లు చెల్లించగా, రూ.60 వేలకోట్లతో పెన్షన్లు చెల్లించామని, మొత్తంగా రూ.2.63 లక్షలకోట్ల వ్యయం అయిందని రైల్వే శాఖ వివరించింది. ఆదాయ పెంపు మార్గాల్లో భాగంగా ప్రయాణికులపై చార్జీలు పెంచడంతో పాటు సరకు రవాణాను అధికం చేయడంపైనా దృష్టిసారిస్తున్నామని వివరించింది. ప్రతి 500 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి నాన్ ఎసి టికెట్లపై రూ.10 అదనపు భారం పడుతుంది. పెరిగిన రైల్వే ఛార్జీలు డిసెంబర్ 26 నుంచి అమలులోకి వస్తాయి. సబర్బన్ రైలు ప్రయాణ ఛార్జీలను రైల్వే పెంచలేదు. ఎక్కువ దూరం ప్రయాణాలకు సంబంధించిన ఛార్జీలు పెరిగాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఎయిర్ కండిషన్డ్ లేని (నాన్ ఏసీ) కోచ్‌ల్లో ప్రయాణాలకు కిలోమీటరుకు 2 పైసలు పెంచింది. ఎయిర్ కండిషన్డ్ (ఏసీ) కోచ్‌లలో ప్రయాణ ఖర్చు కూడా కిలోమీటరుకు 2 పైసలు పెరిగింది. దీంతో నాన్ ఏసీ, ఏసీ కోచ్‌ల్లో ప్రయాణాలకు ప్రతి 500 కిలోమీటర్ల దూరానికి రూ.10 అదనంగా ఖర్చు పెరుగుతుంది. మరోవైపు పెరిగిన కొత్త ఛార్జీలు ఈనెల 26 నుంచి అమలులోకి వస్తాయని రైల్వే తెలిపింది. ఛార్జీల పెంపు వల్ల రైల్వే ఆదాయం ఏటా రూ. 600 కోట్లు పెరుగుతుందని పేర్కొంది. రైల్వే ఉద్యోగుల వేతనాల ఖర్చు రూ.1,15,000 కోట్లకు, పెన్షన్ ఖర్చు రూ.60,000 కోట్లకు పెరిగిందని రైల్వే తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైల్వే కార్యకలాపాల మొత్తం ఖర్చు రూ.2.63 లక్షల కోట్లకు పెరిగినట్లు వివరించింది. ఈ నేపథ్యంలో కార్గో, ప్రయాణీకుల ఛార్జీల పెంపుపై దృష్టి సారించినట్లు రైల్వే వెల్లడించింది.

# మరింత సంక్షేమం.. మరికొంత వికాసం

>> గ్రామీణప్రాంతాల్లో శాశ్వత మౌలిక వసతుల కల్పనకు ఈపథకం ప్రాధాన్యతనిస్తోంది. సృష్టించిన కొత్త వనరులన్నీ కూడా వికసిత్ భారత్ జాతీయ గ్రామీణ మౌలిక వనరుల వ్యవస్థలోకి వెళతాయి. ఏకీకృత సమన్వయంతోకూడిన జాతీయాభివృద్ధి వ్యూహంతో కొత్తపథకం అమలవుతుంది. పిఎం గతిశక్తి వంటి జాతీయ వ్యవస్థలతో అనుసంధానించిన ఈ ప్రణాళికలను పంచాయతీలే సిద్ధంచేస్తాయి. వ్యవసాయం, భూగర్భజలాలనున పెంపొందించడం, మిషన్ అమృత్ సరోవర్‌లో పునరుద్ధరించిన 68వేల జలాశయాలు ఆధారంగా చేసుకుని అలాంటి జలసంరక్షణ పథకాలకు ఎక్కువ ప్రాధానం ఉంటుంది. గ్రామీణప్రాంతాల్లో మెరుగైన రోడ్లు, అనుసంధానించడం, ప్రాథమికసేవలు మరింత మెరుగుపరచేలా పనులుంటాయి. వాతావరణముప్పు, పర్యావరణ పరిరక్షనతోకూడిన నీటిసంరక్షణ, వరద నియంత్రణ, భూసంరక్షణ పనుల్లో ఉపాధి హామీ అమలవుతుంది. ఈ కొత్తపథకంద్వారా వలసలను తగ్గించవచ్చని కేంద్రం విశ్వసిస్తోంది. డిజిటల్ వ్యవస్థల వినియోగంతో జవాబుదారీతనం పెరుగుతుందని, డిజటల్ హాజరు, ప్రత్యక్ష చెల్లింపులుఅంటే డిబిటి వ్యవస్థ, డేటా ఆధారిత ప్రణాళికలు అమలవుతున్నాయి.



గ్రామీణ రైతులకు కూలీలను చేరువచేస్తుంది. వ్యవసాయ మౌలికవనరులు పెంపొందిస్తుంది. విత్తనాలు నాటడం, కోతలసమయాల్లో కూలీలు అందుబాటులో ఉండేలాచూసుకోడం కోసం ముమ్మర వ్యవసాయ సీజన్ 60రోజుల్లోను ఈపనులు రాష్ట్రాలు నిలిపివేస్తాయి. అలాగే దినసరి కూలీల వేతనం కృత్రిమ పెరుగుదలను కూడా కట్టడిచేసే వీలు కలుగుతుంది. దీనివల్ల ఆహారోత్పత్తి వ్యయనియంత్రణకు వీలుకలుగుతుంది. పంటనష్టాలను తగ్గిచడం, మార్కెట్ అనుసంధానిత పెంచడం, నిల్వసౌకర్యాలు మరింత మెరుగుపరుస్తుందని అంచనా. అలాగే మురుగునీటిపారుదల, నీటిసంరక్షణ భూసంరక్షణ వంటి పనులు ఎక్కువ ఉంటాయి.

ప్రస్తుత విబిజిరామ్‌జీతో 25శాతంవరకూ అదనపు ఆదాయం పొందగలుగుతారు. వికసిత్‌గ్రామ పంచాయతీ ప్రణాళికలతో ఉపాధి లభ్యత మరింతగా డిజిటల్ వ్యవస్థల్లో తెలుసుకోవచ్చు. బయోమెట్రిక్; ఆధార్ ఆధారిత ధృవీకరణతో వేతన చెల్లింపుల్లో జాప్యం నివారిస్తారు. పూర్తిపారదర్శకంగా ఉంటుంది. 2024-25 నాటికి 99.94 శాతం డిజిటల్‌పద్ధతిలోనే జరుగుతున్నాయి. నిర్ణీత వ్యవదిలో ఉపాధి కల్పించనిపక్షంలో రాష్ట్రప్రభుత్వాలు నిరుద్యోగభృతిని కూడా చెల్లించాలి. మెరుగైన రోడ్లతోపాటు జీవనోపాధికి తోడ్పడే ఆస్తుల కల్పనలతో కూలీలకు నిత్యప్రయోజనం కలుగుతుంది. 20 ఏళ్లనాటి పరిస్థితులకు అనుగుణంగా ఆనాడు ఎంజినరేగాను రూపొందించారు. అప్పటినుంచి గణనీయమైన మార్పులు రావడంతో ఇపుడు విబిజిరామ్‌జీ2025 బిల్లును కేంద్రం తీసుకువచ్చి గ్రామీణప్రాంతాలకు ఎంతోమేలుచేసింది. పెరుగుతున్న రాబడులు, ఆర్థికసదుపాయాల తోడ్పాటుతో 2011.12లో 25.7శాతం ఉన్న పేదరికం 2023-24 నాటికి 4.86శాతానికి తగ్గింది. ఇదే అంశాన్ని పలు సర్వేలుకూడా స్పష్టంచేసాయి. సామాజిక భద్రత వ్యవస్థలతోపాటు మెరుగైన కనెక్టివిటీ, విస్తరించిన డిజిటల్ యాక్సెస్ అంటే అనుసంధానం, వైవిధ్యమైన గ్రామీణ జీవనోపాధితోప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రూపకల్పన చేయడంవల్ల గ్రామీణ నిరుపేదలకు మెరుగైన ఉపాధినందించే కల్పతరువుగా మారుతోంది. ఈ పథకం ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు భరించినా రాష్ట్రాలకు కూడా బాధ్యతలు పెంచింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో 60శాతం కేంద్రం నిధులు అందిస్తే 40శాతం కచ్చితంగా రాష్ట్రాలు భరించాలి. దీనివల్ల పారదర్శకంగా బాధ్యతాయుతంగా విబిజిరామ్‌జీ బిల్లు అమలవుతుందని కేంద్రం భావిస్తోంది.

ఈశాన్య రాష్ట్రాలపరిధిలో అయితే 90శాతం కేంద్రం, 10శాతం రాష్ట్రాలు విధిగా భరిం చాలి. అంతేకాకుండా ఈపథకంలో మహిళల భాగస్వామ్యాన్ని కూడా పెంచాలనినిర్ణయించింది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో 48శాతం మాత్రమే మహిళల భాగస్వామ్యం ఉంటే ప్రస్తుత ఏడాదిలో 56.74శాతం ఉంది. అలాగే ఆధార్‌అనుసంధానం చేసిన కూలీల సంఖ్య 2013-14లో 76 లక్షలుంటే ఇపుడు ఆసంఖ్య 12.11కోట్లకు పెరిగింది. ఎపిబిఎస్‌కింద కవర్‌చేసిన కార్మికులు 11.93 కోట్లవరకూ ఉన్నారు. అలాగే అభివృద్ధిచేసిన ఆస్తులను జియోట్యాగింగ్ చేయడంవల్ల ఇపుడు 6.44 కోట్లకుపైగా ప్రభుత్వ ఆస్తులు జియోట్యాగింగ్ జరిగింది. మొత్తంగా ఈ పథకం అమలులో మందు 37శాతం మాత్రమే ఉన్న ఆన్‌లైన్ చెల్లింపులు ఇపుడు డిబిటి వ్యవస్థతో 99.99శాతం జరుపుతుండటం వల్ల కార్మికుల ఖాతాల్లోకే నేరుగా వేతన సొమ్ము జమ అవుతోంది. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగంగా గ్రామీణ నిరుపేదల జీవితాల్లో వెలుగురేఖలు మరింతగా ప్రకాశించేదిశగా కేంద్రం ఈపథకాన్ని అమలులోకి తెచ్చిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

# ఒక్క రోజులోనే

>> కార్యక్రమంలో భాగంగా 'అపోలిస్' మొబైల్ యాప్‌ను కూడా డిజిపి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా సిబ్బంది సులభంగా సంక్షేమ రుణాలు, సెలవుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే పేస్లిప్స్, మెడికల్ రిపోర్టులు, పోలీస్ శాలరీ ప్యాకేజీ వివరాలను కూడా చూసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో అదనపు డిజిపి ఎన్. మధుసూదన్ రెడ్డి, ఐజిపి సిహెచ్. శ్రీకాంత్, డీఐజీ అన్బు రాజన్‌తో పాటు పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

22-12-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
విదియ ఉ.11.50
ఉత్తరాషాఢ తె.5.21, మూల కార్తె
వర్జ్యం : ఉ.9.47-11.30
దు.మ.12.29-1.04, మ.2.42-3.27
శుభసమయం : ఉ.8.30-9.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఏ పనిని చేపట్టినా చికాకు కలిగిస్తాయి. వాహన సౌఖ్యం కలదు.

**వృషభం:** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** సాంకేతిక పరిశోధన విషయాలపై ఆసక్తి చూపుతారు. వ్యాపారాలలో స్వల్పమార్పులు చోటుచేసుకుంటాయి.

**కర్కాటకం:** చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. పనులు మందకొడిగా సాగుతాయి. నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**సింహం:** దూరప్రాంతాలల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కన్య :** వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది. సోదరుల కలయిక. వాహన సౌఖ్యం.

**తుల :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆస్తి వివాదాలు, కోర్టు కేసులు పరిష్కారదశకు చేరుకుంటాయి. వస్త్రలాభం.

**వృశ్చికం:** స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. స్వల్ప ధనలాభం. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మకరం:** ఋణబాధల నుండి విముక్తి పొందుతారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సోదరుల కలయిక.

**కుంభం:** మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. వ్యాపారాభివృద్ధి పట్ల దృష్టి సారిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం:** పూర్తిగా ఆశలు వదులుకొన్న కార్యక్రమాలను సానుకూలము చేసుకోవటానికి కృషి చేస్తారు. వాహన సౌఖ్యం కలదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

# మైనర్‌పై గ్యాంగ్‌రేప్

## నలుగురు నిందితుల అరెస్ట్

## కోర్టుకు తరలింపు, రిమాండ్

**విజయవాడ, డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి రైల్వేస్టేషన్ సమీపంలో 13 ఏళ్ల మైనర్ బాలికను నలుగురు దుండగలు ఆటోలో ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు స్పందించి, రక్షించారు. బాధితురాలు ఇంటికి చేరుకుని, తల్లికి జరిగిన ఘటన వివరించగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన ఈ నెల 18న రాత్రి 10 గంటల సమయంలో జరగ్గా, ఆలస్యంగా వెలుగుచూసింది. దర్యాప్తు చేస్తున్న పోలీసులు నలుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. గుంటూరు నార్త్ డిఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నలుగురు నిందితులను మంగళగిరి టౌన్ సిఐ వీరాస్వామి తమ సిబ్బందితో నడిరోడ్డుపై నడిపిస్తూ, కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత, రక్షణకు గుంటూరు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను ఏ మాత్రం సహించబోమని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# బడుగులకే పెద్దపీట

>> ర్శిగా గోవు సత్యనారాయణ నియమితులయ్యారు. గుంటూరు పార్టీ అధ్యక్షుడుగా పిల్లి మాణిక్యరావు, ప్రధాన కార్యదర్శిగా పోతినేని శ్రీనివాసరావు ఎంపికయ్యారు. నర్సరావుపేట జిల్లా పార్టీ అధ్యక్షుడుగా షేక్ జానే సైదా, ప్రధాన కార్యదర్శిగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్‌కు పార్టీ ఎంపిక చేసింది. బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా సలగల రాజశేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా నక్కల రాఘవకు బాధ్యతలు ఇచ్చారు. ఒంగోలు జిల్లా పార్టీ అధ్యక్షుడుగా ఉగ్ర నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొఠారి నాగేశ్వరరావు నియమితులయ్యారు. నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడుగా బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి ఎంపికయ్యారు. తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడుగా పనబాక లక్ష్మీ మ్మ, ప్రధాన కార్యదర్శిగా డాలర్ దివాకర్ రెడ్డి నియమితులయ్యారు. చిత్తూరు జిల్లా పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడుగా షణ్ముగ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వై.సునీల్ కుమార్ చౌదరి నియమితులయ్యారు. రాజంపేటకు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా సుగవాసి ప్రసాద్ బాబు, ప్రధాన కార్యదర్శిగా పఠాన్ ఖాదర్ ఖాన్‌కు బాధ్యతలు ఇచ్చారు. కడప జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వై.ఎస్ జబీవుల్లా నియమితులయ్యారు. కర్నూలు జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా గుడిశె కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శిగా పూల నాగరాజు యాదవ్ నియమితులయ్యారు. నంద్యాల జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా గౌరు చరితారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్ఎండి ఫిరోజ్ నియమితులయ్యారు. అనంతపురం జిల్లా అధ్యక్షుడుగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్ చౌదరి ఎంపికయ్యారు. హిందూపూర్ జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా ఎం.ఎస్. రాజు, ప్రధాన కార్యదర్శిగా హనుమప్ప నియమితులయ్యారు.

సోషల్ ఇంజనీరింగ్‌లో భాగంగా బడుగులకు ఎక్కువ పదవుల కేటాయించారు. క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేలా పదవుల కేటాయింపు జరిగింది. పార్టీ విధేయులకు పెద్ద పీట వేస్తూ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా పదవులు భర్తీ చేశారు. 25 పార్లమెంట్ అధ్యక్ష స్థానాలకు 14 పార్లమెంట్ పార్టీ అధ్యక్ష స్థానాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించారు. 5గురు మహిళలకు పార్లమెంట్ అధ్యక్ష స్థానాలు దక్కాయి. మోజోరు తేజోవతి, గద్దె అనూరాధ, పనబాక లక్ష్మీ మ్మ, గుడిశె కృష్ణమ్మ, గౌరు చరితా రెడ్డిలు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సీనియర్, జూనియర్ కాంబి నేషన్లో ఈ పదవుల కేటాయింపు జరిగింది. నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి పార్లమెంట్ అధ్యక్ష పదవులు దక్కాయి. ఈ జాబితాలో బడేటి రాధాకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, గౌరు చరితా రెడ్డి, ఎంఎస్ రాజు, బీదా రవిచంద్ర యాదవ్‌లు ఉన్నారు. కీలక పార్లమెంట్ నియోజకవర్గాల బాధ్యత లను సీనియర్ నేతలకు అప్పగించారు.

| క్ర.స | పార్లమెంట్ | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |
|---|---|---|---|
| 1. | అనకాపల్లి | బత్తుల తాతయ్య బాబు | లాలం కాశీ నాయుడు |
| 2. | అరకు(ఎస్టీ) | మోజోరు తేజోవతి | దత్తి లక్ష్మణరావు |
| 3. | శ్రీకాకుళం | మోదవలస రమేశ్ | పీరికట్ల విఠల్ రావు |
| 4. | విశాఖపట్నం | చోడే వెంకట పట్టాభిరాం | లొడగల కృష్ణ |
| 5. | విజయనగరం | కిమిడి నాగార్జున | ప్రసాదుల వరప్రసాద్ |
| 6. | అమలాపురం | గుత్తల సాయి | పాలం రాజు |
| 7. | ఏలూరు | బడేటి రాధాకృష్ణ | ముత్తారెడ్డి జగ్గవరపు |
| 8. | కాకినాడ | జ్యోతుల నవీన్ | పెంకే శ్రీనివాస్ బాబా |
| 9. | నర్సాపురం | మంతెన రామరాజు | పితాని మోహన్ రావు |
| 10. | రాజమండ్రి | బొడ్డు వెంకట రమణ చౌదరి | కాసి నవీన్ |
| 11. | బాపట్ల | సలగల రాజశేఖర్ బాబు | నక్కల రాఘవ |
| 12. | గుంటూరు | పిల్లి మాణిక్యరావు | పోతినేని శ్రీనివాసరావు |
| | గుంటూరు | పిల్లి మాణిక్యరావు | పోతినేని శ్రీనివాసరావు |
| 13. | మచిలీపట్నం | వీరంకి గురుమూర్తి | గోవు సత్యనారాయణ |
| 14. | నర్సరావుపేట | షేక్ జానే సైదా | నల్లపాటి రామచంద్ర ప్రసాద్ |
| 15. | విజయవాడ | గద్దె అనురాధ | చెన్నుబోయిన చిట్టిబాబు |
| 16. | చిత్తూరు | షణ్ముగ రెడ్డి | వై.సునీల్ కుమార్ చౌదరి |
| 17. | నెల్లూరు | బీద రవిచంద్ర | చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి |
| 18. | ఒంగోలు | ఉగ్ర నరసింహా రెడ్డి | కొఠారి నాగేశ్వరరావు |
| 19. | రాజంపేట | సుగవాసి ప్రసాద్ బాబు | పఠాన్ ఖాదర్ ఖాన్ |
| 20. | తిరుపతి | పనబాక లక్ష్మి | డాలర్ దివాకర్ రెడ్డి |
| 21. | అనంతపురం | పూల నాగరాజు | జి.శ్రీధర్ చౌదరి |
| 22. | హిందూపూర్ | ఎం.ఎస్. రాజు | హనుమప్ప |
| 23. | కడప | చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి | వై.ఎస్ జబీవుల్లా |
| 24. | కర్నూలు | గుడిశె కృష్ణమ్మ | పూల నాగరాజు యాదవ్ |
| 25. | నంద్యాల | గౌరు చరితారెడ్డి | ఎన్.ఎం.డి. ఫిరోజ్ |

నెల్లూరు పార్లమెంట్‌కు బీదా రవిచంద్ర, విజయ వాడకు గద్దె అనూరాధ, తిరుపతి పార్లమెంటుకు పనబాక లక్ష్మీ మ్మల నియామకం జరిగింది. గోదావరి జిల్లాల్లో సామాజిక సమీకరణాల ఆధా రంగా పదవుల కేటాయిం చారు. క్షత్రియ వర్గం నుంచి మంతెన రామరాజు, కాపు సామాజిక వర్గం నుంచి జ్యోతుల నవీన్, శెట్టి బలిజ సామాజిక వర్గం నుంచి గుత్తల సాయికి చంద్రబాబు పార్లమెంట్ అధ్యక్ష పదవులిచ్చారు. త్రిసభ్య కమిటీ ఇటీవల ఖరారు చేసిన జాబితాలో అయిదుగురు పేర్లు మారాయి. దాదాపు ఖరారైన జాబితా మీడియా ద్వారా బయటకు వచ్చాక పలుచోట్ల నేతల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అందుకనుగుణంగా 5చోట్ల పేర్లు మార్పు జరిగినట్లు తెలుస్తోంది. అనకాపల్లి, కర్నూలు, నంద్యాల, నరసరావుపేట, అనంతపురం లలో గతంలో దాదాపు ఖరారైన పేర్లలో మార్పు జరిగింది.

## జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# గవర్నర్ జస్టిస్ నజీర్, సిఎం చంద్రబాబు

## డిసిఎం పవన్, మంత్రి లోకేష్ కూడా ట్విట్టర్‌లో శుభాకాంక్షలు

### అన్నకు శుభాకాంక్షలు తెలిపిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం జగన్‌కు పుట్టిరోజు సందర్భంగా ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. జగన్ పుట్టిన రోజు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు కేక్ కటింగ్, అన్నదానం చేస్తున్నారు. ఈ క్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జగన్ సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షి ం చారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'వైఎస్ జగన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.



మంచి ఆరోగ్యంతో దీర్ఘా యువు పొందాలని కోరుకుంటున్నా" అంటూ సిఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. మంత్రి నారా లోకేశ్ కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. విజయ సాయిరెడ్డి సోషల్ మీడియా వేదికగా జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్ పుట్టినరోజు సంద ర్భంగా ఇరు తెలుగురాష్ట్రల్లో ఉన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తు న్నారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు, అన్నదానాలతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. జగన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణఆరోగ్యం, సుఖ సంతోషాలు అందించా లని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని డిప్యూటీ సిఎం పవన్ పేర్కొన్నారు. వైఎస్సార్సీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జగన్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. సంకల్పానికి మారుపేరు వైఎస్ జగన్.. విశ్వసనీయతకు నిలువుటద్దం.. మా ఆరాధ్యదైవం జగన్‌అన్నకు జన్మదిన శుభాకాంక్షలు. ప్రజాక్షేత్రంలో మీరు మరిన్ని శిఖరాలు అధిరోహిం చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." అని మాజీ మంత్రి ఆర్కే రోజా విషెస్ తెలిపారు. వైఎస్ఆర్సీ అధినేత, మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డికి మాజీ ఎంపి విజయసాయిరెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగన్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని.. ప్రజా సేవలో వారికి మరింతశక్తి, విజయం లభించాలని కోరుకున్నారు. ఆటు పోట్లను అవలీలగా ఎదుర్కోగల 'ధీరుడికి' జన్మదిన శుభాకాంక్షలు అని మాజీ మంత్రి అంబటి రాంబాబు జగన్‌కు విషెస్ తెలిపారు.

22-12Pg3exHMNWJQE.qxd:22-12Pg3exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1



# శేషాచలంకొండలకు జీవనాడి 'దివ్యఔషధ వనం'

## రూ.4.25కోట్లతో 3.90ఎకరాల్లో ఏర్పాటు



**తిరుమల,డిసెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండలకు మరో మణిహారం చేరనుంది. భారతీయ సాంప్రదాయ వైద్యానికి ప్రాణంపోసే ఔషధమొక్కల సంరక్షణ లక్ష్యంగా తిరుమలలో "దివ్యఔషధవనాన్ని" ఏర్పాటుచేయాలని టిటిడి నిర్ణయించింది. తిరుమలలో జీఎన్‌సి టోల్‌గేట్‌కు సమీపంలో దిగువ,ఎగువ ఘాట్‌రోడ్లకు మధ్యలో ఉన్న 3.90 ఎకరాల స్థలంలో ఈ దివ్యఔషధవనం అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలతో టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు స్వయం నిర్ణయంతో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు సిద్ధం చేశారు. 2026 జనవరిలో పనులు ప్రారంభించి మొక్కలను పెంచనున్నారు. భక్తుల సందర్శనకు వీలుగా పార్కింగ్, మౌళిక సదుపా యాలు ఏర్పాటుచేసి 2026 చివరికి పూర్తి స్థాయిలో ఔషధవనాన్ని అందుబాటులోకి తీసుకు రానున్నారు. 4.25కోట్ల రూపాయల అంచనాతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు టిటిడి బోర్డు ఆమోదం తెలిపింది. అరుదైన, జీవపరి ణామం ఉట్టిపడే శేషాచలం అడవుల్లో అంతరించిపోతున్న ఔషధమొక్కలకు నిలయంగా ఉన్న ఈ దివ్యఔషధవనం ఏర్పాటుచేసేందుకు టిటిడి సంకల్పించింది. ఔషధమొక్కలను సంరక్షిస్తూ ప్రజలకు పరిచయం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. దీనిద్వారా పర్యావరణ పరిరక్షణ,జీవ వైవిధ్య సంరక్షణ లక్ష్యాలకు దివ్య ఔషధ వనం తోడ్పడనుంది. దక్షిణభారత దేశంలోనే ఈ తరహాలో రూపొందించనున్న ఔష ధవనం భక్తులు, పరిశోధకులు, విద్యార్థులు ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

**భక్తి విజ్ఞానం ప్రకృతి సమ్మేళనం**

తిరుమలలో టిటిడి ఏర్పాటుచేయనున్న దివ్య ఔషధవనంలో దేహ చికిత్స వనం, సుగంధ వనం, పవిత్రవనం, ప్రసాద వనం, పూజాద్రవ్య వనం, జీవరాశివనం, కల్పవృ క్షధామం, ఔషధకుండి, మూలికావనం, విశిష్టవృక్ష వనం, ఔషధమొక్కలు వంటి 13రకాల ప్రత్యేక థీమ్ ఆధారిత విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ఇవి భక్తులకు ఆధ్యా త్మిక అనుభూతిని కలిగించడమేగాక ఔషధ విజ్ఞానం, ప్రకృతిపై అవగాహనను పెంపొందించనున్నాయి.

# తిరుపతిలో అధునాతన బస్ టెర్మినల్

## పాతబస్టాండు స్థానంలోనే అద్భుతంగా ఇంటెగ్రేటెడ్ భవనం నిర్మాణానికి కసరత్తు



**తిరుపతి,డిసెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని దశాబ్దాల క్రిందట అప్పటి తిరుమల యాత్రికుల అవసరాలకు అనుగుణంగా తిరుపతినగరంలో నిర్మితమైన సెంట్రల్ ఆర్టీసి బస్టాండు ఇప్పటి భక్తుల రద్దీకి ,విపరీతంగా పెరిగిన ప్రయాణీల సేవలకు తగ్గట్లు లేకపోవడంతో అధునాతన నూతన ఇంటిగ్రేటెడ్ బస్టాండు టర్మినల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పదిసంవత్సరాల క్రిందట ప్రతిపాదనలు ఇప్పుడు అమలులోకి వస్తుండటంతో దీనిపై కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. సుమారు 500 కోట్ల రూపాయలు వ్యయంతో గ్రౌండ్‌ఫ్లోర్‌తోబాటు 10 అంతస్థులతో తిరుమల ఆలయ నమూనా తర హాలో ఈ ఆర్టీసి బస్టాండు ఇంటిగ్రేటెడ్ టర్మినల్ నిర్మాణం చేయాలని ఆమోదించారు. తిరుపతి స్మార్ట్‌సిటీ, అంతర్జాతీయ ఖ్యాత ఉట్టిపడేలా అధునాతనంగా బస్‌స్టేషన్ నిర్మాణం పనులు మొదలుకానున్నాయి. ప్రస్తుతం 60వేలమంది ప్రయాణీకులతో ,50వేలమంది వరకు యాత్రికులతో నిత్యం రద్దీగా ఉండే తిరుపతి సెంట్రల్ బస్టాండు (ఏడుకొండలు బస్టాండ్, శ్రీహరిబస్టాండు, శ్రీనివాసాబస్టాండ్) నుండి తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆర్టీసిబస్సులతోబాటు తమిళనాడు, కర్నాటక ,పాండిచ్చేరి రాష్ట్రాల ఆర్టీసి బస్సులు తిరుపతికి వస్తున్నాయి. ఇక్కడకు వస్తున్న ప్రయాణీకుల సౌకర్యం తోబాటు అన్ని రకాల వాణిజ్యసముదాయాలకు నిలయంగా ఇంటిగ్రేటెడ్ బస్టేషన్ అభివృద్ధి చేసేందుకు డిపిఆర్ సిద్ధమైంది. బస్‌టర్మినల్ నుండి కూతవేటు దూరంలో ఉన్న రైల్వేస్టేషన్‌కు స్కైవే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటూకానుంది. 13ఎకరాల్లో ఉన్న తిరుపతి సెంట్రల్ బస్టాండ్ ప్రస్తుతం 70వరకు ప్లాట్‌ఫామ్‌లతో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బస్సుసర్వీసులతో నిండిపో తోంది. ఈ బస్‌స్టేషన్ నుండి తిరుమలకు నేరుగా రోడ్డుసౌకర్యం ఉంది. తిరుపతి విమానాశ్రయంకు కూడా నూతన ఫ్లైఓవర్ నిర్మాణం జరగనుంది. ఈ నిర్మాణ పనులను నేషనల్ హైవేస్ ఆథారిటీ ఆఫ్ ఇండియా చేపట్టనుంది. నూతన టర్మినల్‌లో గ్రౌండ్‌ఫ్లోర్‌లో అన్ని ప్రాంతాలకు వెళ్ళే బస్సుప్లాట్‌ఫామ్‌లు, మొదటి అంతస్థుల నుండి ప్రయాణీకులకు సదు పాయాలు, వాణిజ్యసముదాయాలు, హోటళ్ళు, ఆర్టీసి కార్యాలయాలు,డార్మిటరీలు,డ్రైవర్ల విశ్రాంతి గదులు, ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలు ఉంటాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని 3లక్షలమంది వరకు ప్రయాణీలకు సరిపోయేలా ,మరో నాలుగు దశాబ్దాల వరకు ఇబ్బంది లేకుండా ఈ అధునాతన ఇంటిగ్రేటెడ్ బస్టాండు నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం ఇతరరాష్ట్రాల నుండి బస్టాండుకు వస్తున్న ఆర్టీసి బస్సులతోబాటు తిరుపతి,చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుండి వచ్చే గ్రామీణ ప్రాంతాల ఆర్టీసి బస్సులను తాత్కాలిక బస్టాండులు మంగళం, బైరాగిపట్టెడ,తిరుచానూరుసమీపం, మూవడ మైలు ప్రాంతాల్లో ఏర్పాటుచేయాలని నిర్ణయిస్తున్నారు. ఈ స్థలాలను ఇప్పటికే ఆర్టీసి ఉన్నతాధికారులు పరిశీలించారు.

## మళ్లీ అధికారంలోకి రాగానే

## చేపట్టాల్సిన కార్యక్రమాలపై

# జగన్‌కు స్పష్టత

## వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకా లంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు.

జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

# అలిపిరిలో బ్రీత్ అనలైజర్లతో తనిఖీ

## రూ.8 లక్షల విలువైన పరికరాలు అందజేత



**తిరుమల,డిసెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రానికి మద్యం సేవించి కొండెక్కాలని చూస్తే ఇకపై అలాంటి ఆటలు సాగనీయకుండా తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీచేసేందుకు టిటిడి ,తిరుపతి పోలీసులు రంగం సిద్దం చేసుకున్నారు. ఇందుకు అవసరమైన బ్రీత్ ఎనలైజర్లను టిటిడి తిరుపతి పోలీసులకు అందజేసింది. తొలివిడతలో 20 బ్రీత్‌ఎనలైజర్లు అందజేయగా వీటిల్లో నాలుగు అలిపిరి తనిఖీ కేంద్రానికి, మరో నాలుగు తిరుమలకు అందించారు.మిగిలిన 12 వాటిని తిరుపతిలో ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. తిరుమలను పవిత్రక్షేత్రంగానే భావించి భక్తులు, స్థానికులు, కార్మికులు పవిత్రతను కాపాడటానికి ఇతోధికంగా సహకారం అందించాలి. అయితే కొన్ని సందర్భాల్లో కార్మికులు, స్థానికులు ,యాత్రికులు కూడా మద్యం సేవించి మత్తులో కొండకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వచ్చేస్తున్నారు. ఇలా తోటి భక్తులకు కూడా తీవ్ర ఇబ్బందికలిగిస్తున్నారు. దీనిపై ఇప్పటికే టిటిడికి అందిన ఫిర్యాదులతో తగిన చర్యలకు ఉపక్రమించింది. యాత్రికులను అలిపిరి తనిఖీ కేంద్రంలో తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్‌లో తనిఖీ చేసేందుకు బ్రీత్ ఎనలైజర్లు పరికరాలు అందజేశారు. ఆదివారం ఉదయం టిటిడి ఇఒ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, శ్రీనివాసులు, డిఎస్పీలు రామకృష్ణమాచారి, విజయశేఖర్, సిఐలు హరిప్రసాద్, సంజీవకుమార్, ఎస్ఐలు పాల్గొన్నారు. తిరుమల పోలీసులకు, తిరుపతి ట్రాఫిక్ పోలీసులకు ఇఒ సింఘాల్,ఎస్పీ సుబ్బరాయుడు స్వయంగా అందజేశారు. ఘాట రోడ్లలో రోడ్డుప్రమాదాల నివారణ, భక్తుల భద్రతకు టిటిడి చర్యలు చేపట్టింది. ఇందుకు అనుగుణంగా మద్యంసేవించి బండి నడిపేవారినేగాక కొండెక్కేవారిని పట్టుకునేందుకు ఇవి ఉపయోగిస్తారు. తొలిరోజే ఆదివారం సాయంత్రం అలిపిరి టోల్‌గేట్‌లో వీటిని ఉపయోగించారు. కాగా బ్రీత్‌ఎనలైజర్ల పనితీరును స్వయంగా ఎస్పీ సుబ్బరాయుడు ఇఒకు వివరించారు.

# ఎపి మహిళలకు మరో పథకం

## సిద్ధమవుతున్న ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఏపీ ప్రభుత్వం మరో మంచికబురు తెలిపింది. స్వయం సహాయక సంఘాలకు మరో కీలక బాధ్యతలను అప్పగించనుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. అలాగే పలు కోర్సుల్లో వారికి ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి కల్పిస్తోంది. ఈ క్రమంలో వారి కోసం మరో పథకం ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఏపీలోని ప్రభుత్వ స్కూళ్లల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉంది. ఈ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్మార్ట్ కిచెన్ల బాధ్యతలను మహిళా సంఘాలకు అందించనుంది.వంట వండటమే కాకుండా ప్యాకింగ్, సమయానికి భోజనం పంపించడం, వ్యర్థాల నిర్వహణ వంటి బాధ్యతలను మహిళలకు ఇవ్వాలని నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రంలోని కడప, జమ్మలమడుగు వంటి ప్రాంతాల్లో స్మార్ కిచెన్లను మహిళా సంఘాలకు అప్పగించడంతో సక్సెస్ అయింది. దీంతో త్వరలో మరో 33 స్మార్ట్ కిచెన్ల బాధ్యతలను కూడా వారిని ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

ఇక మహిళా సంఘాల ఆధ్వర్యంలో నేచురల్ ఫార్మింగ్ కూరగాయలు పండిస్తున్నారు. వీటిని మధ్యాహ్న భోజనం పథకానికి ఉపయోగించనున్నారు. మహిళా సంఘాలు పండించిన కూరగాయలు మధ్యాహ్న భోజన పథకంకు సరఫరా చేయడం వల్ల వారికి ఆదాయం లభిస్తుంది. అలాగే సేంద్రీయ వ్యవసాయంపై మహిళా సంఘాలకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఇందుకు మండల సమాఖ్యలు సహాయం చేయనున్నాయి. ఆర్గానిక్ కూరగాయలు మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగించడం వల్ల పిల్లలకు పోషక విలువలు కూడా పెరగనున్నాయి. అంతేకాకుండా మహిళలకు ఉపాధి కూడా లభించనుంది.

# రాజ్యాంగ సూత్రాల మేరకే వ్యవహరించాలి

## జిల్లా న్యాయవ్యవస్థకు ఉత్తమస్థానం కల్పించిన రాజ్యాంగం: 'సుప్రీం' జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా





ప్రసంగిస్తున్న జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**విజయవాడ, డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే భారత న్యాయ వ్యవస్థ అతి పెద్దదని సుప్రీమ్ కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. అనేక దేశాల రాజ్యాంగాల కంటే ఉత్తమ లక్షణాలను కలిగి ఉందన్నారు.న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ మూల స్థంభం అని అన్నారు. జ్యుడిషియల్ అకాడమీలో నిర్వహించిన రాజ్యాంగ దృక్కోణం జిల్లా న్యాయ వ్యవస్థ పాత్ర (అప్ హోల్డింగ్ ద కానిస్టిట్యూషనల్ విజన్ ద రోల్ ఆఫ్ డిస్ట్రిక్ట్ జూడీషియరీ) అనే సెమినార్ లో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఉపన్యాసం చేశారు. న్యాయ వ్యవస్థలో ప్రతి అంశంలో రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా, స్థైర్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమ స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉత్తమ న్యాయం అందించడమే న్యాయ వ్యవస్థ ప్రధాన విధిగా గుర్తించాలని సూచించారు. సామాన్యునికి న్యాయం చేరువ కావడానికి న్యాయ వ్యవస్థ పనితీరు మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. న్యాయ స్థానంలో జరిగే విచారణ సామాన్యునికి సైతం అర్థం కావాలని, అప్పుడే న్యాయ వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం పెరుగుతుందని చెప్పారు. న్యాయ వ్యవస్థ చట్టానికి, గౌరవానికి వారధిగా పనిచేయాలని అందుకు న్యాయ మూర్తులుగా విలువలు, బాధ్యతలు పాటించాలని, మంచి క్రమశిక్షణ, న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉద్బోధించారు. పోటీ తత్వంలో విజయం సాధించే దిశగా ప్రతి న్యాయ మూర్తి తయారు కావాలని, రోజు రోజుకు పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ పాట్రన్ ఆఫ్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జిల్లా న్యాయవ్యవస్థ న్యాయవ్యవస్థలోకే ముఖ్యమైనదని అన్నారు. జీవించే హక్కు కలిగి ఉండడం అంటే వ్యక్తి జీవించడం ఒకటే కాదని, మంచి జీవనాన్ని గడిపే హక్కు కలిగి ఉండటం అని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ పనితీరులో ఏమాత్రం అశ్రద్ధ ఉన్న అధికరణ 14,15 ప్రకారం న్యాయాన్ని సక్రమంగా వెలువరించడం సాధ్యం కాదని అన్నారు. రాజీలేని న్యాయ వ్యవస్థను నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. రాజ్యాంగాన్ని సక్రమంగా పరిరక్షి ంచుకోవడమే రాజ్యాంగానికి ఇచ్చిన విలువ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి , జ్యుడిషియల్ అకాడమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హారి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికి పౌర హక్కులు ఇచ్చిందన్నారు. వీటిని జిల్లా న్యాయ వ్యవస్థ పటిష్టంగా రక్షణ కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారులు పై వచ్చే వివాదాలు చాలా మేరకు సున్నితమైనవని సరైన ప్రక్రియ ద్వారా పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలోనే స్పష్టమైన విధానాన్ని అవలంబించడం ద్వారా కేసుల పరిష్కారంలో రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు చేయవచ్చని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, సౌభ్రాతృత్వం వంటి అంశాలను కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తం కుమార్, హై కోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు, రాష్ట్రంలో వివిధ జిల్లాలో పనిచేస్తున్న న్యాయ అధికారులు పాల్గొన్నారు.

# రైల్లో 7 కేజీల గంజాయి పట్టివేత: ఇద్దరు అరెస్టు



**సింగరాయకొండ, డిసెంబరు 21, ప్రభాత వార్త:** రైల్లో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు 7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ఆదివారం ఉదయం సింగరాయకొండ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఈగల్ టీం సిబ్బంది ఒంగోలు నుంచి సింగరాయకొండ వరకు బొకారో ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఒడిశా రాష్ట్రం నుంచి చెన్నైకి గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 6.770 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయితో కలిసి ఒంగోలు జీఆర్‌పీ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఒంగోలు జీఆర్‌పీ సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ యు.సుధాకర్ ఆధ్వ ర్యంలో ఎస్సైలు సుదర్శన్, చెంచయ్య, శివరామయ్య, జీఆర్‌పీ ఎస్సై కే.మధుసూదన్ రావు, ఏఎస్ఐ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 2,129మంది చిన్నారులకు పోలియో చుక్కలు



**తిరుమల,డిసెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం తిరుమలలో విజయవంతమైంది. శ్రీవారి దర్శనంలోభాగంగా తిరుమలలో పలుచోట్ల 0-5ఏళ్ళలోపు పిల్లలతో వచ్చిన యాత్రికులను గుర్తించి 2,129మందికి టిటిడి వైద్యఆరోగ్యసిబ్బంది పోలియోచుక్కలు వేశారు. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిరంతరాయంగా 25 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించేలా సిబ్బంది చూశారు. అలిపిరి నుండి కాలినడకమార్గాల్లో, తిరుమల ఆలయం వరకు పలుకేంద్రాలను నిర్వహించారు.



## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు సంతోషం

**తిరుమల,డిసెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు సంతోషం కలిగిస్తుందని ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్ దంపతులు, ఏపి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జైసూర్య, జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్, జస్టిస్ శ్యామ్‌సుందర్‌లు ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎపిలో ఇక కేరళ తరహా జలవిహారం

## విజయవాడ బెర్మ్ పార్కు నుంచి పవిత్ర సంగమం వరకు

## సూర్యలంక బీచ్ బ్యాక్‌వాటర్‌లో కూడా... రాత్రి బోటులోనే బస

## అక్టోబరుకల్లా అందుబాటులోకి విలాసవంతమైన పడవలు



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో కీలక ముందడుగు పడింది.విజయవాడ బెర్మ్ పార్కు సూర్యలంక బీచ్ బ్యాక్ వాటర్‌లో పర్యాటకుల కోసం ఐదు అల్ట్రా లగ్జరీ బోట్లు నడిపేందుకు ప్రైవేటు ఆపరేటర్లు ముందుకొచ్చారు. వీరికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రాథమిక అనుమతులిచ్చింది. రెండు చోట్లా ఐదు జెట్టీలు నిర్మించడంతో పాటు బోట్లకు విద్యుత్ సౌకర్యం సంస్థ కల్పించనుంది. ఐదు బోట్లకు సంబంధించిన డ్రాయింగ్‌లకు ఇన్‌లాంట్ వాటర్ వేస్ అథారిటీ అనుమతులు ఆపరేటరుల తీసుకొని బోట్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. 2026 అక్టోబరు నాటికి బోట్లు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో కేరళ తరహాలో నదులు,సముద్రం బ్యాక్ వాటర్‌లో పర్యాటకుల కోసం విలాసవంతమైన పడవలు(అల్ట్రా లగ్జరీ బోట్లు) ప్రైవేటు ఆపరేటర్ల ద్వారా నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ఏడాదిగా ప్రయత్నిస్తోంది. అందుకోసం ఆసక్తి గల సంస్థలను ఆహ్వానించింది. కేరళలో ఇప్పటికే ఈ తరహా సేవలు అందిస్తున్న ఒక సంస్థ ఏపీకి చెందిన మరొకరితో కలిసి ఉమ్మడి భాగస్వామ్యం కింద బెర్మ్ పార్కు నుంచి పవిత్ర సంగమం వరకు రెండు బోట్లు నడిపేందుకు ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి 20 కిలోమీటర్ల మేర సర్వే కూడా చేశారు. ఒక బోటులో ఐదు పడక గదులు,వంద మందికి సరిపడా కాన్ఫరెన్స్ హాలు ఉంటుంది. మరో బోటును 200 మంది డిన్నర్ చేసేందుకు వీలుగా డిజైన్ చేయనున్నారు. రాత్రుల్లో భవానీ ద్వీపం వద్ద బోట్లు నిలిపేలా అక్కడో జెట్టీ,విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నారు.బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ బ్యాక్ వాటర్‌లో నాగరాజు కెనాల్ నుంచి నిజాంపట్నం వరకు మూడు బోట్లు ప్రైవేటు సంస్థలు నడపనునానయి. ఒక బోటులో 9,మరో బోటులో 3,ఇంకో బోటులో 2 పడక గదులు ఉంటాయి. బ్యాక్ వాటర్‌లో దాదాపు 30 కిలోమీటర్ల మేర బోటులో ప్రయాణించవచ్చు. మార్గమధ్యంలో సుందరమైన ప్రాంతాలను కూడా గుర్తించారు.విశాఖ తీరంలో రాజమహేంద్రవరం,కాకినాడలో గోదావరి నదిలో, నాగార్జునసాగర్‌లోనూ అల్ట్రా డీలక్స్ బోట్లు ప్రైవేటు ఆపరేటర్లతో నడిపేలా పర్యాటకాభి వృద్ధి సంస్థ ఫీజబులిటీ సర్వేచేస్తోంది. ఈ ప్రక్రి య పూర్తయ్యాకఆసక్తిగల సంస్థలను ఆహ్వానిస్తారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు

## ఒంగోలులో జరిగిన ఎబివిపి రాష్ట్ర మహాసభకు హాజరు





**ఒంగోలు, ప్రభాతవార్త:** ఒంగోలు పట్టణంలో జరుగుతున్న అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 3వ రోజు శ్రీజనమంచి గౌరీజీ యువపురస్కారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు విచ్చే శారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నూజిళ్ళ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ యాగంటి గోపి, పురస్కార గ్రహీత మదనపల్లికి చెందిన వెల్ విషర్ స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీ గిరీష్ నల్లగుట్ట, రాష్ట్ర మహా సభల స్వాగత సమితి అధ్యక్షులు శివారెడ్డి పాల్గొన్నారు. నూజిళ్ళ శ్రీనివాస్ జనమంచి గౌరీ శంకర్ స్ఫూర్తిదాయక జీవితం గురించి ప్రస్తావన చేశారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా పురస్కారం అందజేయబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ కంభంపాటి హరిబాబు ఏబీవీపీ కార్యకర్తలను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. గౌరిజీ జీవితం నుండి సేవ చేసే లక్షణాన్ని అలవర్చుకోవాలి అన్నారు. గౌరీజీ పేరు మీద సేవా సంస్థల నిర్వాహకులకు అవార్డు ఇవ్వడం అభినందనీయమన్నారు. యువతకు దిశానిర్దేశం చేస్తూ డిగ్రీలతో పాటు నైపుణ్యాలు అలవర్చుకోవాలి అన్నారు. నూతన విద్యా విధానం అమలు సమాజంలో మంచి ప్రయోజనాలు అందిస్తుందన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో ఇతర ప్రాంతాలకు సంబంధాలు మెరుగు పరచడంలో దేశ సమైక్యతను బలోపేతం చేయడంలో ఏబీవీపీ ప్రారంభించిన సీల్ ప్రాజెక్ట్ కీలక పాత్ర వహించింది అన్నారు. విద్యార్థులు ఇక్కడ పర్యటించిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రపంచ వ్యాప్తంగా విశ్వ గురు స్థానంలో ఉన్న భారతదేశంలో నేడు యువత అధికశాతం ఉండటం ప్రయోజనకరమని అయితే నేడు ప్రధాన సమస్యగా మారిన డ్రగ్స్ వినియోగంపై యువత విద్యార్థులు పోరాడాలని అన్నారు. ఇందుకు సంబంధించి మంచి కార్యక్రమాలని రూపొందించి విద్యార్థులలో యువతలో డ్రగ్స్ పట్ల వ్యతిరేకతకు అవగాహన కలిగించాలని ఏబీవీపీ కార్యకర్తలను మార్గదర్శనం చేశారు. తిరుపతికి చెందిన డాక్టర్ లక్ష్మీ నారాయణ సంచాలకత్వంలో సాగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఏబీవీపీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జి రావులపల్లి నాగేంద్ర యాదవ్ పాల్గొన్నారు. కంభంపాటి హరిబాబుతో పూర్వ పరిచయం ఉన్న అనేక మంది మిత్రులు, కార్యకర్తలు వారిని కలిసి జ్ఞాపకాలు పంచుకొన్నారు.

# ఎపి కాంగ్రెస్ చీఫ్ షర్మిలకు జగన్ థాంక్స్



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కూడా తన సోదరుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ట్వీట్ చేశారు. షర్మిల ట్వీట్ కు జగన్ స్పందించారు. థాంక్యూ షర్మిలమ్మ అంటూ రిప్లయ్ ఇచ్చారు. జగన్ స్పందనతో వైసీపీ అభిమానులు ఆనం దంతో పొంగిపోతున్నారు. గత కొంతకాలంగా జగన్, షర్మిల మధ్య విభేదాలు తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ పుట్టినరోజు సందర్భంగా షర్మిల శుభాకాంక్షలు తెలపడం, జగన్ కూడా షర్మిలమ్మ అంటూ స్పందించడం అభిమానులను ఆనందానికి గురిచేసింది.

వార్త

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.

న-జార్జి ఎలియట్

# ఆరని 'రావణ కాష్టం'


బంగ్లాదేశ్ రగడ రావణ కాష్టంలా రగులుకుంటోంది. 1971 నాటి బంగ్లా విమోచన ఉద్యమంలో పాల్గొన్న వారి వారసులకు ఉద్యోగాల్లో అధిక రిజర్వేషన్లు ఇవ్వడాన్ని అక్కడ విద్యార్థి లోకం తప్పు పట్టింది. రిజర్వేషన్ల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడానికి బదులు తమకు ఉద్యోగాలు రాకుండా ఇలాంటి కార్యాచరణ చేపట్టడాన్ని నిరుద్యోగ యువకులకు రుచించలేదు. దాంతో వారంతా ఆనాడే తిరుగుబాటు చేశారు. ఆ ఉద్యమంతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతి జరిగింది. ఆపైన భారత్‌లో ఆమె తలదాచుకోవడంతో తాత్కాలిక ప్రభుత్వ పాలన నోబెల్ గ్రహీత యూనస్ చేతిలోకి వెళ్లింది. ఆ తర్వాత అక్కడి పాలన షేక్ హసీనాకు పూర్తి వ్యతిరేకంగా మారింది. అనేక సందర్భాలను వెలికి తీసి ఆమెను అభిశంసించడమే కాకుండా, ఆమె అనుయాయులకు నిద్ర పట్టకుండా చేసింది. కాగా వచ్చే ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం తేదీలు నిర్వహించింది. గత ఆగస్టులో విద్యార్థుల ఉద్యమానికి నేతృత్వం వహించిన ఇంక్విలాబ్ మంచ్ నేత ఉస్మాన్ షరీఫ్ హాదీ ఢాకా 8 నియోజక వర్గం నుంచి పోటీ చేయదలచి ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతుండగా ఓ ముసుగు మనిషి అతడిని కాల్చాడు. తీవ్ర గాయమై ఆనక సింగపూర్ ఆస్పత్రిలో మరణించాడు. షేక్ హసీనాకు భారత ప్రభుత్వం ఆశ్రయం కల్పించడం నచ్చని హాదీ ఆది నుంచీ భారత్‌పై వ్యతిరేక వైఖరితో ఉండేవాడు. కాగా అతను మృతి చెందాడన్న సమాచారంతో ఢాకాలోను, పలు జిల్లాల్లోను హింసాత్మక ఘటనలు జరిగాయి. భారత రాయబార కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. బంగ్లాదేశ్‌లో పనిలో పనిగా మత విద్వేషాలు కూడా తలెత్తాయి. తాజా దుశ్చర్య భారత్ బంగ్లాదేశ్ మధ్య సత్సంబంధాలను బెడిసికొట్టే పరిస్థితి ఎదురయ్యింది. ఓ అమాయక హిందువుని కొన్ని ఉగ్రవాద ముష్కర మూకలు అతి కిరాతకంగా చంపేశాయి. ఈ ఘటనకు సాకుగా చూపిన అతను ఇస్లాం మత దూషణ చేశాడన్న ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని ఇన్వెస్టిగేషన్ అధికారులే చెప్పినా దాడులు దారి తప్పాయి. ముందుగా అతన్ని చెట్టుకు కట్టి ఉరి తీసి చంపేశారు. డిసెంబరు 18న మెయిమెన్ సింగ్ ప్రాంతంలోని దీపు చంద్ర దాస్ అనే అతను ఇస్లాం మతాన్ని అవమానించాడంటూ అతడి సహోద్యోగి ఉద్యోగరీత్యా ఉన్న దుర్గ కొద్దీ నేరాన్ని ఆరోపించాడు. జరగకూడనిది జరిగిపోయింది.ఫ్యాక్టరీలో గొడవ జరుగుతున్న సమయంలోనే దీపును బయటికి పంపడం వల్లే అతనిని వాళ్లు చంపగలిగారు. తదనంతర పరిణామాల్లో దీపూ నిర్దోషిత్వంపై వివరాలు సేకరించి వెల్లడించిన ప్రముఖ పత్రిక 'డైలీ స్టార్'పై ఆందోళన కారులు మళ్లీ ఆగ్రహించారు. ఆ పత్రిక భవనాలను, యంత్రాలను విధ్వంసం చేసారు. అసలీ నిజాలను పాట్ 14 కంపెనీ కమాండర్ మహమ్మద్ సంసుజమాన్ వెల్లడించగా సదరు వివరాలను ఆ పత్రికలో ఇచ్చారు. పత్రికల ధర్మం. అయినప్పటికీ ఉద్రిక్త వాతావరణంలో ఈ విషయాలను అర్థం చేసుకోలేక ఆందోళన కారులు దాష్టీకానికి ఒడికట్టారు. దీపూ హత్య జాతీయంగా, అంతర్జాతీయంగా కలకలం రేపింది. ఇలా ఓ అమాయక హిందువుని తప్పుడు ఆరోపణలతో చంపేయడాన్ని ఉత్తర హిందూ ఉత్తర అమెరికా హిందూ కూటమి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంగ్లాదేశ్ క్రమేపి ఆటవిక పాలన వైపుగా మరలుతోందని హిందువులపై ఇంతటి దాడులు జరుగుతున్నా అంతర్జాతీయ మీడియా, ప్రపంచ దేశాలు మౌనంగా ఉండటానికి జీర్ణించుకోలేకపోతున్నామని వ్యాఖ్యానించింది. ఇది ఇలా ఉంటే బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం భారతదేశానికి ముప్పుగా పరిణమిస్తుందని మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ బజార్ హెచ్చరిస్తున్నారు. దేశంలో చాలా ఉగ్రవాదుల శిక్షణా శిబిరాలు ఉన్నాయని వెల్లడించారు. బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహించినట్లు తేదీ విడుదలయ్యాక బంగ్లాలో ఇరు వర్గాల దాడులు మళ్లీ ఊపు అందుకున్నాయి. హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని మీడియా స్పష్టంచేస్తోంది. వాస్తవాలు వెలుగులోకి తెచ్చారన్న కారణంగా వివిధ పత్రికా సంస్థలపై దాడులు చేసి పత్రికా స్వాతంత్ర్యానికి మచ్చ తెచ్చారు. ఇలా పత్రికా సంస్థలపై దాడులు చేయడం దురదృష్టకరం. ఉన్నది తాత్కాలిక ప్రభుత్వమైనా బంగ్లాదేశ్‌లో శాంతి భద్రతలను కాపాడడంలో విఫలమవడమే కాదు. కొత్తగా మత విద్వేషాలను కూడా అదుపుచేయలేకపోతోంది. హాదీ మృతి విషయాన్ని తాత్కాలిక ప్రభుత్వ అధినేత మొహమ్మద్ యూనస్ స్వయంగా టీవీలో ప్రకటించారు. ఆ వెంటనే జనం అల్లర్లకు దిగారు. అలాంటి ఉద్వేగాలున్నప్పుడు ఆయనలా చేయకుండా ఉండాల్సింది. ఆయన సంయమనం పాటించి ఆ విషయాన్ని కొంచెం సర్దుకున్నాక చెప్పి ఉంటే ఇంత తీవ్ర స్థాయిలో అలజడులు జరిగే పరిస్థితి ఉండేది కాదు. కానీ ఆయన అలా ఆ దిశగా ఆలోచించ లేకపోయారు. జనం జీర్ణించుకోలేని అంశాలను అదిమిపెట్టి ఉంచితేనే మేలు. ఇప్పటికైనా యూనస్ ప్రభుత్వం భారతీయుల భద్రత రీత్యా గట్టి చర్యలు తీసుకోవాల్సి ఉంది. సంయమనం పాటించే కృషిచేయాలి. హాదీ హంతకులు భారత్‌కు వెళ్లిపోయారన్న అపోహ కూడా ఉంది. ఇలాంటి పరిస్థితిలో పాలకుల మౌనం మంచిది కాదు. అందుకే భారతీయుల కోసం భారత దౌత్య అధికారులు ప్రత్యేక అడ్వైజరీ ఇవ్వాల్సి వచ్చింది. అటు వైపు నుంచి కూడా బంగ్లా పాలకులు అప్రమత్తమవడం అత్యంత ఆవశ్యకం. ఉభయ దేశాల మధ్య అపోహలు, అనుచిత ప్రవర్తనల పర్యవసానాలు ఉండడం శ్రేయస్కరం కాదు.

కేవలం ఆలోచించడం కాదు, ఆచరణ ముఖ్యం. అదీ ఇప్పుడే ప్రారంభించాలి తప్ప రేపటికీ వాయిదా వేయకూడదు.



ఇ. గిబ్బన్

దిగజారడం ప్రారంభించనే కూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్. లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



## రాష్ట్రాలకు గుదిబండ

**ఉపాధి** హామీకి కొత్తబిల్లుతో ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం ఏముంది. ఒకటి పని కల్పన అనేది డిమాండ్ బేస్ కాకుండాప్రభుత్వఇష్టాలమీద ఆధారపడిపోతుంది. అసలు ఈ ఉపాధి హామీ పాత చట్టంలో ఉన్న విశిష్టత ఏమిటి జెండర్ తేడాలు లేకుండా అందరికీ సమాన వేతనం అనే భావం ఒకటి ఉండేది. అయితే ఇప్పుడది ఉండకపోవచ్చు. మూడు ఈ దేశంలో దళితులు ఆదివాసులకు ఈ బిల్ ఆక్సిజన్ లాంటిది, ఇప్పుడు అది మాయం అవుతుంది, ఇప్పటికే వివిధ రకాల సాంకేతిక నిబంధనలతో చాలా మందినిఉపాధిహామీకి దూరంచేశారు. ఇప్పుడు60 రోజుల హాలిడే పేరుతో మరికొంత మంది దూరం అవుతారు. అసలు ఈబిల్‌లో రాష్ట్రాలకు స్వేచ్ఛ లేకపోగా గుది బండ అనిరాష్ట్రాలు అనుకునేట్టు చేయడంలోకేంద్రం ఏ మాత్రం ఆలోచన లేకుండా చేసింది అనడంలో సందేహం లేదు.

- యారా కొమురయ్య, ఆక్కపల్లిగూడెం

## అహంకారం కూడదు

**విద్యవల్ల**వినయం అబ్బుతుందనిఅంటారు. అయితే విద్యావంతులు అందరిలోనూ ఈవినయం ఉన్నట్లు అనిపించదు. వారు మాట్లాడే భాష, కోపంతో వారి నోట నుంచి వచ్చేఅసభ్యకరమైన తిట్లువింటుంటే వీరు నిజంగా అంతా పెద్ద చదువు చదివారా అదీ విదేశాల్లో అనే అనుమానం కలుగుతుంది. తాము అనుకున్నది జరగనప్పుడు తాము కోరుకున్నది అందుకోలేనప్పుడు అందుకు కారణమైన వారిపై ద్వేషంపెంచుకుంటారు. భీష్ముడు అన్నివిద్యల్లోనూ ఆరితేరినవారు. ఎంతటి వారినైనా ఓడించగల మహా బలవంతుడు అయినప్పటికీ అహంకారాన్ని ప్రదర్శించలేదు.

- మిధునం, హైదరాబాద్

## వందేభారత్‌లో స్లీపర్ క్లాస్

**భారతీయ** రైల్వేశాఖ కొత్తగా రెండుస్లీపర్‌క్లాస్‌తో వందే భారత్‌రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆ శాఖ మంత్రివర్యులు ప్రకటించారు. వందే భారత్‌లో ఉన్న రెండు తరగతుల ధరను సామాన్యులే కాకుండా, అత్యవసరం కానిచో జీతగాళ్లుకూడా భరించే అవకాశంలేదు. ఈనేపథ్యంలో స్లీపర్ తరగతితోఉన్న వందేభారత్ రైలు టికెట్‌ఛార్జీ, ప్రయాణం చాలా ఉపయోగపడుతుంది. అత్యంత సాంకేతికతతో, సత్వరంగమ్యం చేరే సదుపాయం కలుగుతుంది.

-బి.మేఘానాథం, విశాఖపట్నం

## అధికార పార్టీ గెలుపు

**ఎన్నికలు** జరిగే సమయానికి తీవ్రవ్యతిరేకతతో గడ్డు పరిస్థితులను ఎదుర్కొని కూడా మహారాష్ట్రలో బిజెపి సారథ్యంలోని మహాయుతి కూటమిఅంతటి ఘనవిజయాన్ని ఎలా సాధించగలిగింది. అలాగే పాలన బాగాలేక తీవ్ర అసంతృప్తితో ఉన్న బీహార్ ప్రజలు కప్పదాట్ల సతీష్‌కుమార్ పార్టీకి రికార్డుస్థాయిలో సీట్లను ఎలా కట్టబెట్టారు. ఇవేకాక మరికొన్ని రాష్ట్రాలలో కూడా ఇలానే జరిగింది. ఫలితాలు అనుమానించేలా వెలుపడ్డాయి. నిజమే రాజు తలచుకుంటే దెబ్బలకి కొదవ ఉండదు. ఇసి బిజెపి ఏకమయితే ప్రత్యర్థి పార్టీలకు గెలుపు అనేది ఉండదు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## నిధులు పెంచాలి

**ఉపాధి** పైన తీవ్రగందరగోళం నెలకొన్న పరిస్థితి కనబడుతుంది. ఒకవేళ ప్రభుత్వం చెపుతున్నట్టుగా ఆస్తుల సృష్టి కి తగ్గట్టు ఖర్చు ఎక్కువ అవుతుంది అనుకుందాం. అప్పుడు నేషనల్ లెవల్ మానిటరింగ్ కమిటీలు ఏమి చేస్తున్నట్టు అసలు చిక్కు ఏమిటి. కేంద్రం తమ బాధ్యతల నుండి తప్పుకోవడమే కదా రాష్ట్రాల ఆదాయాలను లెక్కలోకి తీసుకొనే కొత్త బిల్ తీసుకోస్తాం అని మొత్తుకుంటున్నా అది ఎంత వరకు నిజం అనేది అసలుప్రశ్న. రాష్ట్రాలకు తమ అవసరాలకు తగ్గట్టుపనులు చేసుకునే స్వేచ్ఛ ఇస్తారా లేక ఆర్థిక భారం మాత్రమే మోపుతారా అనేది కూడా అసలు ప్రశ్నే. ఉపాధి హామీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి లేక రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అన్నింటికంటే ముఖ్యంగా బడ్జెట్ పెంచాలి. కేంద్రం ప్రవచిస్తున్న వికసిత భారతం సాకారం కావాలంటే గ్రామీణ స్వరాజ్యం రావాలి అంటే బడ్జెట్ పెంచాలి.

- భారత అవినాష్, జనగామ

## పెండింగ్ దరఖాస్తులు?

**ప్రభుత్వ** కార్యాలయంలో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కారంచేయాలి. రెవిన్యూ, పోలీస్, మానవహక్కుల కమిషన్, కలెక్టర్ ఆఫీస్, విద్యాశాఖలో ఎక్కువ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. శారీరక వికలాంగులకు, ఎస్సి, ఎస్టీ, వర్గాలకు చెందిన దరఖాస్తులు ఆయా శాఖ మండల, జిలా, రాష్ట్రస్థాయి అధికారులుప్రత్యేకంగా కృషి చేయాలి. 1 జనవరి 2026 నూతన సంవత్సర కానుకగా ప్రతి ఆఫీస్‌లో గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం చేయాలి.


-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

# సాంస్కృతిక స్పృహలేని భాషాసేవలేల!

**ఇప్పటికైనా మన విధి విధాన నిర్ణేతలు, తెలుగు భాషాభిమానులు, ముఖ్యంగా తెలుగు సంస్థ వార్త మేల్కొనాలి. నిధుల గురించి సాకులు చెప్పడం మాని, ఉన్న వనరులతో, ఆధునిక ఆలోచనలతో ముందుకు సాగాలి. తమిళులు ఢిల్లీలో చేసిన సాహిత్య యాత్రను ఒక ప్రేరణగా తీసుకోవాలి.మన కవుల రచనలను ప్రపంచ వేదికపై నిలబెట్టాలి. అంతర్జాతీయ యవనికపై తెలుగు జెండా ఎగరడం అంటే కేవలం నాయకుల ప్రసంగాల్లో కాదు పారిస్ లైబ్రరీలోనో, లండన్ బుక్ స్టోర్లోనో మనప్రాచీన తెలుగు రచనల అనువాదం కనిపించినప్పుడు, జర్మన్ విద్యార్థి మన పోతనను చదివి తల ఊపినప్పుడు అప్పుడు నిజమైన తెలుగు వెలుగు ప్రసరించినట్లు. ఆ రోజు త్వరలోనే రావాలని ఆశిద్దాం.**

వెంకట రామయ్య గంపా

సాధారణంగా ప్రాంతీయ భాషా సదస్సులు ఆయా రాష్ట్రాలకే పరిమితం కావడం మనం చూస్తుంటాం. కానీ, తమిళసాహిత్య సదస్సుకు తన కార్యక్షేత్రంగా ఢిల్లీని ఎంచుకోవడం వెనుక ఒక బలమైన సాంస్కృతిక స్పృహ ఉంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని భారతీయ భాషలు సాహిత్య అధ్యయన శాఖలో జరిగిన ఈ మేధోమథనం, వివిధ భాషల విద్యావేత్తలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం ద్వారా, తమిళ సాహిత్యం కేవలం తమిళుల సొత్తు మాత్రమే కాదు, అది భారతీయ విజ్ఞాన సర్వస్వంలో భాగమని నిరూపించింది. ఇది ఇతర భాషా సంస్థలకు ఒక మేలుకొలుపు. తెలుగు భాషకు వెయ్యేళ్ల లిఖిత చరిత్ర ఉంది, రెండు వేల ఏళ్ల మౌఖిక చరిత్ర ఉంది. రాజరాజనరేంద్రుడి ఆస్థానం నుండి, శ్రీకృష్ణదేవరాయల భువన విజయం వరకు మన సాహితీ వైభవం దేదీప్యమానం అని, మన భాష గొప్పదని మనలో మనం చెప్పుకోవడం వేరు, అది ఇతరుల చేత, ముఖ్యంగా భిన్న సంస్కృతుల వారి చేత గుర్తింపు పొందేలా చేయడం వేరు. ఈ విషయంలో తమిళులు చూపిన చొరవ అభినందనీయం. భాష అనేది కేవలం భావ వ్యక్తీకరణ సాధనం మాత్రమే కాదు, అది ఒక జాతి అస్తిత్వ పతాకం. కానీ ఆ పతాకాన్ని మనం ఎగరేస్తున్నామా? ఢిల్లీలో జరిగిన తమిళ సాహిత్య సదస్సును గమనించినప్పుడు,మన తెలుగు వారి స్తబ్దత ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఈ అంతరాన్ని అర్థంచేసుకోవడానికి ఒక చిన్న పరిశీలన అవసరం. ఒక జాతి మనుగడ కేవలం దాని భౌగోళిక సరిహద్దుల మీదో, ఆర్థిక వనరుల మీదో ఆధారపడి ఉండదు. ఆ జాతి తన భాషను, సంస్కృతిని, విజ్ఞానాన్ని ఇతరులకు ఎంత సమర్థవంతంగా పంచగలుగుతుందనే అంశంపైనే దాని అంతర్జాతీయ గుర్తింపు ఆధారపడి ఉంటుంది. దీనినే ఆధునిక పరిభాషలో సాఫ్ట్ పవర్ అంటారు. డిసెంబరు 4, 5, 6, 2025న దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక కార్యశాల, తెలుగు భాషకు ఒక పాఠంగా మారుతుందనిపించింది. చెన్నైకి చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్, ప్రతిష్టాత్మక ఢిల్లీ విశ్వవిద్యాలయపు భారతీయ భాషలు, సాహిత్య అధ్యయన శాఖ సంయుక్తంగా నిర్వహించిన మూడు రోజుల అంతర్జాతీయ కార్యశాల, కేవలం ఒకసాహిత్య సమావేశం మాత్రమే కాదు, అది తమిళ భాష తన ప్రాచీనతను ఆధునిక ప్రపంచానికి చాటిచెప్పిన ఒక వ్యూహాత్మక సాంస్కృతిక విజయం. 12వ శతాబ్దానికి చెందిన ప్రఖ్యాత కవయిత్రి అవ్వైయార్ రచించిన ఆత్తిచూడి అనే నీతినిధుల సంకలనాన్ని ఎంచుకోవడం వెనుక గొప్ప దూరదృష్టి కనిపిస్తుంది. ఇది వేల పద్యాలున్న బృహద్గ్రంథం కాదు, కేవలం 109 చిన్నచిన్న నీతి వాక్యాల సమాహారం. ఈ చిన్న పుస్తకాన్ని ఒకేసారి వివిధ భాషల్లోకి అనువదించే బృహత్తర బాధ్యతను తలకెత్తుకుంది. ఇందులో భారత రాజ్యాంగం గుర్తించిన భాషలతో పాటు, ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషలు, అనేక గిరిజన, మైనారిటీ భాషలు ఉండటం గమనార్హం. కేవలం మూడు రోజుల్లో, 109 వాక్యాలను 60 భాషల్లోకి అనువదించడం, సరిచూడటం, ప్రచురణకు సిద్ధం చేయడం అనేది సాధారణ విషయం కాదు. దీనికి అకడమిక్ డిసిప్లిన్, పకడ్బందీ ప్రణాళిక అవసరం. ఒక పదం మూలార్థం చెడిపోకుండా, లక్ష్య భాషలోని సాంస్కృతిక నేపథ్యానికి అన్వయించేలా అనువాదం సాగాలి. అక్కడ జరిగిన చర్చలు, నిపుణుల సూచనలు, సలహాలు ఈ అనువాద సమస్యల పరిష్కార దిశగా సాగాయి. ఈ 60 పుస్తకాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలకు, విశ్వవిద్యాలయాలకు వెళ్తాయి. మనం కేవలం ఈ ఒక్క సంఘటనను చూసి ఆశ్చ ర్యపోతే సరిపోదు. దీనివెనుక ఉన్న వ్యవస్థాగత నిర్మాణాన్ని అర్థం చేసుకోవాలి. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ వెబ్‌సైట్‌ను కానీ, వారి నివేదికలను కానీ పరిశీలిస్తే కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి




వస్తాయి.వారి జాలగూడు (వెబ్‌సైట్)లో వారిసంస్థ సమాచారం మొత్తం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కేవలం జీతభత్యాలకో,భవనానికో పరిమితం చేయకుండా, ఇటువంటి సృజనాత్మక ప్రాజెక్టుల వైపుకు మళ్ళించడం వారి విజయ రహస్యం. తిరుక్కురల్‌ను ఇప్పటికే ప్రపంచంలోని దాదాపు అన్ని ప్రధానభాషల్లోకి అనువదించారు. ఇప్పుడు ఆత్తిచూడి వంతు.వారు కేవలం తమిళనాడుకే పరిమితం కాకుండా, అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో విజయంసాధించారు. ఇక్కడే మనసును కలిచి వేసే ప్రశ్న ఉదయిస్తుంది. తమిళ సోదరులు ఢిల్లీ నడిబొడ్డున తమ భాషా వైభవాన్ని చాటు తుంటే, మన తెలుగుభాష పరిస్థితి ఏమిటి? మనకు కూడా 2008లోనే ప్రాచీన భాష హోదా లభించింది.మనకు కూడా ఒక క్లాసికల్ తెలుగుసంస్థ ఉంది. కానీ, జాతీయ స్థాయిలో దాని ప్రభావం ఎంత? మన తెలుగు సంస్థ నిర్వహించే కార్యక్రమాలు ఎలా ఉంటాయంటే చూడటానికి బాగున్న ఒక మంచి సమావేశ మందిరం, కొంతమంది ఆస్థాన పండితులు. ఈ పండితుల జాబితా ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. (మ్యూజికల్ ఛైర్స్ ఆటలాగా, వాళ్ళే తిప్పి తిప్పి కూర్చుంటారు). సదస్సు అంశాలు, కవి సమ్మేళనం, సాహిత్యం సమాలోచన,సాహిత్యం సమాజం, తెలుగు భాష ఇలా ఏమాత్రం కొత్తదనం లేని అంశాలు, ఎత్తిపోతల పథకాలను ఎంచుకుంటారు.ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టీబిస్కెట్లు. మధ్యలో ఒకరినొకరు మీరు మహాకవి అంటే కాదు, మీరే యుగకర్త అని పొగుడుకుంటూ, శాలువాలు కప్పుకుంటూ, ఫోటోలు దిగడంతో సభ ముగుస్తుంది. మరుసటి రోజు పత్రికలో ఒక చిన్న వార్త ఘనంగా తెలుగు సదస్సు అంతే! ఆ సదస్సు వల్ల భాషకు, సాహిత్యానికి, లేదా సమాజానికి ఒరిగిన ప్రయోజనం ఏమిటంటే?సమాధానం శూన్యం.తమిళులు వారి ప్రాచీన సాహిత్యాన్ని వివిధ భాషల్లోకి అనువదించి అంతర్జాతీయ పాఠకులకు అందిస్తుంటే, మనవాళ్ళు వచ్చే నెల ఏ అంశం మీద సమావేశం పెడదాం?అని చర్చిస్తుంటారు.తమిళ సెంటర్ పనితీరు రాకెట్ వేగంతో ఉంటే, మనం ఎక్కడున్నామో బయటి ప్రపంచానికి తెలీదు. వారు పుస్తకాలను ప్రచురిస్తుంటే, మనం కాలయాపన చేస్తున్నాం. వారు ప్రపంచానికి చెబుతుంటే, మనం గోడలకు చెప్పుకుంటున్నాం. నిజంగా చెప్పాలంటే, మన సంస్థరహస్య గూఢచారి సంస్థలా పనిచేస్తోంది. అంతర్జాలంలో వారి సమాచారం ఏమీఉండదు. వారు ఏంచేస్తున్నారో ఎవరికీ తెలియదు. బహుశా అదే వారి వ్యూహం ఏమో! ఇది ఎవరినీ నిందించడానికి చేస్తున్న విమర్శ కాదు ఇది ఒక వ్యవస్థాగత వైఫల్యంపై చేస్తున్న ఆవేదన. ఇటీవల కాలంలో తెలుగుకేంద్రం నుండి జాతీయ స్థాయిని ఆకర్షించే నూతన ఆలోచన ఉన్న ఒక్క సదస్సు అయినా జరిగిందా?వేమన పద్యాలు,సుమతీ శతకం, లేదా భర్తృహరి సుభాషితాల తెలుగు అనువాదాలు ఆత్తిచూడి కంటే ఏమాత్రం తక్కువకావు. మన ప్రాచీన రచనల్లోని అంశాలు ప్రపంచ స్థాయికి చెందినవి. కానీ, వాటిని వివిధ భాషల్లోకి అనువదించాలనే ఆలోచన మనకెందుకు రాలేదు? మన దగ్గర నన్నయ, తిక్కన, శ్రీనాథుడు, పోతన వంటి మహాకవులు ఉన్నారు. వారి సాహిత్యాన్నిఇంగ్లీష్‌లోకి లేదా హిందీలోకి అనువదించి,పెంగ్విన్ క్లాసిక్స్ లేదా అంతర్జాతీయ స్థాయి క్లాసిక్స్ వంటి వాటితో కలిసి ప్రచురించే ప్రయత్నం జరిగిందా? కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని తరచుగా వింటుంటాం. కానీ ఉన్ననిధులతో, అందుబాటులోఉన్న సాంకేతికతతో చిన్నచిన్న ప్రాజెక్టులనైనా ఎందుకు చేపట్టలేకపోతున్నాం? ఒకవేళ అటువంటి ప్రాజెక్టులు చేసివుంటే కనీసం జాలగూడులో ఎందుకు లభించడంలేదు? కనీసం జాలగూడును కూడా సరిగా నిర్వహించలేని స్థితిలో ఒక సంస్థఉండడం చాలా బాధాకరం.ఇప్పటికైనా మన విధి విధాన నిర్ణేతలు, తెలుగు భాషాభిమానులు, ముఖ్యంగా తెలుగు సంస్థ వార్త మేల్కొనాలి. నిధుల గురించి సాకులు చెప్పడం మాని, ఉన్న వనరులతో, ఆధునిక ఆలోచనలతో ముందుకు సాగాలి. తమిళులు ఢిల్లీలో చేసిన సాహిత్య యాత్రను ఒక ప్రేరణగా తీసుకోవాలి.మన కవుల రచనలను ప్రపంచ వేదికపై నిలబెట్టాలి. అంతర్జాతీయ యవనికపై తెలుగు జెండా ఎగరడం అంటే కేవలం నాయకుల ప్రసంగాల్లో కాదు పారిస్ లైబ్రరీలోనో, లండన్ బుక్ స్టోర్లోనో మనప్రాచీన తెలుగు రచనల అనువాదం కనిపించినప్పుడు, జర్మన్ విద్యార్థి మన పోతనను చదివి తల ఊపినప్పుడు అప్పుడు నిజమైన తెలుగు వెలుగు ప్రసరించినట్లు. ఆ రోజు త్వరలోనే రావాలని ఆశిద్దాం. •

# బీమా రంగంలో శత శాతం ప్రైవేటీకరణ సురక్షితమా?

తిప్పర్తి శ్రీనివాస్

బీమా రంగం ఒక దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన రంగం. ప్రజల జీవితాల్లో అనిశ్చితి ఎదురైనప్పుడు భద్రత కల్పించే ప్రధాన సాధనం బీమానే. ప్రమాదాలు, అనారోగ్యం, మరభయం, ప్రకృతి విపత్తులు వంటి సందర్భాల్లో కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస బీమా వ్యవస్థ సామాజిక భద్రతకు పునాదిగా నిలుస్తుంది. అలాంటి ప్రాధాన్యత కలిగిన బీమా రంగంలో శతశాతం ప్రైవేటీకరణ సురక్షితమా అనేప్రశ్న ఈరోజుల్లో విస్తృత చర్చకు దారితీస్తోంది. ఇది దేశ ఆర్థిక స్థిరత్వానికి, సామాన్య ప్రజల భవిష్యత్తుకు మేలు చేస్తుందా లేక ప్రమాదాలను పెంచుతుందా అనే అంశాన్ని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.బీమా రంగం కేవలం లాభనష్టాల గణాంకాలతో కొలిచే రంగం కాదు. రైతులు, కార్మికులు, మధ్యతరగతి కుటుంబాలు, వృద్ధులు వంటి విభిన్న వర్గాల ప్రజల జీవితాలతో ఇది ముడిపడి ఉంటుంది. భారతదేశంలో ప్రభుత్వ రంగ బీమా సంస్థలు,ముఖ్యంగా భారతీయ జీవిత బీమాసంస్థ, గ్రామీణ ప్రాంతాలుఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడా బీమా సేవలు అందిస్తూ ప్రజల నమ్మకాన్ని సంపాదించాయి.బీమా లాభదాయకంగా లేని ప్రాంతాల్లో కూడా సేవలు అందించడమే ప్రభుత్వ రంగ ప్రత్యేకత. ఇలాంటి వ్యవస్థలో శత శాతం ప్రైవేటీకరణ జరిగితే సామాజిక బాధ్యత కంటే లాభాలే ప్రాధాన్యం పొందే ప్రమాదం ఉంది.ప్రభుత్వం ప్రైవేటీకరణకు అనుకూలంగా విదేశీ పెట్టుబడులు పెరుగుతాయని, పోటీవల్ల సేవల నాణ్యత మెరుగవుతుందని, కొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తుందని వాదిస్తోంది. కొంత వరకు ఇవి నిజమే. ప్రైవేట్ రంగ ప్రవేశంతో డిజిటల్ బీమా సేవలు, కొత్త పాలసీలు వచ్చిన విషయం వాస్తవం. అయితే శతశాతం ప్రైవేటీకరణలో ఈ ప్రయోజనాలతోపాటు తీవ్రమైన ప్రమాదాలు కూడా దాగి ఉన్నాయి. ప్రైవేట్ బీమా సంస్థలు ప్రధానంగా లాభాలు వచ్చే నగరప్రాంతాలు, అధిక ఆదాయం కలిగిన వినియోగదారులపైనే దృష్టిసారించే అవకాశం ఎక్కువ. దీనివల్ల గ్రామీణ ప్రజలు, పేదలు, చిన్న రైతులు బీమా కవరేజ్‌కు దూరమయ్యే పరిస్థితిఏర్పడవచ్చు. బీమా రంగం ప్రజల పొదుపులతో నేరుగా ముడిపడి ఉంటుంది. కోట్లాది మంది పాలసీదారులు తమ జీవిత పొదుపులను బీమా సంస్థలపై నమ్మకంతో పెట్టుబడి పెడతారు. ఒకవేళ ప్రైవేట్ లేదా విదేశీ సంస్థలు ఆర్థిక సంక్షోభంలో పడితే లేదావ్యాపార ప్రయోజనాల కోసం దేశంవిడిచిపెడితే, ఆ నష్టాన్ని భరించాల్సింది చివరకు ప్రజలే. అంతర్జాతీయ మార్కెట్ల ఒడిదుడుకులు దేశీయ బీమా రంగంపై ప్రభావం చూపితే ఆర్థిక అస్థిరత పెరిగేప్రమాదం కూడా ఉంది. ప్రైవేటీకరణవల్ల ఉద్యోగ భద్రతపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రభుత్వ రంగ బీమాసంస్థల్లో ఉద్యోగులకు స్థిరత్వం, సామాజిక భద్రత,కార్మికహక్కులుంటాయి. ప్రైవేట్‌రంగంలో మాత్రం లాభాల ఆధారంగా ఉద్యోగ నియామకాలు, తొలగింపులు జరుగుతాయి. దీనివల్ల వేలాది ఉద్యోగుల భవిష్యత్తు అనిశ్చితిలోపడే అవకాశంఉంది. ఉద్యోగ భద్రత లేకపోతే సేవల నాణ్యతపై కూడా ప్రభావం పడుతుందన్న వాస్తవాన్ని విస్మరించలేం.బీమారంగంలో ప్రభుత్వ రంగసంస్థల పాత్రను విస్మరించడం సాధ్యంకాదు.భారతీయ జీవిత బీమాసంస్థ దేశంలోనిమౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు,సంక్షోభ సమయంలో ప్రభుత్వానికి ఆర్థిక మద్దతు వంటిఅనేక సందర్భాల్లో కీలకంగా నిలిచింది.లాభాల కోసమే కాకుండా దేశప్రయో జనాల కోసం పనిచేసే ఇలాంటిసంస్థలు బలహీనపడితే దేశ ఆర్థికవ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావంపడే అవకాశంఉంది.బీమారంగాన్నినియంత్రించే సంస్థలు ఉన్నప్పటికీ, శతశాతం ప్రైవేటీకరణతర్వాత నియంత్రణ సవాళ్లు మరింత పెరుగుతాయి. పెద్ద కార్పొరేట్ సంస్థలు,విదేశీ పెట్టుబడి దారుల ప్రభావం వల్ల నియంత్రణ వ్యవస్థ బలహీనపడితే వినియోగదారుల హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉంది. నియమాలు సడలితే పాలసీదారుల రక్షణ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రభుత్వ రంగం కేంద్రపాత్రలో ఉండి, ప్రైవేట్ రంగం సహాయక పాత్ర పోషిస్తేనే సామాజిక భద్రతతో పాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది. •

# గ్రామపాలకులు కొలువుదీరినట్లే!

డా.పోలం సైదులు

రాష్ట్రంలో కాస్త ఆలస్యమైనా ఎట్టకేలకు ఎన్నికల కమీషన్ పంచాయతీ ఎన్నికలను విజయంతంగా నిర్వహించింది. దాదాపు డిసెంబర్ మాసమంతా ఎన్నికల హడావుడితో గ్రామాలలోని నాయకులు నిద్రలేనిరాత్రులు గడుపుతూ ఓటర్లను ఆకర్షించడానికి విశ్వప్రయత్నాలు చేస్తూ,ధన ప్రవాహంతో మద్యాన్నీ ఏరులా పారించి, అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ ప్రచార పర్వాన్నీ ముగించుకోని, మూడు విడుతలుగా డిసెంబర్ 11,14,17న ఎన్నికలు నిర్వహించి, రాష్ట్రమంతటా 12778 గ్రామాలకు 11497 గ్రామాలలో ఎన్నికలు జరిపి,వివిధ కారణాలవల్ల 26 గ్రామాలను మినహాయించిన, 1205 గ్రామాలు ఏకగ్రీవంతో ఎన్నికైనవారిని కలుపుకొని 12702 గ్రామపంచాయతీలకు ప్రథమపౌరుడి నియామకాలు జరిగిపోయాయి. ఈనెల 22న అధికారికంగా ప్రమాణస్వీకారాలు చేసి గ్రామ పాలకులుగా కొలువుదీరనున్నారు. పోటీలో ఎంతమంది అభ్యర్థులున్నప్పటికి చివరికి గెలుపొందేది మాత్రం ఒక్కరే. కావున కొలువుతీరాక కక్ష్యగట్టే ధోరణితో,స్వార్థపూరిత ఆలోచనలతో ఖర్చుపెట్టిన డబ్బును ఎలా రాబట్టుకోవాలోనని, తమకు మద్దతివ్వని వారిపై ఏ విధంగా కక్ష్యపూరిత చర్యలు చేపట్టాలనో గాకుండా అవినీతికి పాల్పడకుండా దాదాపు ఐదు సంవత్సరాలపాటు గ్రామాభివృద్ధికై గ్రామంలోని పలువురితో చర్చించి నిర్ణయాలు తీసుకుంటూ,ప్రతి కార్యక్రమంలో గ్రామప్రజలను భాగస్వామ్యులుగా చేస్తూ ఎలాంటి కుల,మత,వర్గ భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూస్తూ,గ్రామంలోని ప్రతి ఒక్క విభాగానికి ఒక కమిటీని నియమిస్తూ, ప్రతి సమస్యకు స్పందిస్తూ, ఎప్పటికప్పుడు పరిష్కారమార్గం వైపు అడుగులు వేస్తే, గ్రామ ప్రజలే అతనిని శాశ్వతంగా ఉండేవిధంగా కోరుకుంటారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పథకంపట్ల అవగాహన ఏర్పర్చుకుంటూ,ఆ పథకాలను తమగ్రామంలోని పేదలు ఎవ్వరు ఏ పథకానికి అర్హులో వారికీ ఆ ఫలాలను అందించేందుకు కృషి చేస్తూ, గ్రామాభివృద్ధి దిశగా గ్రామాలలో గెలుపొందిన అభ్యర్థులు ప్రభుత్వం నుండి ఎలాంటి ఫలాలు వచ్చిన ముందు వారి పార్టీకార్యకర్తలకు ఎలాంటి షరతులు పెట్టకుండా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇప్పించడం జరుగుతుంది. మరీ ముఖ్యంగా గ్రామాలలో ఉచిత పథకాల విషయంలో తమవర్గానికి మద్దతు ప్రకటిస్తూ వర్గపూరిత రాజకీయాలకు తెరలేపుతుంటారు.కానీ



ఇదంతా మంచి పరిణామము కాదు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే యావత్తు దేశం అభివృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతిఒక్కరు వృద్ధిలోకి వస్తనే గ్రామం సైతం అభివృద్ధి చెందుతుంది.గ్రామాభివృద్ధి అనేదీ గ్రామ ప్రథమ పౌరుడిపై ఆధారపడి ఉంటుంది. కావున గ్రామ ప్రజలందరినీ తమ పిల్లలుగా భావించి నిస్వార్థంతో,నిజాయితీతో ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా,అర్హులందరికీ ఆసరాగా వుంటూ అభివృద్ధికై పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరికొద్ది రోజులలో వేసవికాలం ప్రారంభం కాబోతున్నది. గత సంవత్సరాల నుండి కొన్ని గ్రామాలలో నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ట్యాంకర్లతో నీటిని అందించడం జరిగింది.సర్పంచ్ లు సైతం ముందు జాగ్రత్తతో ప్రణాళికాయుతంగా వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలి. వితంతువులు, వృద్ధులు,అంగ వైకల్యం కలిగిన వారికీ ప్రతి నెల పింఛన్ వచ్చే విధంగా చూసుకుంటూ,ఏమైనా సాంకేతిక సమస్యలతో పేర్లు తొలిగించబడితే వెంటనే అధికారులదృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాల్సిన అవసరం వున్నది. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా?ప్రతి నిరుపేదకు ఉపాధిహామీ పథకంలో చోటు ఉన్నదా? రైతుబీమా, రైతు బంధు వస్తుందా? కల్యాణలక్ష్మి అందరికి అందుబాటులో ఉన్నదా? వసతి గృహాల కల్పనలో నిరుపేదలకు స్థానమున్నదా? మురుగు కాలువల నిర్వహణ సక్రమంగా జరుగుతుందా? అంగన్వాడీ,పాఠశాలలు సక్రమంగా నడుస్తున్నాయా?ప్రభుత్వం చేపట్టే పోలియో చుక్కల నిర్వహణ, వాక్సిన్‌కు తోడ్పాటు అందిస్తున్నారా? ప్రతి ఒక్కరి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయా? వీటన్నింటినీ చూసుకోవాల్సిన బాధ్యత వారిపై వున్నది. ప్రతి ఒక్క రైతుకు పంటలోన్లు,పంట నష్టపరిహారం అందుతున్నదో చూసుకోవాలి. వందశాతం అక్షరాస్యత, జనన, మరణ నమోదులు, పచ్చదనం, పరిశుభ్రతకు సహకరించాలి. బడులకు మరమ్మత్తులు,టాయిలెట్లు, ప్రహరీ గోడలు,అంగన్వాడీ కేంద్రాలు, గ్రంథాలయాలు, పంచాయితీ భవనాలు, దేవాలయాలను, కల్యాణ మండపాలు నిర్మించాలి. చాలాగ్రామాలలోకోతులు, వీధికుక్కల బెడదలేకుండా శాశ్వత పరిష్కారమార్గాలు చేపట్టాలి. ప్రతి గ్రామపంచాయతీలో హాజరు రిజిష్టర్‌ను ఖచ్చితంగా అమలుచేయాలి. అందులో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్,ఎంపీటీసీలు, కారోబార్, పంచాయతీ కార్యదర్శి, కావలికారు ఏఎన్ఎమ్‌లు, ఆశవర్కర్, ఉపాధ్యాయులు, చౌకీదార్, విద్యుత్ హెల్పర్, వెటర్నరీ అసిస్టెంట్,గ్రామ పోలీస్ అధికారు,ఫీల్డ్ అసిస్టెంట్, సుంకరులు ఐకెపి బాధ్యులు, ఐకెపి యానిమేటర్స్, అంగన్వాడీ టీచర్, వాటర్‌మెన్, రేషన్ డీలర్, మధ్యాహ్న భోజనం నిర్వాహకులు తమసంతకాన్ని నమోదుచేసి తమబాధ్యతలు నిర్వర్తిస్తూ గ్రామాభివృద్ధికి పూనుకోవాల్సిన అవసరం ఉన్నది.అందరు కష్టించి పనిచేసి,గ్రామాభివృద్ధికి పూనుకుంటారని ఆశిద్దాం. •

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చొరబాటుదారులపైనే వారికి ప్రేమ

## అసోమీయులపై పక్షపాతం అందుకే ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నారు

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని గాలికొదిలేశారు

## భూపేన్ హజారికాను అవమానించారు

## కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ తీవ్ర ఆరోపణలు

## నమ్రూప్‌లో ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించిన ప్రధాని




**గువహటి, డిసెంబరు 21:** కాంగ్రెస్‌కు అసోమీలపై ప్రేమ, గౌరవం లేదు, దానికి బదులుగా చొర బాటుదారులపై అమితమైన ప్రేమను చూపు తున్నారని, అందుకే ఆ పార్టీ ఓటర్ల జాబితా సవ రణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆది వారం ఉదయం అసోంలోని నమ్రూప్‌లో ఎరు వుల కర్మాగారాన్ని ప్రధాని మోడీ ప్రారం భించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, ప్రతి పక్షంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ అసోం, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని గాలికొదిలేసిందని, వ్యతిరేకించిందని ఆరోపిం చారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ జాతి వ్యతిరేక ఆలోచనలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. అసోం గుర్తింపు, గౌరవాన్ని కాపాడుకోవడానికి బీజేపీ ఉక్కు కవచంలా అండగా నిలుస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు. 'కాంగ్రెస్ బుజ్జగింపు, ఓటు బ్యాంకు" అనే ఈ విషం నుండి మనం అసోంను రక్షి ంచాలని మోడీ పిలుపునిచ్చారు. "బిజెపి ప్రభుత్వం సంగీత దిగ్గజం భూపేన్ హజారికాకు భారతరత్న ఇచ్చి సత్కరిస్తే, కాంగ్రెస్ ఆ అసోం ఆరాధ్యుడిని అవమానించింది. అసోంలోని నాగావ్ జిల్లాలో సెమీకండక్టర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలన్న తమ నిర్ణయాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిం చింది' అని అన్నారు. 'అసోం జనాభా స్వరూపాన్ని నాశనం చేసిన చొరబాటు దారులకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. ఎందుకంటే ఆ చొరబాటుదారులే ప్రతిపక్ష పార్టీకి ఓటు బ్యాంకు. అసోం ప్రజల హక్కులను పరిరక్షించడానికి బిజెపి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది" అని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని స్థానిక ప్రజలను రక్షించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. 'అసోంతోపాటు మొత్తం ఈశాన్య ప్రాంతాలకు శుభదినం. నమ్రప్, దిబ్రుగఢ్ వాలా కాలంగా ఎదురుచూస్తున్న కల నిజమవుతోంది' అని అన్నారు.

ఈ ప్రాంతంలో పారిశ్రామిక పురోగతిలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని ప్రధాని మోడీ అన్నారు. "అసోం అభివృద్ధిలో కొత్త వేగాన్ని చేరుకుందని, మీరు ఇప్పుడు అనుభవిస్తున్నది ప్రారంభం మాత్రమే.. ఈ ఆధునిక ఎరువుల కర్మాగా రాన్ని ప్రారంభించడం రైతు సోదరు లందరికీ ఎంతో ఉపయోగం. బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో పరిశ్రమలు, కనెక్టివిటీ ఈ సహకారం అసోం కలలను నెరవేరుస్తోంది. యువత కొత్త కలలు కనేలా ప్రేరేపిస్తోంది" అని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో దేశ రైతులు, ఆహార ప్రదాతలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. అందువల్ల, రైతుల ప్రయో జనాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఎన్డీయే ప్రభుత్వం పగలు, రాత్రి కృషి చేస్తోంది. నమ్రప్‌లోని ఈ యూనిట్ వేలాది కొత్త ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. అంతకుముందు గువహటిలోని స్మారక క్షేత్రంలో చారిత్రాత్మక అసోం ఉద్యమ అమరవీరులకు ప్రధాని మోడీ నివాళి అర్పించారు. ఇది రాష్ట్ర ప్రజలకు ఒక భావోద్వేగ క్షణంగా నిలిచిందని వ్యాఖ్యానిం చారు. 1979లో ప్రారంభమైన ఆరేళ్ల విదేశీ వ్యతిరేక ఉద్యమంలో అమరవీరుడైన ఖర్గేశ్వర్ తలుక్దార్ విగ్రహానికి ప్రధాని మోడీ పూలమాల వేసి నివాళి అర్పించారు. అసోం గుర్తింపు, సంస్కృతి, హక్కులను పరిరక్షించ డానికి ఆయన చేసిన కృషి, త్యాగాలను మోడీ స్మరించుకు న్నారు. అనంతరం అమరవీరుల గ్యాలరీని ప్రధాని సందర్శించారు. ఆ తర్వాత బ్రహ్మపుత్ర నదిపై 'చరాయిదేవ్' అనే క్రూయిజ్ నౌకలో అసోంలోని వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేసి 25 మంది విద్యార్థులతో ప్రధాని మోడీ ముచ్చటించారు.

## ఇక చాలు.. అబద్ధాలు చెప్పడం ఆపండి

### ప్రధాని ఆరోపణలపై కాంగ్రెస్ మండిపాటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** స్వాతంత్ర్యానికి ముందు అసోంను పాకిస్తాన్‌కు అప్పగించాలని కాంగ్రెస్ కుట్ర చేసిందని ప్రధాని మోడీ ఆరోపించారు. అసోంను పూర్వపు తూర్పు పాకిస్తాన్‌లో భాగం చేయడానికి ముస్లిం లీగ్, బ్రిటిస్ వారితో చేతులు కలపడానికి సిద్ధమవడం ద్వారా కాంగ్రెస్ పాపం చేసిందని ఆరోపించారు. ఈయితే, ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత, లోక్‌సభ ఎంపి మాణికం ఠాగూర్ స్పందించారం. ఈ ఆరోపణల్ని ఎక్స్ వేదికగా ఖండించారు. అసోంను పాకిస్తాన్‌కు అప్పగించే ప్రతి పాదన లేదని అన్నారు. అసోం హిందూ మెజారిటీ ప్రావిన్స్ అని, విభజన ప్రణాళికలో పాకిస్తాన్ భాగంగా అసోం లేదని, అసోంలోని సిల్హెట్ జిల్లా ముస్లిం మెజారిటీ ప్రాంతం అని అన్నారు. ఇప్పుడు సిల్హెట్ జిల్లా బంగ్లాదేశ్‌లో భాగంగా ఉంది. జులై 1947లో బ్రిటిష్ అధికారంలో ఉన్న సిల్హెట్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని, ఆ తర్వాత అది తూర్పు బెంగాల్‌లో ఆ తర్వాత తూర్పు పాకిస్తాన్‌లో భాగమైందని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ నిర్ణయం కాదని గోపీనాథ్ బోర్దోలోయ్ ప్రయత్నాల కారణంగా కరీంగంజ్ సబ్ డిస్ట్రిక్ భారత్‌లోనే ఉంచబడిందని చెప్పారు. మోడీ శిక్షణ పొందిన ఆర్ఎస్ఎస్ వ్యక్తి అని, అబద్ధాలు వ్యాప్తి చేయడం ద్వారా జీవిస్తున్నారని అన్నారు.

## పాక్‌కు 700 మిలియన్ డాలర్ల ప్రపంచ బ్యాంకు సాయం

### అప్రమత్తమైన భారత్!




**వాషింగ్టన్, డిసెంబరు 21:** పాకిస్థాన్‌కు ప్రపంచ బ్యాంకు భారీ సాయాన్ని ఆమోదించింది. 700 మిలియన్ డాలర్ల సాయాన్ని ఆమోదిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్‌లోని ఆర్థిక వ్యవ స్థను గాడినపెట్టేందుకు, అలాగే సేవారంగాన్ని పెంపొందించేందుకు వరల్డ్ బ్యాంక్ రుణ సదుపాయాన్ని కల్పించినట్లు సమాచారం. పబ్లిక్ రీసోర్స్ ఫర్ ఇన్‌క్లూజివ్ డెవలప్‌మెంట్ మల్టీఫేజ్ ప్రోగ్రామాటిక్ అప్రోచ్ (పిఆర్ఐడి-ఎంపిఎ)లో భాగంగా మొత్తం 1.35 బిలియన్ డాలర్ల సాయాన్ని వరల్డ్ బ్యాంకు అప్రూవల్ చేసినట్లు డాన్ ప్రతిక కథనం ద్వారా వెల్లడవుతోంది. ఇందులో 600 మిలియన్ డాలర్లకు ఫెడరల్ లెవెల్ ప్రోగ్రామ్స్‌కు అలాగే 100 మిలియన్ డాలర్లు సింధ్ రాష్ట్రంలోని అభివృద్ధి పనులకు కేటాయించింది.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ధాటికి పాకిస్థాన్ అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. అలాగే పాక్‌పై భారత్ అనేక కఠిన ఆంక్షలు విధించింది. సింధూ జలాల నిలిపివేతతోపాటు ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిచిపోయింది. అలాగే పలు ఇతర కారణాలతో పాకిస్థాన్ ఆర్థిక రంగం దెబ్బతిన్నది. ఈ క్రమంలో పాకిస్థాన్‌లోని ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు వరల్డ్ బ్యాంకు మొత్తం 1.35 బిలియన్ డాలర్ల సాయా న్ని ప్రకటించింది. దానిలో భాగంగా తాజాగా 700 మిలియన్ డాలర్ల సాయాన్ని ఆమోదిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

ఇక ఇటీవల పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలోని ప్రాథమిక విద్యాభివృద్ధి కోసం ఈ యేడాది ఆగస్టులో 47.9 మిలియన్ డాలర్లు సాయం చేసింది. తాజాగా వరల్డ్ బ్యాంక్ మరో 700 మిలియన్ డాలర్లు ఆమోదించింది. ఈ విష యాన్ని పాకిస్థాన్‌లోని వరల్డ్ బ్యాంకు ఆఫీసర్ బోలోర్మా అంగాబజార్ ధ్రువీకరించారు. పాకి స్థాన్‌లో సమీకృత, సుస్థిర అభివృద్ధి కోసం దేశీయంగా ఉన్న రీసోర్స్‌లను సమర్థవంతంగా వినియోగించి మెరుగైన ఫలితాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## 'స్మార్ట్' కళ్లజోడుతో అనంతపద్మనాభుని ఆలయంలోకి!

### విడియో షూట్‌కు యత్నించడంతో అదుపులోకి తీసుకొన్న పోలీసులు

**తిరువనంతపురం, డిసెంబరు 21:** కేరళలోని తిరువనంతపురం శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలో కలకలం రేగింది. స్మార్ట్ కళ్లజోడు పెట్టుకుని ఆలయంలోకి ప్రవేశించిన విదేశీ భక్తుడు దాని సాయంతో లోపలి రికార్డు చేసేం దుకు ప్రయత్నించాడు. దీన్ని గమనించిన భద్ర తా సిబ్బంది అప్రమత్తమై అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 20న శనివారం ఉదయం జరిగిన ఈఘటనలో నిందితుడిని సింగపూం లోని నార్త్‌షోర్ డ్రైవ్‌కు చెందిన తిరునీపనార్ (49)గా గుర్తించారు. తిరునీపనార్‌ను శ్రీలంక సంతతికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయంలోకి శనివారం ఉదయం 9.25 గంటల సమయంలో తిరునీపనార్ కెమెరా అమర్చిన స్మార్ట్ కళ్లజోడు ధరించి ప్రవేశించాడు. తర్వాత లోపల విడియో రికార్డు చేయడం మొదలుపెట్టాడు. ఆలయ ఉత్తరంవైపు, తులాభారం మండపం సహా ఇతర ప్రదేశాలను విడియోలో బంధించాడు. అతడి చర్యలను గుర్తించిన సెక్యూరిటీ వెంటనే అప్రమత్తమై అదుపులోకి తీసుకుంది. అనంతరం స్థానిక పోలీసులకు అప్పగించారు. ఆలయ అధికారుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడికి నోటీసులు ఇచ్చి వదిలిపెట్టిన పోలీసులు ఈ నెల 21న విచారణకు రావాలని ఆదేశించారు.



శ్రీలంక సంతతికి చెందిన తిరునీపనార్ కేరళ లోని పర్యాటక ప్రదేశాలను చూసేందుకు వచ్చి నట్లు పోలీసులు తెలిపారు. అయితే, పద్మనాభ స్వామి ఆలయంలో ఇలాంటి సంఘ టన జరగడం ఇదే మొదటిసారి కాదు. ఈ యేడాది జూలైలో గుజరాత్‌కు చెందిన సురేంద్ర షా అనే వ్యక్తి ఆలయం లోపలి విడియో తీయడానికి ప్రయత్నించడంతో భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. కుటుంబంతో కలిసి ఆలయ సందర్శనకు వచ్చిన అతడు స్మార్ట్ కళ్లజోడు పెట్టుకుని ప్రవేశించాడు. కాగా, 8వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయంలో టన్నులకొద్దీ బంగారం, వజ్రాలు, విగ్రహాలు 2011లో బయట పడ టంతో ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షిం చింది. ఆలయ నేలమాళిగలోని ఆరు గదుల్లో అపార సంపదలు బయటపడ్డాయి. అయితే, ఐదు గదులను తెరవగా ఆరో గది మాత్రం తెరవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆ గది తలుపులపై నాగబంధనం ఉందని, తెరిస్తే అరిష్టమనే ప్రచారం కూడా జరిగింది.

## శ్రీకృష్ణుడు, హనుమంతుడు గొప్ప దౌత్యవేత్తలు

### విదేశాంగ మంత్రి జైశంకర్



**పుణె, డిసెంబరు 21:** రామాయణ, మహాభార తాలు కేవలం మత గ్రంథాలు మాత్రమే కాదని, ప్రపంచ రాజకీయాలు, దౌత్యానికి విలువైన పాఠాలను అందించే లోతైన మార్గద ర్శకాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పుణె బుక్‌ఫెయిర్‌కు హాజరై చర్చావేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దౌత్యం నుండి చర్చ వరకు అనే అంశంపై జైశంకర్ మాట్లాడారు. సంకీర్ణ రాజకీయాలకు, బహుళ ధ్రువ ప్రపంచానికి మధ్య పోలికలను ఈ సందర్భంగా ఎత్తిచూపారు. ప్రపంచ దేశాలు, భాగస్వామ్యాల పట్ల భారతదేశ విధానాన్ని దాని జాతీయ ప్రయోజనాలే నిర్దేశిస్తాయని జైశంకర్ నొక్కి వక్కాణించారు. దౌత్యవేత్తల విధుల గురించి మాట్లాడుతూ.. తన దృష్టిలో శ్రీకృష్ణుడు, హనుమంతుడు గొప్ప దౌత్యవే త్తలని పేర్కొన్నారు. భారత్‌కు వ్యూహాత్మక రాజకీయాలు, రాజ్య నిర్వహణ తెలియవని అనేకమంది విదేశీ రచయితలు పుస్తకాలలో రాసిన వ్యాఖ్యలను పదేపదే చదివి విసిగిపోయానని అన్నారు. మనమంతా సంస్కృతీ, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పాటిస్తూ పెరిగామని జైశంకర్ చెప్పారు. ఇవన్నీ విదేశీయులకు తెలియవు కాబట్టి.. ఎన్నో ఏళ్లుగా భారత్ పాటిస్తున్న రాజనీతిని ప్రపంచానికి చాటి చెప్పాలనుకుంటున్నట్లు తెలిపారు. రామాయణంలోని ప్రజాపాలన, సంక్లిష్ట పరిస్థితులు, రాజకీయ వ్యూహాలు మన పరిపాలనా విధానాలను తెలియజేస్తా యన్నారు. ఆ సమయంలో హనుమంతుడు దౌత్యవేత్తగా తన విధులను ఎంతో చక్కగా నిర్వహించాడని చెప్పారు. సీతకు సంబం ధించిన సమాచారం తీసుకురమ్మని ఒక్క పనిమీద లంకకు పంపితే.. అక్కడికి వెళ్లిన హనుమంతుడు పది పనులు చేసుకువచ్చాడని, సీతలో మనోధై ర్యాన్ని, రావణుడిలో భయాన్ని నింపాడని జైశంకర్ అన్నారు. అదేవిధంగా మహాభార తంలో శ్రీకృష్ణుడు కూడా కౌరవులు, పాండవుల మధ్య సంధి కోసం ప్రయత్నిం చాడని, యుద్ధంలో ధర్మంవైపు నిలబడ్డాడని చెప్పారు. అంతకంటే గొప్ప దౌత్యవేత్తలను మనం ఇంకెక్కడ చూడగలమని ప్రశ్నించారు. వారిని ఆదర్శంగా తీసుకుని తాను కూడా ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు వెళ్తున్నానని చెప్పారు. ఈ కార్యక్ర మంలో నేషనల్ బుక్ ట్రస్ట్ డైరెక్టర్ యువరాజ్ మాలిక్, కేంద్ర మంత్రులు మురళీధర్ మోహోల్, చంద్రకాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## భరణం కోసం అనారోగ్యం నాటకమన్న భార్య

### పక్షవాతంతో ఉన్న భర్త స్ట్రెచర్‌పై కోర్టుకు హాజరు

### భార్య ఆరోపణలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసిన కోర్టు

**లక్నో,డిసెంబరు 21:** భరణం చెల్లించకుండా తప్పించుకునేందుకు భర్త అనారోగ్యం నాటకం ఆడుతున్నాడని భార్య ఆరోపించడంతో ఆ వ్యక్తిని స్ట్రెచర్‌పై కోర్టుకు కుటుంబం తరలించింది. పక్షవాతంతో మంచానికి పరిమితమైన అతడి పరిస్థితిని కోర్టుకు చూపించింది. ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక జంట వివాహం నెలలోనే విచ్ఛిన్నమైంది. దీంతో భార్య తన పుట్టింటికి వెళ్లింది. భరణం కోరుతూ కాన్పూర్ ఫ్యామిలీ కోర్టును ఆమె ఆశ్రయించింది. కాగా, ఐదేళ్ల కిందట ఆ వ్యక్తికి పక్షపాతం వచ్చింది. దీంతో మాట్లాడలేని, నడవలేని స్థితిలో ఉన్న అతడు పూర్తిగా మంచానికి పరిమి తమయ్యాడు. సంరక్షణ కోసం పూర్తిగా తన కుటుంబంపై ఆధారపడ్డాడు. అయితే తన భర్త ఆరోగ్యంగా ఉన్నాడని, పని చేయగలడని భార్య కోర్టుకు తెలిపింది. భరణం చెల్లించకుండా ఉండేందుకు ఉద్దేశపూర్వకంగా అనారోగ్యంతో ఉన్నట్లు నటిస్తున్నాడని కోర్టులో ఆరోపించింది. మరోవైపు భార్య ఆరోపణలపై భర్త కుటుంబం కలత చెందింది. హాస్పిటల్‌లో ఉన్న అతడ్ని అంబులెన్స్‌లో కోర్టుకు తరలించారు. స్ట్రెచర్‌పై కోర్టు హాలులో హాజరుపరిచారు. ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని నిర్ధారించే వైద్య నివేదికలు, సర్టిఫికెట్లు, ఇతర ఫొటోలను కోర్టుకు సమర్పించారు. న్యాయమూర్తి, న్యాయవాదులు, కోర్టులో ఉన్న వారిని ఇది దిగ్భ్రాంతికి గురిచేసింది.

భార్య ఆరోపణలపై కోర్టు అసం తృప్తి వ్యక్తం చేసింది. నిర్ధారణ కోసం ఆ వ్యక్తికి వైద్యపరీక్షలకు ఆదేశించింది. అయితే పక్షవా తంతో మంచానికి పరిమితమైన భర్తను చూసేం దుకు భార్య ఒక్కసారి కూడా ఇంటికి రాలేదని అతడి కుటుంబం ఆరోపించింది. అతడి ఆరోగ్యం కోసం గత ఐదేళ్లుగా చాలా ఖర్చు చేసినట్లు సోదరి వాపోయింది. ఆ వ్యక్తిని స్ట్రెచర్‌పై కోర్టుకు తరలించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## భూమివైపు దూసుకొస్తున్న స్టార్‌లింక్ శాటిలైట్




**న్యూయార్కు, డిసెంబరు 21:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్‌లింక్ ప్రాజెక్టు లోని ఉపగ్రహాల్లో ఒకటి అంతరిక్షం నుంచి అదుపుతప్పి భూమివైపు వస్తున్నది. ఈ నెల 17న భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న శాటిలైట్ 35956 హఠాత్తుగా అక్కడి నుంచి జారిపోవడం మొదలైంది. స్పేస్‌ఎక్స్ దానిపై నియంత్రణ కోల్పోయింది. ఆ తర్వాత ఆ సంస్థ దీనిపై వివరణ ఇచ్చింది. హఠాత్తుగా ఉపగ్రహంలో సాంకేతిక లోపం తలెత్తి ప్రొపెల్షన్ ట్యాంక్‌లో గ్యాస్ అత్యంత శక్తిమంతంగా బయటకు వెలువడింది. దాంతో ఒక్కసారిగా అది నాలుగు కిలోమీటర్ల కిందకు దూసుకొ చ్చింది. ఆ తర్వాత కొన్ని భాగాలుగా విడిపోయి మెల్లగా జారుతున్నాయి. వారం రోజుల్లోగా అవి భూవాతావరణంలోకి వచ్చి కూలిపోవచ్చు అని స్పేస్‌ఎక్స్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. ఆ ఉపగ్రహానికి సంబంధించిన శకలాలు అమె రికాలోని అలాస్కా సమీపంలో గగనతలంలో ప్రయాణిస్తుండగా వెంటోర్‌టెక్ సంస్థకు చెందిన వరల్డ్‌వ్యూ3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి హైరిజల్యూషన్ చిత్రాలను తీసింది. ఈ ఉపగ్రహం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి లేదా భూమికి ఎలాంటి ముప్పు లేదని స్పేస్‌ఎక్స్ చెబుతోంది. ప్రస్తుతం అది ఐఎస్ఎస్ కంటే కిందే ఉందని వెల్లడిం చింది. అది లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో ఉండటంతో భూగురుత్వాకర్షణ శక్తి దానిని సులువుగా లాగే స్తుందని తెలిపింది. అవి వాతావరణ ఘర్షణతో కాలిపోయే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ప్రస్తుతం స్టార్‌లింక్ ప్రాజెక్టు కింద 9,000 ఉపగ్రహాలను స్పేస్‌ఎక్స్ అంతరిక్షంలోకి పం పింది. దాంతో భూమిపై మారుమూల ప్రాం తాలకు ఇంటర్నెట్‌ను సరఫరా చేయగలు గుతోంది.

## ఆర్ఎస్ఎస్‌ను రాజకీయ కోణంలో చూడొద్దు

### బిజెపితో ముడివేయడం పెద్దపొరపాటు

### హిందూ సమాజ శ్రేయస్సే సంస్థ లక్ష్యం: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టీకరణ





**కోల్‌కతా, డిసెంబరు 21:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎలాంటి రాజకీయ ఉద్దేశంతో నడవడం లేదని, లేదా ఏదైనా రాజకీయ సమస్యకు ప్రతిస్పందనగా కూడా ప్రారంభం కాలేదని ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. భారత దేశం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందేలా, విశ్వగురు భారత్ గా ఎదగడానికే సంఘ్ స్థాపన జరిగిందన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం కలకత్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్ఎస్ఎస్ గురించి చాలామందిలో అపోహలు ఉన్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్‌ను బిజెపితో ముడివేయడం పెద్ద తప్పు అని స్పష్టం చేశారు.

బిజెపిలో అనేక మంది నాయకులు ఆర్ఎస్ఎస్ నుంచి వెళ్లినవాళ్లే అని, అంతమాత్రాన ఆర్ఎస్ఎస్‌ను బిజెపితో కలిపి చూడడం పొరపాటు అని అభిప్రాయ పడ్డారు. సంఘ్ ఎవరి పట్ల విరోధభావంతో పనిచేయదని, హిందూ సమాజ ఐక్యత, సౌహార్దత కోసమే పనిచేస్తుందని మోహన్ భగవత్ స్పష్టం చేశారు. చాలామందికి ఆర్ఎస్ఎస్ అనే పేరు మాత్రమే తెలుసని, కానీ ఆర్ఎస్ఎస్ ఎలాంటి కార్యకలా పాలు నిర్వర్తిస్తుందో తెలియదని అన్నారు. సంఘ్ అభివృద్ధి చెందడం కొందరికి నచ్చని విషయం అని వ్యాఖ్యానించారు. కేవలం హిందూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని భగవత్ ఉద్ఘాటించారు.

సంఘ్ గురించి ఏర్పడే అభిప్రాయాలు తరుచుగా మూడో పక్షం ద్వారా వ్యాప్తి అయ్యే తప్పుడు కథనాలపై ఆధారపడి వుంటోందని, అలా కాకుండా ప్రజలు సంఘ్‌ను అవగాహన చేసుకోవాలని, దాని వచ్చిన వాస్తవాలపై అర్థం చేసుకోవాలని సూచించారు. అంతేగానీ పుకార్లు, అపోహలను ఆధారంగా చేసుకొని సంఘ్‌ను అర్థం చేసుకోవద్దని కోరారు.

హిందూ సమాజాన్ని సంఘటితం చేయడానికే సంఘ్ స్థాపన జరిగిందని భాగవత్ పునరు ద్ఘాటించారు. అంతేగానీ ఎవ్వరికీ వ్యతిరేకంగా స్థాపించలేదని స్పష్టం చేశారు.

సంఘ్‌కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని, దేశమే తొలి ప్రాధాన్యం అన్న సిద్ధాంతాన్ని పాటిస్తూ పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు తమ కార్యకర్తలు పనిచేస్తున్నారని ఆయన చెప్పారు.

సంఘ్ చేస్తున్న ఈ కృషితో భారత్ మళ్లీ విశ్వగురువుగా మారుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. భారతదేశ సనాతన సంస్కృతీ విలువలకు కట్టుబడి ఉండటం, స్వదేశీని ప్రోత్సహించడం వంటివి జాతి నిర్మాణం, జాతి భద్రతకు అనివార్యమని అన్నారు. పేదల అభ్యున్నత, హిందూ సమాజ పరిరక్షణకు సంఘ్ పనిచేస్తోందని చెప్పారు.

## దీపూదాస్ మతపరమైన ఆరోపణలు చేయలేదు

### హిందూ యువకుడి హత్యలో ప్రాథమిక విచారణ

**ఢాకా, డిసెంబరు 21:** బంగ్లాదేశ్‌లో ఇటీవల మత విద్వేషం ముసుగులో జరిగిన హిందూ యువకుడి దారుణ హత్య ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ హత్యకు కారణమని చెబుతున్న మత దూషణ ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని ప్రాథమిక విచారణలో తేలింది. ఈనెల 18 రాత్రి మైమెన్‌సింగ్‌లో దీపు చంద్రదాస్ అనే హిందూ యువకుడిని ఒక ఉన్మాద మూక అత్యంత క్రూరంగా కొట్టి చంపింది. ఇస్లాం మతాన్ని కించపరిచాడంటూ తన ఫ్యాక్టరీలోని ఒక సహోద్యోగి చేసిన ఆరోపణలతో ఈ హింస మొదలైంది. ఆవేశంతో వచ్చిన మూక దీపును చంపి, మృతదేహాన్ని చెట్టుకు వేలాడదీసి నిప్పుపెట్టింది. ఈ ఘటనపై బంగ్లాదేశ్ పత్రిక ది డైలీ స్టార్ తో మాట్లాడిన రాబ్14 కంపెనీ కమాండర్ మహ్మద్ సంసు జ్జమాన్ సంచలన విషయాలు వెల్లడించారు. దీపు చంద్రదాస్ తన సోషల్ మీడియాలో మతపరమైన భావాలను దెబ్బతీసేలా ఎలాంటి పోస్టులు చేయలేదని స్పష్టం చేశారు. దీపు మతాన్ని విమర్శించడం మేము స్వయంగా విన్నామని చెప్పే ఒక్క వ్యక్తి కూడా అక్కడ లేరని ఆయన తెలిపారు. ఫ్యాక్టరీలో గొడవ జరుగు తున్నప్పుడు, ఫ్యాక్టరీకి నష్టం కలగకూడదనే ఉద్దే శంతో అతడిని బలవంతంగా బయటకు నెట్టే శారని, ఆ తర్వాతే ఈ ఘోరం జరిగిందని అధికారి పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబం ధించిన వీడియోలు వైరల్ కావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఇప్పటివరకు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా వచ్చిన సమాచారంతో మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం 10 మందిని పోలీసులు విచారిస్తున్నట్లు ఏఎస్పీ మహ్మద్ అబ్దుల్లా అల్ మామున్ తెలిపారు. ఈ దారుణ హత్యపై ఉత్తర అమెరికా హిందూ కూటమి తీవ్రంగా స్పందిం చింది. బంగ్లాదేశ్ ఆటవిక రాజ్యం వైపు వెళ్తోంది. హిందువులపై ఇంతటి హింస జరుగుతున్నా అంతర్జాతీయ మీడియా, ప్రపంచ దేశాలు మౌ నంగా ఉండటం శోచనీయమని ఆ సంస్థ ఆవేదన వ్యక్తం చేసింది.



## సంక్షిప్తంగా..

### హోంగార్డ్ ఉద్యోగాలకు ఎంబిఎ, ఎంసిఎ పట్టభద్రులు




**భువనేశ్వర్, డిసెంబరు 21:** ఒడిశా పోలీసుశాఖ 187 హోంగార్డ్ ఉద్యో గాల భర్తీకి ఇటీవల నిర్వహించిన రాత పరీక్షకు ఎంబిఎ, ఎంసిఎ పట్టభద్రులు కూడా హాజరయ్యారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ ఘాటుగా స్పందించింది. బిజెపిపాలిత రాష్ట్రంలో నిరుద్యోగ దుస్థితి ఇలా ఉందని దుయ్యబట్టింది. చేతిలో డిగ్రీలు ఉన్నా, కొలువులు మాత్రం లేవంటూ ఎక్స్ పోస్టులో ఎద్దేవా చేసింది. డబుల్ ఇంజిన్ సర్కారు తీరు ఇలా ఉందని వ్యాఖ్యానించింది. సంభల్‌పూర్‌లో ఈ నెల 16న జరిగిన ఈ పరీక్షకు సుమారు 8,000 మంది హాజరయ్యారు. అభ్యర్థులను అదుపు చేసేందుకు ప్రత్యేక బలగాలను రప్పిం చాల్సి వచ్చింది. సంభల్‌పూర్‌లోని ఒక ఎయిర్‌బేస్ రన్‌వేపై వారికి పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది.

### పబ్‌పై సాయుధ దుండగుల దాడి: 9 మంది మృతి



**జోహాన్స్‌బర్గ్, డిసెంబరు 21:** అర్ధరాత్రి సమయంలో సాయుధులైన 12 మంది దుండగులు రెండు వాహ నాల్లో వచ్చి బీభత్సం సృష్టించారు. ఓ పబ్ లో చొరబడి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 9 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది గాయపడ్డారు. దక్షిణాఫ్రికా లోని జోహాన్స్‌బర్గ్ వెస్ట్ ప్రాంతంలోగల బెకర్స్‌డాల్ టౌన్‌షిప్‌లో ఆదివారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దుండగులు పబ్‌లో చొరబడి ఒక్కసారి కాల్పులు మొదలు పెట్టడంతో భయాందోళనకు గురైన జనం పరుగులు తీశారు. పబ్‌లో కాల్పుల అనంతరం దుండగులు పారిపోతూ కూడా కనిపించిన వారిపై కాల్పులు జరిపారు. వీధుల్లో కూడా కాల్పులు జరుపుతూ పారి పోయారు. ఈ కాల్పుల్లో మరణించిన 9 మందిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు.

### పాస్‌పోర్టు వ్యక్తిగత స్వేచ్ఛలో ఒక భాగం: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** విదేశీయానం, పాస్‌పోర్ట్‌ను కలిగి ఉండటం అనేవి భారత రాజ్యాంగంలోని అధికరణ 21 ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులో భాగమని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ హక్కులపై ఏమైనా ఆంక్షలను విధించాలంటే, అవి తప్పనిసరిగా న్యాయంగా, నిష్పక్షపాతంగా, సహేతుకంగా ఉండాలని చెప్పింది. చట్టబద్ధంగా ఆమోదయోగ్యమైన కారణం ఉండాలని స్పష్టం చేసింది. ఈ నెల 19న ఈ తీర్పునిచ్చింది. చట్టానికి లోబడి ఒక చోటు నుంచి మరొక చోటుకు ప్రయాణించేందుకు, జీవనోపాధి, అవకాశాలను పొందేందుకు పౌరునికి గల స్వేచ్ఛ అధికరణ 21ప్రకారం ఇచ్చిన హామీలో ముఖ్యమైన భాగమని వివరించింది. పారిశ్రామికవేత్త మహేశ్ కుమార్ అగర్వాల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ తీర్పునిచ్చింది. 2023 ఆగస్ట్ 28న తన పాస్‌పోర్ట్ గడువు ముగిసిందని, దానిని రెన్యువల్ చేయాలని పిటిషనర్ కోరారు. ఓ కేసులో దోషిగా ఉన్న ఆయన బెయిల్‌పై ఉన్నారు. తన పాస్‌పోర్ట్ రెన్యువల్ కోసం సంబంధిత కోర్టుల నుంచి ఆయన నిరభ్యంతర పత్రాలను పొందారు. అయినప్పటికీ రెన్యువ ల్‌ను అధికారులు తిరస్కరించారు.

### బంగ్లాలో బిఎన్‌పినేత ఇల్లు దగ్ధం: చిన్నారి సజీవదహనం



**ఢాకా, డిసెంబరు 21:** బంగ్లాదేశ్‌లో అరాచకం హద్దులు దాటుతోంది. రాజ కీయ కక్షల వల్ల ఒక పసి ప్రాణం బలవగా, ఒక కుటుంబం మొత్తం ప్రాణాపాయ స్థితిలో ఉంది. లక్ష్మీపూర్ సదర్ ఉపజిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన సంచలనం సృష్టిస్తోంది. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) నేత, వ్యాపారవేత్త బేలాల్ హుస్సేన్ నివాసమేలక్ష్యంగా దుం డగులు ఈ దాడికి పాల్పడ్డారు. తెల్లవారు జామున అందరూ నిద్రలో ఉన్న సమయంలో ఈ ఘాతుకం జరిగింది. దుండగులు పథకం ప్రకారం ఇంటికి ఉన్న రెండు తలుపులకు బయట నుంచి తాళం వేశారు. అనంతరం ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీనివల్ల లోపల ఉన్న వారు బయటకు రావడానికి వీలు లేకుండా పోయింది. ఈ అగ్నిప్రమాదంలో బేలాల్ హుస్సేన్ ఏడేళ్ల కుమార్తె అయేషా అక్తర్ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమైంది.

### పనికంటే తిండిపైనే శ్రద్ధ పెడుతోందని కోర్టుకెక్కిన యువకుడు

**బీజింగ్, డిసెంబరు 21:** చైనాలో ఓ యువకుడు తన మాజీ ప్రియురాలు, ఫియాన్సీని కోర్టుకీడ్చాడు. తనతో కలిసి ఉన్నప్పుడు ఆమె తిండి కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేశానని, ఆ సొమ్మంతా తిరిగిప్పించాలని కోరాడు. ఈ మేరకు కోర్టులో దావా వేశాడు. రిలేషన్ షిప్ లో ఉన్న సమయంలో పెట్టిన ఖర్చు, కొనిచ్చిన వస్తువులతో ఇరువురూ భావోద్వేగ బంధాన్ని కలిగి ఉంటారని గుర్తుచేస్తూ, ఆ సొమ్ము తిరిగివ్వమనడం సరికాదని పేర్కొంటూ పిటిషన్ కొట్టేసింది. బ్రైడ్ ప్రైస్ కింద యువకుడి తల్లిదండ్రులు ఇచ్చిన సొమ్ములో సగం తిరిగివ్వాలని మాజీ ప్రియురాలిని కోర్టు ఆదేశించింది.



# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

బొండపల్లి, (విజయనగరం జిల్లా), డిసెంబరు 21 ప్రభాతవార్త: పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన మరియు ఎన్నారై సాధికారత సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయన విజయనగరం జిల్లా బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఆయన స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కల వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అన్నారు. ఇప్పటికే పోలియో దాదాపు నిర్మూలింపబడినప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. జిల్లాలో సుమారు 2 లక్షల మందికి పోలియో చుక్కలను వేసేందుకు 1172 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్రస్థాయిలో అధికారులు మరియు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి శతశాతం లక్ష్యాన్ని చేరుకోవాలని మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రేపటినుంచి ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేయాలని మంత్రి కోరారు.




# పలమనేరు బాలాజీకి అపూర్వగౌరవం

## హైదరాబాద్‌లో సాహిత్యమే సత్యాన్వేషణ పుస్తకావిష్కరణ

పలమనేరు, డిసెంబరు 21 ప్రభాతవార్త: ప్రముఖ కవి, రచయిత పలమనేరు బాలాజీకి అపూర్వ గౌరవం లభించింది. ఆయన రచించిన సాహిత్యమే సత్యాన్వేషణ పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ప్రముఖ సాహితీ వేత్త కాత్యాయనీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాహిత్యం శ్రద్ధగా అధ్యయనం చేసిన రచయిత పలమనేరు బాలాజీ అని కొనియాడారు. రెండున్నర దశాబ్దాల పాటు సాగించిన కృషి ఫలితమే ఈ పుస్తకమని తెలిపారు. సుప్రసిద్ధ సాహితీ వేత్తలు ఎస్, వేణుగోపాల్, ఎకె ప్రభాకర్, కెప మునిసురేష్ పిళ్లై, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి పుస్తకాన్ని సమీకించారు. నేటి సాహిత్యానికి ఈ పుస్తకం అవసరం ఎంతైన ఉందని, ఇలాంటి విలువైన వ్యాసాలు పలమనేరు బాలాజీ ఇంకా కొనసాగించాలని కోరారు. కథావరణ, కవితా వరణం పేరిట ఈయన రాసిన వ్యాసాలకు సాహిత్య రంగంలో చాలా విలువ గుర్తింపు ఉన్నాయని కొనియాడారు.ప్రముఖ రచయితలు కవులు జూపాక సుభద్ర, కృపాకర్ పొనుగోటి, రోహిణీవంజారి, రమణ మూర్తి, తాయమ్మ కరుణ, రాంకీ, జ్వలిత, గండికోట వారిజ, డా.కెబి పవిత్ర, భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంకు తూట్లు పొడుస్తున్న కేంద్రం

## రైతు కూలీ సంఘంనాయకుడు వివి రమణయ్య

వెంకటగిరి, డిసెంబరు 21 ప్రభాతవార్త: డిసెంబర్ 23న మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య తెలిపారు. ఈ నెల 18న కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ పార్లమెంట్లో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్ ) వీబీ జి రాంజీ పేరుతో చట్టం చేసిందని ఈ చట్టం అమల్లోకి వస్తే ఉపాధి హామీ నీరుగారుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక పల్లె వీధిలోని కాళహస్తి శేషయ్య స్మారక భవనం నందు రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఆయన మాట్లా డుతూ గతంలో కరువు పని కల్పించమని డిమాండ్ చేస్తే 15 రోజుల్లో పని కల్పించే వెసులుబాటు ఉన్నదని, అలా కల్పించని ఎడల నిరుద్యోగ భృతి డిమాండ్ చేసే సౌకర్యం ఉండగా కొత్తగా తెచ్చిన చట్టంలో అవి తొలగించారని, పని హక్కుని డిమాండ్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని పనిహక్కుని పథకంగా కుదించారని విమర్శించారు. రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు మాట్లాడుతూ గతంలో కేంద్రం 90 శాతం నిధులు మం జూరు చేస్తే రాష్ట్రాలు కేవలం 10శాతమే ఖర్చు భరించాయని ఇప్పుడు 40శాతం రాష్ట్రాలు భరించుకోవాలన్న షరతు పెట్టడంతో రాష్ట్రాలపై ఆర్థిక భారం పడి ఉపాధి హామీని నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. మహాత్మా గాంధీ పేరుని తొలగించడమే గాక కేంద్రం ఉపాధి పనికి కేటాయించే నిధుల్లో కూడా కోత పెట్టిందన్నారు.

# ఎస్వీ మెడికల్ కళాశాల భూ బదలాయింపులు

# మెడికల్ సీట్లు పెరిగితే పరిస్థితి ఏంటి?




చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన సముదాయము

● కాలేజీ అధికారులు అందోళన ● తక్షణమే భూ బదలాయింపు ఆపండి ● తహసీల్దార్‌కు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశం

చంద్రగిరి, డిసెంబరు 21 ప్రభాతవార్త: తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు చెందిన భూమిని అధికార బలంతో అంచెలంచెలుగా ఇతర విభాగాలకు కేటాయించి కళాశాలకు మొండిచేయి మిగల్చడం ద్వారా ప్రభుత్వమే నిర్వీర్యం చేస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 1960లో పురుడు పోసుకున్న ఎస్వీ మెడికల్ కళాశాల డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం అనుబంధంగా నిర్వహించబడుతున్నది. మెడికల్ కళాశాల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా చంద్రగిరిలో గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన భూమిలో ఆసుపత్రి భవనాలను నిర్మించి పేదలకు వైద్య సేవలందించారు. కాలక్రమంలో భవనాలు శిధిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణాలపై ఏ ప్రభుత్వం గానీ, పార్టీలు పట్టించుకున్న దాఖలాలులేవు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ ఆచరణలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో డొల్లతనం వెళ్ళడవుతున్నది.

చంద్రగిరిలోని గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రం (ఆర్‌హెచ్‌టిసి) ప్రాధాన్యతను పరిశీలిస్తే.. తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలలోని మెడిసిన్ విద్యార్థులు ఫీల్డ్ వర్క్ (గ్రామీణ ప్రాంతాలలో క్షేత్ర స్థాయి పరిశీలన) కొరకు ఇక్కడికి వస్తారు. గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ప్రయోగాత్మక పరిశీలనకు ఈ కేంద్రం దోహదపడుతుంది. ఇక్కడి మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది ద్వారా అనేక విషయాలపై వైద్య విద్యార్థులు శిక్షణ పొందుతారు. ఈ శిక్షణా కాలంలో ఇక్కడ వారికి భోజన వసతి సౌకర్యాలు కల్పించాల్సి వుంటుంది. ఆ మేరకు వైద్య విద్యార్థులకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించిన తీరును పరిశీలించేందుకు ఢిల్లీ నుండి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) బృందం ఇక్కడికి చేరుకుని పరిశీలించి సంతృప్తి చెందినట్లయితేనే ఎస్వీ మెడికల్ కళాశాలకు సీట్ల పెంపు సాధ్యపడుతుంది. ఆ మేరకు గత 7 ఏళ్ళ క్రితం ఎంసిఐ బృందం పరిశీలన అనంతరం 50 సీట్లను పెంచినట్లు సమాచారం. సుధీర్ఘ చరిత్ర కలిగిన ఆసుపత్రి భూమికి ఇంతటి ప్రాధాన్యత కలిగినప్పటికీ రూరల్ హెల్త్ సెంటర్‌కు కనీసం సొంత భవనం లేకపోవడం పాలకుల వైఫల్యం గాక మరేమిటనే ప్రశ్న తలెత్తుతున్నది. సొంత భవనం లేకపోవడంతో ఏరియా ఆసుపత్రిలోనే ఒక విభాగంలో ఆర్‌హెచ్‌టిసి ఏర్పాటు చేసుకుని రోగులకు సేవలందిస్తున్నారు. అయితే ఎమ్మెల్యే పులివర్తి నాని కోరిక మేరకు 50 పడకలను మంజూరు చేసిన చంద్రబాబు ప్రభుత్వం భవిష్యత్తులో 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసినట్లయితే రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ (ఖాళీ చేయాల్సిందే) పరిస్థితి ఏమిటనేది దాలర్ల ప్రశ్న. అప్పుడు మెడికల్ కళాశాలకు సీట్లు పెంచుకోవడం ప్రక్కనబెడితే దాదాపు మూడు దశాబ్దాలకు పైగా సొంత భవనానికి నోచుకోని ఆర్‌హెచ్‌టిసి ఎక్కడికి వెళుతుందనే ప్రశ్న తలెత్తకమానదు. కోట్లాది రూపాయల భూమిని ఎస్వీ హాస్టల్‌కు కట్టబెట్టి కళాశాలకు మరెక్కడో గుట్ట పొరంబోకు భూమిని కేటాయిస్తామంటే ఎస్వీ మెడికల్ కళాశాల యాజమాన్యం మౌనంగా వుండటం ఏమిటనే విమర్శలు లేకపోలేదు. తమ హక్కుగా కలిగిన భూమిని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వేరొక విభాగానికి కేటాయిస్తున్నప్పుడు సంబంధిత ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడమా, కోర్టును ఆశ్రయించి కాపాడుకోవడంపై ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎందుకు దృష్టి సారించలేకపోతున్నారో అర్థం కావడంలేదు. ముఖ్యమంత్రి సొంత మండల కేంద్రంలో జరుగుతున్న భూ బదలాయింపును పరిశీలించి ఎస్వీ మెడికల్ కళాశాల అనుబంధ రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ భవిష్యత్తును, మెడిసిన్ విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని కోరుతున్నారు.

### ఎమ్మెల్యే పులివర్తి నాని స్పందన

"ఆక్రమణకు కట్టుబడి ... అధికారమే పెట్టుబడి పేరిట ప్రభాతవార్తలో ప్రచురితమైన వార్త కథనంపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పందించారు. మెడికల్ కళాశాల భూమిని పరిశీలించి బదలాయింపు ప్రక్రియను ఆపవలసినదిగా తహశీల్దార్ శివరామ సుబ్బయ్యను ఆదేశించినట్లు తెలిపారు. చంద్రగిరి మండల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రానీయక మెడికల్ కళాశాల తమ సొంత భూమిలోనే ఆర్‌హెచ్‌టిసి భవనం నిర్మించుకోవడానికి ప్రభుత్వం ద్వారా తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణానికి స్థల కేటాయింపుకు సైతం భూమిని మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు. ఎస్సీ హాస్టల్ నిర్మాణం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటానని అన్నారు.

# ప్రజల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

● గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు

● రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి ● ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

జీఎస్ఎల్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో వైద్య శిబిరం



రంపచోడవరం, డిసెంబరు 21 ప్రభాతవార్త: సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ – జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ... ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేస్తామన్నారు. ప్రజలు సహకారం, దాతల సహకారంతోనే ఇదంతా చేస్తున్నామని, ట్రస్ట్ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దాతలు ముందుకొస్తున్నారని భువనేశ్వరి తెలిపారు.

### ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి

వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు అని ఎమ్మెల్యే మిరియాల శిరిషా అన్నారు. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ... ఏజెన్సీలో ఉచిత వైద్య క్యాంప్ ద్వారా సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. వరదల సమయంలో భువనేశ్వరి తల్లిలా మనల్ని ఆదుకున్నారని, మెడిసిన్, దుప్పట్లు, కూరగాయలు, నిత్యావసరాలు ట్రస్ట్ తరపున అందించారని తెలిపారు.



# ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

## - దుబాయ్‌లో ఎన్టీఆర్ సజీవ చరిత్ర ఆవిష్కరణ

పాలకొల్లు, డిసెంబరు 21 ప్రభాతవార్త: తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత అన్న ఎన్టీఆర్ అని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. తెలుగు వారి ఆత్మీయ సమ్మేళనానికి దుబాయ్ వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు అన్న ఎన్టీఆర్ జీవన ప్రయాణాన్ని ప్రతిబింబించే ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకంతో పాటు దాని ఆడియో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నిమ్మల రామానాయుడు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి. జనార్దన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. 1984లో జరిగిన చారిత్రాత్మక రాజకీయ పరిణామాలు, ప్రజల మద్దతుతో ఎన్టీఆర్ సాధించిన విజయం రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలు, పోరాట పటిమ నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. అలాగే టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి. జనార్దన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్టీఆర్ చేసిన కృషి అనిర్వచనీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన స్ఫూర్తితో యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లభించిన వ్యాపార సంస్కర్త – 2025 అవార్డు సందర్భంగా కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సభలో ప్రవాసాంధ్ర వ్యాపారవేత్తలు పి.వి. రమణ మూర్తి, నల్లూరి శేషయ్య, రవి గుత్తా, శ్రీనివాసరావు, ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు విశ్వేశ్వరరావు, నిరంజన్, వాసుదేవ రెడ్డి, రాజా రవి, హరి కల్లూరి, ప్రసాద్ దారపనేని, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూధన్ కల్లూరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ప్రవాస తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యం, సాంస్కృతిక అనుబంధాన్ని మరింత పెంచింది

# బ్రాహ్మణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేష్



విజయవాడ, డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ మంత్రి, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్ తన భార్య నారా బ్రాహ్మణికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నారా బ్రాహ్మణి బర్త్ డే. ఈ సందర్భంగా తన ఎక్స్ ఖాతాలో నారా లోకేష్ ఆసక్తికర పోస్ట్ చేశారు. హ్యాపీ బర్త్‌డే బ్రాహ్మణి! కష్టాల్లోనూ, సుఖాల్లోనూ, ప్రశాంతతలోనూ, గందరగోళంలోనూ నువ్వు నాకు ఎప్పుడూ అండగా ఉన్నావ్. దేవాన్ష్‌కు ప్రేమమయమైన తల్లివి, ఒక రాక్‌స్టార్ సిఇఓవి, ప్రతి అడుగులో నాతో నడిచావు. ఎప్పటికీ కృతజ్ఞుడిని అంటూ తన ప్రేమపూర్వక సందేశాన్ని బ్రాహ్మణికి ఇచ్చారు నారా లోకేష్. ఈ సందేశం ద్వారా లోకేష్.. భార్యపై ఉన్న ప్రేమ, కృతజ్ఞతను చాటిచెప్పారు. ఈ పోస్ట్‌తో పాటు సాంప్రదాయ దుస్తుల్లో ఉన్న వారి ఫొటోను జతచేశారు లోకేష్. నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు కుమారుడు, మంగళగిరి ఎమ్మెల్యే, ఏపీ మంత్రి. బ్రాహ్మణి నారా హెరిటేజ్ ఫుడ్స్ సీఈఓగా పనిచేస్తున్నారు. వీరి కుమారుడు దేవాన్ష్. బ్రాహ్మణి బర్త్ డే వేళ అభిమానులు, రాజకీయ కార్యకర్తలు బ్రాహ్మణికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, పుట్టిన రోజు శుభాకాంక్షలు వదినమ్మ వంటి కామెంట్లు చేస్తున్నారు. బ్రాహ్మణికి మరిన్ని విజయాలు, సంతోషాలు కలగాలని వారి అభిమానులు కోరుకుంటున్నారు.



విజేతలకు బహుమతులందిస్తున్న మహాలింగం

## నాడు పరిమిత అవకాశాలు...

# నేడు అంతులేని సదుపాయాలు

## చెన్నై ఐఐటి డీన్ అశ్విన్ మహాలింగం

శ్రీకాళహస్తి, డిసెంబరు 21 ప్రభాతవార్త: ఒక నాడు ఐఐటిలో పరిమిత అవకాశాలు ఉండేవని నేడు అంతులేని సదుపాయాలతో సాగుతున్నాయని చెన్నై ఐఐటి డీన్ ప్రొఫెసర్ అశ్విన్ మహాలింగం అన్నారు. ఆదివారం రాత్రి తిరుపతి ఐఐటిలో 58 ఇంటర్ ఐఐటి స్పోర్ట్స్ మీట్ 2025 ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమాలను స్పోర్ట్స్ మీట్ చైర్‌పర్సన్, డీన్ నేతి వి.ఎల్.నరసింహామూర్తి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా వచ్చిన అశ్విన్ మహాలింగం మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ధృఢత్వం, భావోద్వేగ సమతుల్యత, నాయకత్వం పెంపొందిస్తుందన్నారు. ఆయన చదివిన కళాశాలలో పూర్వ సౌకర్యాలు నేడు ప్రభుత్వాలు కల్పించిన సదుపాయాలను బేరిజు వేసుకుంటూ విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు.

### విజేతల సంబరాలు

చదరంగం పోటీల్లో ముంబై ఐఐటి విద్యార్థులు విజేతయ్యారు. రెండవ స్థానంలో ఖరగ్‌పూర్, మూడవ స్థానంలో మద్రాస్‌లు నిలిచాయి. అలాగే కదం ఓం మనీష్, షోమ్ శివ్, చంద్రత్రయ ప్రచితి మూడు స్థానాల్లో వారి ప్రదర్శనకు వ్యక్తిగత బోర్డు బహుమతులను పొందారు. కాగా టెన్నిస్ పోటీల్లో మహిళ పోటీల్లో రోపర్ ఐఐటి మొదటి స్థానంలో నిలవగా రెండవ స్థానంలో ఐఐటి ఖరగ్‌పూర్, మూడవ స్థానంలో ముంబై ఐఐటీలు నిలిచాయి. అయితే ఛాంపియన్ టైటిల్‌ను చెన్నై ఐఐటి దక్కించుకుంది. ఐఐటి మద్రాస్‌కు చెందిన ప్రద్యుమ్న సింగ్ తోమర్ వరుస పోటీ లీగ్ నాకౌట్ మ్యాచ్‌ల తరువాత టెన్నిస్ (పురుషులు) ఉత్తమ ఆటగాడి అవార్డును అందుకున్నారు.

# అలల తాకిడికి విద్యార్థి మృతి



కోట, డిసెంబరు 21 ప్రభాతవార్త: కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని శ్రీనివాసస్రత్రం వద్ద బీచ్‌లో ఓ ఇంజినీరింగ్ మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గూడూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో 3వ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న యుగంధర్‌తో పాటు మరో నలుగురు విద్యార్థులు ఆదివారం శ్రీనివాసస్రత్రం వద్ద బీచ్‌కు వచ్చారు. సముద్ర స్నానం చేసేందుకు వచ్చారు. అయితే యుగంధర్ అలల తాకిడికి గురై మృతిచెందాడు. యుగంధర్ నెల్లూరు రూరల్ మండలం పాత ఎల్లంటి గ్రామమని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం తండ్రి సురేష్‌కు మృతదేహాన్ని పోలీసులు అప్పగించారు. ఎస్ఐ పవన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగనన్న జన్మదిన వేడుకల సంబరాలు



శ్రీకాళహస్తి, డిసెంబరు 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి వైకాపా పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి పర్యవేక్షణలో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ శ్రీనివాసులు, మైనారిటి నాయకుడు పఠాన్ ఫరీద్ ఖాన్ సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. మైనారిటి నాయకుడు పఠాన్ ఫరీద్ ఖాన్ సుమారు 300 మంది మహిళలతో పట్టణంలో ఊరేగింపు జరిపారు. జగన్ చారిటబుల్ ట్రస్టు సారధ్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా వేలాది మందికి అన్నదానం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని యువతకు మార్గదర్శకంగా వారికి రక్షణ కల్పించుటకు బైక్ నడిపే ప్రతి యువకుడు తన కుటుంబాన్ని గుర్తుపెట్టుకోవాలని మాజీ శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి సూచించారు. ఇందుకు తమ వంతు కర్తవ్యంగా వాహనం నడిపే ప్రతి ఒక యువకుడు తలకు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ 600 మంది యువతకు ఉచితంగా హెల్మెట్స్‌ను అందించారు. అలాగే డప్పు కళాకారులు 400 మందికి డప్పులను అందించారు. ఈ సందర్భంగా అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలంటూ నివాదాలు చేసారు. ఈ కార్యక్రమాల్లో మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకులు ఒడూరు గిరిధర్‌రెడ్డి, వయ్యాల కృష్ణాంరెడ్డి, ఉన్నం వాసుదేవనాయుడు, సుధాకర్‌ంరెడ్డి, జడ్‌పిటిసి సంధ్యారాణి, పగడాల రాజు, బ్రరె సుదర్శనం రెడ్డి, చెవిరెడ్డి మధుసూదనం రెడ్డి, గంగారి రమేష్, ఎంపిపి హరిప్రసాద్‌రెడ్డి, మున్నారాయల్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్ తదితరులు హాజరయ్యారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయానికి పోటెత్తిన భక్తజనం



శ్రీకాళహస్తి, డిసెంబరు 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. వాతావరణం చల్లగా మారింది. ఉదయం 9గంటలకు కానీ సూర్యుడు దర్శనం ఇవ్వటం లేదు. పొగమంచుతో పుణ్యక్షేత్రం కప్పివేయబడింది. అంతేకాక చలి వణికిస్తున్నా శివయ్య సేవకు భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. వేకువ జాము నుంచే ఆలయంలో భక్తులు శివనామస్మరణ చేస్తూ పునీతం పాతిక వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు. రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 6వేలు జరిగినట్లు వివరించారు. ఇక సంస్కరణలతో ప్రతి ఒక్కరు టిక్కెట్లు కొనుగోలు చేయాలనే నిబంధనలతో ప్రత్యేక దర్శనానికి వెళ్ళే భక్తులు అతిధులు సుమారు 8వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు వివరించారు.

22-12P□g7exHMNWJQE.qxd:22-12P□g7exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1



# టిడిపి జిల్లా అధ్యక్ష బాధ్యతలు బిసికే

## అనంతపురం టిడిపిలో ఊహించని పరిణామం

● టిడిపి జిల్లా అధ్యక్షునిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌చౌదరి నియామకం ● జిల్లా అధ్యక్ష పదవి వద్దని నిరాకరించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

అనంతపురం, డిసెంబరు 21 ప్రభాతవార్త బ్యూరో: నిన్న మొన్నటి వరకు అనంతపురం జిల్లా అధ్యక్ష బాధ్యతలను మాజీ మంత్రి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు అప్పగిస్తున్నారని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ ఎవరూ ఊహించని విధంగా ఆర్టిసి రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు పేరును పార్టీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ జిల్లా అధ్యక్ష పదవి తనకు వద్దని మొరాయించడంతోనే అదే బోయ సామాజిక వర్గానికి చెందిన పూల నాగరాజుకు అవకాశం దక్కిందని చెప్పవచ్చు. అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షునిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్ చౌదరిని నియమిస్తూ పార్టీ రాష్ట్ర శాఖ అధికారికంగా ప్రకటించింది. రాయదుర్గం నియోజకవర్గం గుమ్మఘట్ట జడ్పి టిసిగా పనిచేసి పార్టీలో అంచలంచలుగా ఎదిగారు. గతంలలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా పని చేశారు. ప్రస్తుతం ఆర్టిసి అనంతపురం రీజనల్ ఛైర్మన్‌గా ఉన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో సాన్నిహిత్యం, ప్రోత్సాహం వల్ల పార్టీలో బోయ నాగరాజు కీలకంగా ఎదిగాడని అభిప్రాయం ఉంది. అయితే కొన్నేళ్లుగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, పూల నాగరాజు మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్న అభిప్రాయం ఉంది. ఆర్టిసి రీజనల్ ఛైర్మన్ పదవిని కాలవ ప్రత్యర్థి వర్గం ప్రతిపాదించిందనే అభిప్రాయం లేకపోలేదు. ఏది ఏమైనా టిడిపి జిల్లా అధ్యక్షునిగా పూల నాగరాజు నియామకం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులను కలుపుకుని ముందుకు సాగడం కత్తి మీద సాములాంటిదే. టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఉండాలని గతంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్లు బలంగా వినిపించాయి. ఇప్పటికి నియోజకవర్గ పనులతోపాటు సొంత నిర్మాణ సంస్థ పనులు కూడా ఉండటంతో పార్టీ జిల్లా అధ్యక్ష పదవి వద్దని ఎమ్మెల్యే సురేంద్రబాబు పార్టీ ముఖ్యులకు నచ్చజెప్పినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో టిడిపి జిల్లా అధ్యక్షునిగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేరు దాదాపు ఖరారు చేశారు. అయితే రాయదుర్గం నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పని చేయాలన్న ఆలోచనలో ఉన్నానని తనకు పార్టీ అధ్యక్ష పదవి వద్దని పార్టీ ముఖ్యులకు విజ్ఞప్తి చేసినట్లు తెలియవచ్చింది. అదే సమయంలో కొందరు ఎమ్మెల్యేలు సరైన సహకారం ఉండదని అనవసరంగా రిస్క్ ఎందుకన్నన అభిప్రాయం కూడా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులో ఉన్నట్లు సమాచారం. పార్టీ జిల్లా అధ్యక్ష పదవి వద్దని ఎమ్మెల్యే కాలవ మొరాయించడంతో ఊహించని విధంగా అనంతపురం ఆర్టిసి రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజుకు దక్కినట్లైంది. టిడిపి జిల్లా అధ్యక్ష పదవికి నరసనాయుడు, గడ్డం సుబ్రహ్మణ్యం, కంబదూరు రామ్మోహన్ చౌదరి పేర్లు కూడా బలంగా వినిపించినప్పటికీ పార్టీ రాష్ట్ర శాఖ సామాజిక సమీకరణలో భాగంగా వారికి అవకాశం ఇవ్వకుండా పూల నాగరాజుకు ప్రాధాన్యత ఇచ్చినట్లైంది.



### జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్ చౌదరి

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలానికి చెందిన జి.శ్రీధర్‌చౌదరిని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ అధిష్టాన వర్గం నియమించింది. పార్టీలో సీనియర్ నేతగా శ్రీధర్ చౌదరికి గుర్తింపు ఉంది. తెలుగు యువతలో ఎన్నో ఏళ్లు పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. మొన్నటి వరకు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్ చౌదరి పని చేసి పార్టీలో కీలకంగా వ్యవహరించారు. పార్టీ నాయకులు, శాసనసభ్యులు, మంత్రి పయ్యావుల కేశవ్‌తో కూడా శ్రీధర్ చౌదరికి మంచి సంబంధాలు ఉన్నాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరి నియామకం టిడిపి వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ఇదే సమయంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి కోసం వివిధ సామాజిక వర్గాల వారు ప్రయత్నాలు చేశారు. వారి ఆశలు ఫలించ లేదు. ఇది టిడిపి జిల్లా కమిటీలోకానీ ఇతర నామినేటెడ్ పోస్టుల్లో ఆశించిన వారికి అవకాశం కల్పించాల్సిన అవసరం కల్పించాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానం పై ఉంది.

# స్త్రీ శక్తి పథకం సమస్యలు పరిష్కరించాలి

● ఆర్టీసీ ఈయూ రాష్ట్ర నేత పలిశెట్టి

విజయవాడ, డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ, కండక్టర్లు, డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తీవ్రమైన పనిఒత్తిడిని ప్రభుత్వం గానీ, ఆర్టీసీ యాజమాన్యం గానీ పట్టించుకోవడం లేదని ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర రావు ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో జరిగే చిన్నచిన్న పొరపాట్లకే ఆర్టీసీ తనిఖీ అధికారులు కండక్టర్లపై కేసులు నమోదు చేస్తున్నారని, డిపో మేనేజర్లు వాస్తవాలను పరిశీలించకుండానే వాటి ఆధారంగా సస్పెన్షన్లు, తీవ్ర శిక్షలు విధిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితులు కొనసాగితే భవిష్యత్తులో కండక్టర్లు, డ్రైవర్లు విధులు నిర్వహించడం చాలా కష్టమవుతుందని పేర్కొన్నారు. ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఎన్‌టీఆర్ జిల్లా విద్యాధరపురం డిపో యూనియన్ నిర్మాణ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశంలో పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఉమ్మడి జిల్లాల్లోని 15 డివిజన్లలో న్యాయపరమైన కారణాలతో నిలిచిపోయిన పదోన్నతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన ట్రాఫిక్, మెయింటెనెన్స్ ఉద్యోగులతో పాటు ఇతర అన్ని కేటగిరీల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈయూ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.డి. ప్రసాద్ మాట్లాడుతూ.. స్త్రీ శక్తి పథకం అమలుతో ఉద్యోగులపై పెరిగిన పని భారాన్ని తగ్గించాలంటే కనీసం 3వేల అదనపు బస్సులు ప్రవేశపెట్టడంతో పాటు, అన్ని కేటగిరీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో కనీసం పది వేల నియామకాలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. కొత్త బస్సులు, కొత్త నియామకాలు లేకుండా ఇదే సిబ్బందితో పథకాన్ని నడపడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.




# మేడారం జాతరకు రావాలంటూ రాష్ట్రపతి ముర్ముకు ఆహ్వానం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21: రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ఆదివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మేడారం మహా జాతరకు రావాలంటూ ఆమెకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికారు. రాష్ట్రపతికి సమ్మక్క తల్లి చీరను, కంకణం, కండువా బంగారాన్ని మంత్రులు అందజేశారు. ఈ మహా జాతరకు వచ్చేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు. అనంతరం మంత్రులకు ఆప్యాయంగా నూతనయ వస్త్రాలను ఆమె బహూకరించారు. కాగా అంతకు ముందు ఉదయం మేడారం మహాజాతర-2026 పోస్టర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.

# 3 వేల మందితో నేడు జనసేన 'పదవి బాధ్యత కార్యక్రమం'

● దిశానిర్దేశం చేయనున్న అధినేత పవన్‌కల్యాణ్



విజయవాడ, డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన నుంచి నామినేటెడ్ పదవులు పొందిన వారికి అధ్యక్షులు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేస్తారని ఆపార్టీ పిఎసి ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జనసేన పక్షాన నామినేటెడ్ పదవులు పొందిన వారితో పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం సమావేశం అవుతున్నారని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ నాదెండ్ల మనోహర్ వివరించారు. మూడు వేల మందితో "పదవి బాధ్యత' అని పేరిట నిర్వహించే ఈ సమావేశం ద్వారా పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేస్తారని చెప్పారు. మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమం గురించి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులతో ఆదివారం ఉదయం మనోహర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమం వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ తరఫున రేపు నిర్వహిస్తున్న పదవి బాధ్యత" కార్యక్రమం చాలా కీలకమైన సమావేశం. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఇవ్వబోయే ప్రసంగం మనందరికీ మార్గదర్శకంగా ఉండబోతుంది" అన్నారు.



# అశోక్ గజపతిరాజుకు నారాయణ అభినందనలు

విజయవాడ, డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: గోవా గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి అశోక గజపతిరాజుకు సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కె. నారాయణ అభినందనలు తెలిపారు. అశోక గజపతిరాజు రాజకీయాల్లో ఉంటూ కూడా ఆదాయాన్ని సమకూర్చుకోకపోగా, తనకున్న సొంత ఆస్తి నుంచి రూ.1000 కోట్ల విలువైన భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చారని ప్రశంసించారు. ఆ భూమిలో ఏవియేషన్‌కి సంబంధించినవి ఏర్పాటు చేయమని ప్రభుత్వానికి సూచించారని వివరించారు. ఈతరం రాజకీయాల్లో రూపాయి పెట్టుబడి పెట్టి రూ.100 కోట్లు సంపాదించే పరిస్థితి ఉందని.. కానీ అశోక గజపతిరాజు రూ.1000 కోట్ల విలువైన తన సొంత భూమిని ఇవ్వటం ద్వారా రాజకీయాల్లో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నేడు సమాజంలో విలువలు దిగజారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి పరాకాష్టకు చేరిందని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడే రాజకీయ నాయకులు ఆయన సేవలను చూసి సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. ఈ విషయంలో సమాజం అశోక గజపతి రాజును తప్పనిసరిగా అభినందించాలని నారాయణ పేర్కొన్నారు.



కలిమిశ్రీకి రవ్వా శ్రీహరి పేరిట అవార్డు ప్రధానం చేస్తున్న దృశ్యం

# చీరలకు ఆత్మ వుంటుంది

వాటి వెనుకా ఒక నేత కార్మికుడి ఆత్మనివేదన ఉంటుంది

● విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

● ప్రగడ కోటయ్య, రవ్వా శ్రీహరి పేరిట అవార్డుల ప్రదానం

విజయవాడ, డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: చీరలకు ఆత్మ వుంటుందని, ప్రతి చీర వెనుకా ఒక నేత కార్మికుడి ఆత్మనివేదన వుంటుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ చీరల దినోత్సవం సందర్భంగా స్థానిక బందరురోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అఖిల భారత పద్మశాలీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమం, కవి సమ్మేళనం, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తుమ్మా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చేనేతల జీవితాల్లో వెలుగులు నింపడానికి నేత కార్మికులను ప్రోత్సహించా లన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత ఉద్యమ సూరీడు ప్రగడ కోటయ్య ఆధునిక తెలుగు నిఘంటుకర్తగా పలు గ్రంథాలు రాసి భాషోద్యమ సూరీడుగా రవ్వా శ్రీహరి చరిత్రలో నిలిచిపోతా రన్నారు. సుప్రసిద్ధ రచయిత డా. యం.ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగుహిందీ ఉభయభాషల్లోనూ విలువైన గ్రంథాలను రాసిన ఉభయ భాషా ప్రవీణుడు రవ్వా శ్రీహరి తెలుగును వెలిగించిన మహామహోపాధ్యాడని అన్నారు. ప్రగడ కోటయ్య, రవ్వా శ్రీహరి వంటి చేనేత వర్గ మహనీయుల్ని గుర్తు చేసుకుంటూ వారి పేరుతో అవార్డులు ఇవ్వడం ఎంతో శుభపరిణామమన్నారు. తితిదే ట్రస్టు బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ అఖిల భారత పద్మశాలీయ సంక్షేమ సంఘం ప్రపంచ చీరల దినోత్సవం జరపడం, చేనేత మహనీయుల పేరుతో అవార్డులు ఇవ్వటం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్సెలెన్స్ అవార్డును ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, జామ్లాని పట్టుచీరల నిర్మాత లొల్లా వీర వెంకట సత్యనారాయణలకు, ఆచార్య రవ్వా శ్రీహరి సాహితీ పురస్కారాన్ని మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి మహిళా అధ్యక్షురాలు వావిలాల సరళాదేవి, ఆధ్యాత్మిక రచయిత ఉపేంద్రగుప్తా, అగ్రికల్చర్ మాజీ ఏడీ జె.ఎన్.వి.ప్రసాద్, గోలి భాస్కరరావు, దివి మురళీకృష్ణ, నీలి కనకదుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అఖిలభారత పద్మశాలీయ సంక్షేమ సంఘం



సుప్రీంకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా సూర్యఉపాసన

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 21 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా ఆదివారం సూర్యఉపాసన సేవను నిర్వహించారు. వేదపండితులు సూర్యాష్టకం, ఆదిత్యహృదయం, ద్వాదశ ఆదిత్యుల ఉపాసనా మంత్రాలను పఠిస్తూ పూజాదికాలు నిర్వహించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. శ్రీ దుర్గమ్మవారిని ఆదివారం ఉయ్యూరుకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దర్శించుకున్నారు. వారికి పాలకమండలి సభ్యులు ప్రసాదాలు అందించారు.

### వైభవంగా శ్రీ సీతారామకల్యాణోత్సవం

భక్తులను శ్రీ సీతారామకల్యాణోత్సవం భక్తితన్మయత్వంలో ఆధ్యాత్మిక ఆనందలో ముంచత్తింది. పూర్ణానందంపేటలోని శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం జరిగిన కల్యాణోత్సవాన్ని అర్చకస్వాములు గోపికృష్ణమాచార్యులు, నారాయణ, బాబు నేతృత్వంలో నిర్వహించారు. మాంగల్యాదారణ జరిగిన అనంతరం తలంబ్రాలు సమర్పించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

### దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

శ్రీ అమ్మవారిని ఆదివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత కుమార్ మిశ్రా సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### భక్తులు విరాళాలు

శ్రీ అమ్మవారి ఆలయంలో జరిగే ఉచిత అన్నప్రసాద వితరణ నిమిత్తం రు.1 లక్షను విరాళంగా విజయవాడకు చెందిన ఎం రవీంద్రనాథ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం విరాళంగా అందించారు. తిరువూరుకు చెందిన అనుమోలు వెంకట ముత్తారావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1లక్ష విరాళం అన్నప్రసాద వితరణకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### చిన్నారులకు పోలియో చుక్కలు

దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం నాడు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇఓ వికె శీనా నాయక్ మాట్లాడుతూ దుర్గమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.



పోలియోచుక్కలు వేసే కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్

# భారత్‌కు పునర్వైభవం సాధించాలి

● పౌరుల్లో నైతికత శిరోధార్యం కావాలి ● సద్గురు శ్రీకందుకూరి శివానందమూర్తి జన్మదినోత్సవ వేడుకల్లో వక్తలు ● సామాజిక సేవా పురస్కార అవార్డు ప్రదానం ● తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కు సన్మానం

జగ్గయ్యపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త: భారతదేశం మహోన్నతంగా ఎదగాలన్నా పునర్వైభవం సాధించాలన్నా పౌరుల్లో నైతికత శిరోధార్యం కావాలని, రేపటి పౌరులకు ఉత్తమ మార్గదర్శనం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని పలువురు వక్తలు ఉద్బోధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో ఆదివారం సద్గురు శ్రీకందుకూరి శివానందమూర్తి భగవాన్ల 97వ జన్మదినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు ఆధ్వర్యంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ఆర్గనైజర్ చిట్టినేని వెంకటేశ్వరరావు- మాధవి దంపతులు, శ్రీగురుధామ్ భక్తబృందం కన్నుల పండువగా వేడుకను శోభాయమానం చేశారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా తెలంగాణా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. శ్రీశివానంద ఎమినెంట్ సిటిజన్ అవార్డు-2025ను ఇరువురు ఆధ్యాత్మికవాదులు, ముగ్గురు సీనియర్ వైద్యనిపుణులకు ప్రదానం చేశారు. ఢిల్లీ నుండి విచ్చేసిన సద్గురు శ్రీశివానందమూర్తి అనుయాయులు రాఘవేంద్రన్, ఆధ్యాత్మికవేత్త రాధాకుమారిలకు వెంకటరమణ దంపతులు ఆత్మీయ సన్మానంచేశారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి అంకాలజిస్ట్ డాక్టర్ సికె నాయుడు, విజయవాడ ఆర్‌కె ఆసుపత్రి డాక్టర్ ఆర్ ఈశ్వర్, జగ్గయ్యపేట శ్రీరామ హాస్పటల్ శస్త్రచికిత్సల నిపుణులు డాక్టర్ బి యోగీరామ్‌లకు అవార్డులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రసంగిస్తూ తమ వివాహానికి సద్గురు శ్రీశివానంద భగవాన్లు ఆశీస్సులిచ్చారన్నారు. శ్రీగురుధామ్ ధర్మక్షేత్రం ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తంచేస్తూ తాత్వికులు వెంకటరమణ దంపతులకు నమస్సులు తెలిపారు. వెంకటరమణ అనుగ్రహభాషణ చేస్తూ సమాజంలో మంచిని విస్తరింపజేస్తూ ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో స్ఫూర్తిని పాదుకొల్పేవారికి సద్గురు శ్రీశివానంద గురుదేవుల పేరుతో పురస్కార ప్రదానోత్సవాన్ని చేపట్టామన్నారు.



ఆధ్యాత్మికవేత్త రాఘవన్ మాట్లాడుతూ శ్రీగురుధామ్ ధర్మక్షేత్రం ముక్తికి, ధర్మానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ మంచిని, మానవత్వాన్ని, నైతిక విలువలను వృద్ధిచేసే ఈక్షేత్రం ఆదర్శాన్ని అందిస్తుందన్నారు. అవార్డు గ్రహీతలు డాక్టర్ సికె నాయుడు, డాక్టర్ ఆర్ ఈశ్వర్, డాక్టర్ బి యోగీరామ్ తమ స్పందనను సరళంగా వ్యక్తపర్చారు. సభలో దివంగత పాటల రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన కవితలను గానంగా స్వరపర్చిన ఆయన తనయుడు యోగేశ్వర్ సిడి రూపంలో పెద్దల చేతుల మీదుగా ఆవిష్కరించారు. సిరివెన్నెల సతీమణి పద్మావతిని కూడా వెంకటరమణ దంపతులు సభలో సన్మానించారు. సభలో శ్రీశివానందగురు ట్రస్టు ఆర్గనైజర్ చిట్టినేని వెంకటేశ్వరరావు-మాధవి దంపతులు, నిర్వాహక ప్రతినిధులు ఆనంద శంకర్-డాక్టర్ హర్షిత దంపతులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది గెంటేల అశోక చక్రవర్తి తదితర జగ్గయ్యపేట ప్రాంత ప్రముఖులు, ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి భక్తులు పాల్గొన్నారు. సభకు అధ్యాపకులు డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు అనుసంధానకర్తగా వ్యవహరించారు..



# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 21 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపిఎన్‌జిఓ సంఘం రాష్ట్రఅధ్యక్షులు ఏ.విద్యాసాగర్ ప్రభుత్వాన్ని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్రకార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడలోని ఎన్‌జిఓహోంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాసాగర్ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించటంతోపాటు, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును యాధాతథంగా అమలు చేయాలని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేసారు. 2017 ఎన్‌జిఓ సంఘం చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వమే 50శాతం జీతాలు పెంచిందని, బడ్జెట్‌తో సంబందం లేకుండా ప్రతినెలా ఒకటవతేదీన జీతాలు ఇచ్చేలా జిఓ జారీచేసిన సంగతి గుర్తు చేసారు. రెగ్యులర్ ఉద్యోగుల భర్తీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజి ఇవ్వాలని, చనిపోయిన ఉద్యోగులకు ఇచ్చే మట్టిఖర్చులను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేయాలని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై త్వరలో మంత్రులను కలిసి సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు, ప్రధానకార్యదర్శి అల్లం సురేష్‌బాబు, కోశాధికారి పిబి.బాలసుబ్రమణ్యం, కృష్ణా జిల్లా అధ్యక్షులు సత్యవాడ సంతోష్‌కుమార్, విజయవాడ నగర శాఖ అధ్యక్షులు సివిఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజమే లక్ష్యం: ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 21 ప్రభాతవార్త: పోలియో మహమ్మారిని అంతమొందించినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలియో నివారణకు సహకరించా లని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొన్నా కలెక్టర్ విజయవాడలోని చుండూరు వెంకటరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల పోలియో బూత్ వద్ద చిన్నారులకు పోలియో నివారణ చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలు ఆరోగ్య కరమైన భవిష్యత్‌కు బాటలు వేస్తాయన్నారు. తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకుండా ఐదేళ్ళలోపు చిన్నారులందరికి పోలియో నివారణా చుక్కల మందు వేయించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పలు పాఠశాలలు, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్, వైద్యశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో పోలియో నివారణ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సోమ, మంగళవారాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి చుక్కలమందు వేస్తారని తెలిపారు. వైద్యఆరోగ్య శాఖ, మున్సిపల్, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం కలెక్టర్ రోటరీనగర్, హెచ్‌బి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో జెసి ఎస్. ఇలక్కియ, డియంహెచ్‌ఓ డాక్టర్ యం. సుహాసిని, డిఐఓ డాక్టర్ శరత్‌బాబు, విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, నందిగామ ఆర్డీఓ కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీఓ కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

22-12pg10exBR.qxdo/p:22-12pg10exBR.qxd 1/1/02 6:55 AM Page 1






## టాటా స్టీల్ వరల్డ్..
# గుల్వీర్, సీమాకు టైటిళ్లు

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ వరల్డ్ టోర్నమెంట్‌లో గుల్వీర్ సింగ్, సీమా భారత టైటిళ్లను గెలుచుకుని జాతీయ రికార్డులు. ఆదివారం జరిగిన 2025 టాటా స్టీల్ వరల్డ్ 25కే కోల్‌కతాలో భారత దిగ్గజ లాంగ్ డిస్టెన్స్ రన్నర్లు గుల్వీర్ సింగ్ మరియు సీమా కొత్త జాతీయ రికార్డులను సృష్టించి ఈ సంవత్సరం కూడా తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. బహుళ జాతీయ రికార్డు కలిగిన గుల్వీర్ (1:12:06) కోల్‌కతాలో అద్భుతమైన పరుగును సాధించాడు. గత ఎడిషన్ నుండి తన జాతీయ రికార్డును 2 నిమిషాలు మెరుగుపరుచుకున్నాడు. ఎలైట్ అంతర్జాతీయ అథ్లెట్లలో ఐదవ స్థానంలో నిలిచాడు. ఇంతలో, సీమా తన తొలి 25 కి.మీ రోడ్ రేసులో 1:26:04 సమయంలో గమ్యాన్ని చేరుకుని భారత ఎలైట్ టైటిల్‌ను గెలుచుకుంది. సంజీవని జాదవ్‌ను 1:30:34 సమయంలో రెండవ స్థానంలో నిలిపింది. భారత అథ్లెట్లకు ఈ సంవత్సరం చివరి అథ్లెటిక్స్ ఈవెంట్ ఇది. గుల్వీర్ తదుపరి ప్రధాన లక్ష్యం స్కాట్లాండ్‌లో 2026లో జరిగే కామన్వెల్త్ క్రీడలు. ఆ తర్వాత ఆ సంవత్సరం చివర్లో జపాన్‌లో జరిగే ఆసియా క్రీడలు. మరోవైపు, ఇథియోపియాకు చెందిన డెగిటు అజిమెరా 1:19:36 సమయంతో మహిళల ఎలైట్ టైటిల్‌ను గెలుచుకున్నాడు మరియు ఉగాండాకు చెందిన అనుభవజ్ఞుడైన మారథాన్ రన్నర్ జాషువా చెప్టెగే 1:11:49 సమయంతో పురుషుల ఎలైట్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.




# ప్రో బాక్సింగ్‌లో వరుస విజయాలు

**న్యూఢిల్లీ:** ప్రో బాక్సింగ్-2025లో భారత స్టార్ బాక్సర్ నిశాంత్ దేవ్ వరుస విజయాన్ని సాధించాడు. నిశాంత్ ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో తన అరంగేట్ర సంవత్సరంలో అజేయంగా నిలిచాడు, ఘనాలో వరుసగా ఐదవ బౌట్‌ను గెలుచుకున్నాడు. క్రెయిగ్ రిచర్డ్స్‌కు డాన్ అజీజ్‌కు మధ్య ప్రధాన పోరాటం సందర్భంగా ఆరు రౌండ్ల వెల్టర్‌వెయిట్ బౌట్‌లో అతను టాంజానియాకు చెందిన అల్లీ మ్బుక్వాపై 4వ రౌండ్ నాకౌట్ విజయాన్ని సాధించాడు. ఈ ఏడాది ఐదవ మ్యాచ్‌లో నిషాంత్‌కు ఇది మూడవ నాకౌట్ విజయం, ఇది అతని సామర్థ్యాన్ని నిరూపించుకోవడంతో పాటు, అగ్రశ్రేణి బాక్సర్లలో ఒకరిగా ర్యాంకులను ఎదగడానికి దారితీసింది. ఇక ఇది నిశాంత్ కు అమెరికా వెలుపల జరిగిన మొదటి బౌట్. అదే ఖండానికి చెందిన ప్రత్యర్థితో ఆడి అతనికి భిన్నమైన సవాలును అందించింది. ఈ సంవత్సరం రెండు ఏకగ్రీవ విజయాలు మరియు ఇప్పుడు మూడు నాకౌట్ విజయాలు సాధించాడు.

## స్పోర్ట్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో..
# వీర్ గప్రోత్రాకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** పురుషుల ఏరియల్ సిల్క్‌లో భారత్ అథ్లెట్ వీర్ గప్రోత్రా స్వర్ణం సాధించాడు. ఈ సంవత్సరం పోల్ అండ్ ఏరియల్ స్పోర్ట్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల ఏరియల్ సిల్క్ విభాగంలో భారతదేశం బంగారు పతకంతో అరంగేట్రం చేసింది, ఈ ప్రపంచ ఈవెంట్‌లో దేశం తొలిసారిగా పోడియం ఫినిషింగ్‌ను సాధించింది. జూనియర్ బి అమెచ్యూర్ మెన్ (15-17 సంవత్సరాలు) ఏరియల్ సిల్క్ విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ముంబైకి చెందిన 16 ఏళ్ల అథ్లెట్ వీర్ గప్రోత్రా ఈ స్వర్ణాన్ని గెలుచుకున్నాడు. ఉక్రెయిన్, హంగేరీ మరియు చెక్ రిపబ్లిక్ వంటి స్థిరపడిన ఏరియల్ స్పోర్ట్స్ ఎకోసిస్టమ్‌లు ఉన్న దేశాల అథ్లెట్లతో పోటీపడి, సాంకేతికంగా డిమాండ్ ఉన్న రంగంలో గప్రోత్రా విజయవంతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఏరియల్ సిల్క్ అనేది పనితీరు ఆధారిత వైమానిక జిమ్నాస్టిక్స్ విభాగం. దీనికి గణనీయమైన పై శరీర బలం, ఓర్పు, వశ్యత మరియు కళాత్మక నియంత్రణ అవసరం. ఇది జిమ్నాస్టిక్స్ మరియు సాంప్రదాయ భారతీయ తాడు మల్లఖాంబ్‌తో సారూప్యతలను పంచుకున్నప్పటికీ, ఈ క్రీడ ప్రస్తుతం భారతదేశంలో ప్రధాన స్రవంతి. ఛాంపియన్‌షిప్ స్థాయిలో, రొటీన్‌లను కేవలం కష్టాన్ని బట్టి కాకుండా సాంకేతిక ఖచ్చితత్వం, కళాత్మకత ఆధారంగా నిర్ణయిస్తారు. గప్రోత్రా నియంత్రణ, స్థిరత్వం ప్రత్యేకంగా న్యాయనిర్ణేతల నుండి అత్యధిక మార్కులను సంపాదించాయి.




# ఆసియా కప్ విజేతగా పాకిస్థాన్
## టీమిండియాకు ఘోర పరాభవం

**న్యూఢిల్లీ:** మెన్స్ అండర్ 19, ఆసియా కప్-2025 విజేతగా పాకిస్తాన్ నిలిచి ట్రోఫీని తన్నుకుపోయింది. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్‌ను 191 పరుగుల భారీ తేడాతో పాక్ చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ ఓపెనర్ సమీర్ మిన్హాస్ (172) భారీ శతకంతో చెలరేగడంతో నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 347 పరుగులు చేసింది.

అనంతరం భారీ లక్ష్య ఛేదనలో భారత్ తొలి నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ ఓటమిని కొనితెచ్చుకుంది. 26.2 ఓవర్లలో భారత్ 156 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయగా, అలీ రజా 4, మొహమ్మద్ సయ్యమ్, అబ్దుల్ సుభాన్, సుజైఫా ఎహసాన్ తలో 2 వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టారు. భారత్ తరపున వైభవ్ సూర్యవంశీ 26 పరుగులకే వైఫల్యం చెందగా, కెప్టెన్ ఆయుష్ మాత్రే (2) స్టార్ ప్లేయర్ అరోన్ జార్జ్ (16) పెవిలియన్‌కు చేరారు. కేవలం 86 పరుగులకే 6 వికెట్లు కోల్పోవడంతో ఆదిలోనే భారత్ ఓటమి ఖరారైంది. చివర్లో దీపేశ్ దేవేంద్రన్ (36) బ్యాట్ ఝుళిపించి భారత్ స్కోర్‌ను పెంచాడు.

భారత్ ఇన్నింగ్స్‌లో ఇతనే టాప్ స్కోరర్. మిగిలిన ఆటగాళ్లలో విహాన్ మల్హోత్రా 7, వేదాంత్ త్రివేది 9, అభిగ్యాన్ కుందు 13, కనిష్క్ చౌహాన్ 9, జలన్ పటేల్ 19, హెనిల్ పటేల్ 6 పరుగులు చేసి ఔటయ్యారు. అంతకు ముందు పాకిస్తాన్ ఇన్నింగ్స్‌లో సమీర్ మిన్హాస్ మినహా మిగలిన వారు ఎవరూ పెద్ద స్కోర్లు చేయలేదు. అహ్మద్ హుసేన్ (56), ఉస్మాన్ ఖాన్ (35) ఫర్వాలేదనిపించారు.

ఓ దశలో పాక్ 400 పరుగుల మార్కు దాటుతుందని అనిపించింది. అయితే భారత్ బౌలర్లు చివర్లో పుంజుకోవడంతో పాక్ 347 పరుగులతో సరిపెట్టుకుంది. భారత్ బౌలర్లలో దీపేష్ దేవేంద్రన్ 3, హె నిల్ పటేల్, జలన్ పటేల్ రెండేసి, కనిష్క్ చౌహాన్ ఒక వికెట్ తీశారు.

# ఆస్ట్రేలియాదే యాషెస్ సిరీస్
## 82 రన్స్ తేడాతో ఇంగ్లండ్ మూడో ఓటమి

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్-2025లో ఆతిథ్య ఆస్ట్రేలియా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ వరుసగా మూడో టెస్టులోనూ విజయం సాధించింది. అడిలైడ్ వేదికగా ఆదివారం జరిగిన మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆసీస్ 82 పరుగుల తేడాతో నెగ్గింది. 435 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 352 పరుగులకే ఆలౌటైంది. జాక్ క్రాలీ (85), జెమీ స్మిత్ (60) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో విల్ జాక్స్ (41), బ్రెండన్ కార్స్ (39) పోరాడినా ఫలితం దక్కలేదు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, నాథన్ లైయన్ తలో 3, స్కాట్ బోలాండ్ ఒక వికెట్ పడగొట్టారు. కాగా 435 పరుగుల భారీ లక్ష్యంతో దిగిన ఇంగ్లాండ్ ప్రారంభంలోనే బెన్ డకెట్ (4) వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత ఒలీ పోప్ (17) కూడా నిరాశ పర్చాడు. అయితే జో రూట్ (39) కాస్త కుదురుకున్నట్లే కనిపించినా, అతడిని కమిన్స్ పెవిలియన్‌కు పంపాడు. హ్యారీ బ్రూక్ (30), బెన్ స్టోక్స్ (5) స్వల్ప స్కోర్లకే వెనుదిరగడంతో ఇంగ్లాండ్ కష్టాల్లో పడింది. ఈ సమయంలో జెమీ స్మిత్, విల్ జాక్స్ క్రీజులో నిలబడినా, చివర్లో మళ్లీ పట్టు బిగించిన ఆసీస్ వరుస వికెట్లు కూల్చి విజయం సాధించింది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ (107), రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ (72)తో రాణించగా, రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (170) భారీ సెంచరీతో ఆస్ట్రేలియా ప్రత్యర్థి ముంగిట భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది. తాజా విజయంతో ఐదు టెస్టుల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది.




వాణిజ్యం

# 364 మిలియన్ డాలర్లు సమీకరించిన 30 స్టార్టప్‌లు!



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఫండింగ్ కార్యకలాపాల్లో భారతీయ స్టార్టప్‌లు భారీ వృద్ధిని నమోదుచేసాయి. సుమారుగా 30 కంపెనీలు 363.9 మిలియన్ డాలర్లు నిధులు సమీకరించుకోగలిగాయి. ప్రారంభదశలోనే నిధుల సమీకరణలో విజయం సాధించాయి. గతవారంలో 22 స్టార్టప్‌లు 137.68 మిలియన్ డాలర్లు సమీకరించిన స్టార్టప్‌లు ఈ వారంలో 363.9 మిలియన్ డాలర్లు సమీకరించాయి. వృద్ధి, చివరిదశ ఫండింగ్ అనేవి ఈ వారంలో భారీగా జరిగాయి. తొమ్మిది డీల్స్‌తో 300 మిలియన్ డాలర్ల మార్కును అధిగమించాయి. మోఎంగేజ్ సంస్థ అత్యధికంగా 180 మిలియన్ డాలర్లు సమీకరించింది. క్రిస్ క్యాపిటల్, డ్రాగన్‌ఫండ్స్, ఫ్రోడర్స్ క్యాపిటల్‌నుంచి ఈ నిధులు సాధించింది. స్పేస్‌టెక్ స్టార్టప్ దిగంతర కూడా 50 మిలియన్ డాలర్లు సమీకరిస్తే విద్యుత్ వాణిజ్యవాహనాల స్టార్టప్ క్యూసెవ్ 15 మిఇయన్ డాలర్లు, స్టాక్ మార్కెట్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ స్టాక్‌గ్రో 13 మిలియన్ డాలర్లు సమీకరించాయి. ఇతర స్టార్టప్‌లు వర్క్ ఇండియా, ఓబెన్ ఎలక్ట్రిక్, ట్యాగ్‌బిన్, విరోహాన్, ఏస్ టర్టిల్ వంటివి ఈ వారంలో నిధులు సమీకరించుకోగలిగాయి. ఆరంభదశలో ఉన్న స్టార్టప్‌లు ఈ వారంలో 20 డీల్స్‌ద్వారా 62.4మిలియన్ డాలర్లు సమీకరించాయి. హెయిర్‌కేర్‌బ్రాండ్ మ్యాక్సీ బ్యూటీ కూడా 15 మిలియన్ డాలర్లు సిరీస్ ఏ రౌండ్‌నుంచి సమీకరించాయి.

బెస్సెమర్ వెంచర్ పార్టనర్స్ కూడా సిరీస్ ఏరౌండ్ నిధులు సమకూర్చింది. షేప్‌వేర్‌బ్రాండ్ అండర్‌నీట్ ఆరుమిలియన్ డాలర్లు సేకరించుకోగలిగింది. సిసిర్‌రాడార్, ఎయిల్‌మెంటో ఆగ్రో, ఎలిమెంటోజ్, రోటోరస్ వంటివి కూడా ఎక్కువ నిధులు సేకరించాయి. లగ్జరీ జ్యూయెలరీ స్టార్టప్ క్వీన్ సంస్థకూడా నిదులుసేకరించింది. అన్ని నగరాలకంటే బెంగళూరు టాప్‌లో నిలిస్తే ఆ తర్వాత ఢిల్లీ,ఎన్సీఆర్ ఆరుడీల్స్ ముంబయి, భువనేశ్వర్, హైదరాబాద్, కోల్‌కత్తా నగరాల స్టార్టప్‌లు కూడా ఈ వారంలో నిధుల సమీకరణలో ముందున్నాయి. ఈకామర్స్ రంగం ఏడు డీల్స్ బయోటెక్ కంపెనీలు మూడు డీల్స్‌చేసాయి. స్టార్టప్‌లు ఎఐ, స్పేస్‌టెక్, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎడ్‌టెక్, సాస్ సంస్థలు కూడా ఇన్వెస్టర్లలో ఆసక్తిని పెంచాయి, గడచిన ఎనిమిది వారాల్లో ఒక్కొక్క వారం సగటున 308.14 మిలియన్ డాలర్లుచొప్పున 25 డీల్స్‌జరిగాయి.

# వచ్చే యేడాది 8% దాకా ఆటోమొబైల్ వృద్ధి అంచనా



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** భారత ఆటోమొబైల్ ఇండస్ట్రీ 2026లో ఆరునుంచి 8శాతం వృద్ధి నమోదుచేయగలదని ఆరంగ నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రభుత్వ పాలసీల మద్దతు, జిఎస్టీ హేతుబద్దీకరణ, ద్రవ్యలభ్యత పరిస్థితులు, ఆదాయపు పన్ను రిలీఫ్ వంటివి కొంతమేర ఆటోమొబైల్ రంగ వృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందని అంచనా. ప్యాసింజర్ వాహనాలు ముందు నెమ్మదిగా అమ్మకాలు ప్రారంభం అయినా అర్బన్‌ప్రాంతాల్లో డిమాండ్‌తో పెరిగింది. ఇక గ్రామీణ రాబడులు కూడా వృద్ధిచెందడంతో నగదు లభ్యంత అందుబాటులోకి రావడంతో ఆటోమొబైల్ విక్రయాలు పెరిగినట్లు అంచనా. ఎస్‌యువిలే ఎక్కువ డిమాండ్‌తో కొనుగోళ్లుజరిగాయి. సిఎన్‌జి, విద్యుత్ వాహనాలపట్ల ఆసక్తిపెరిగింది. 2026 సంవత్సరంలో కఠిన చట్టాలు అమలయినా ఆటోమొబైల్‌రంగంలో స్థిరమైన వృద్ధి ఉంటుందని అంచనా. కేఫ్ నిబంధనలతో కొంతమేర ఈ రంగం ఒడిదొడుకులు ఎదుర్కొన్నది. 2027లో భవిష్యత్తు కర్బన ఉద్గారాలప్రమాణాలు నిబంధనలు మరింతగా ధరలపై ప్రభావితంచేసేవీలుంది. భద్రతా ప్రమాణాలు ఎబిఎస్, సిబిఎస్‌లు టీవీలర్లకు ఇప్పటికే ఎంట్రీలెవల్ ధరలను పెంచాయి. వృద్ధి కనిపిస్తున్నా బౌగోళిక అనిశ్చితి, ట్యారిఫ్‌లు, కరెన్సీ క్షీణత వంటివికొంతమేర రిస్క్ ఉంటుందని అంచనా. ఆటోమొబైల్ ఉత్పత్తిదారులు తమ పెట్టుబడులు ఇపుడు విద్యుత్ వాహనాలకు ఎక్కువ పెడుతున్నారు. ఛార్జింగ్ వసతులు, ప్లాట్‌ఫామ్ అప్‌గ్రేడేషన్ వంటివాటిపై ఫోకస్‌పెంచారు. జీఎస్టీ ప్రయోజనాల కారణంగా ఏడునుంచి 8శాతం సాలీనా వృద్ధి కనిపిస్తుందని అంచనావేస్తున్నారు. దేశీయంగాను, ఎ గుమతుల మార్కెట్‌లోకూడా వృద్ధి ఉంటుందని, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిసామర్థ్యం పెరగవచ్చని మారుతిసుజుకి ఎండి సిఇఒ హిసాషి తకేయుచిఅన్నారు. ఫాడా అధ్యక్షుడు సిఎస్ విఘ్నేశ్వర్ మాట్లాడుతూ రెండంకెల వృద్ధి ఉంటుందని, టూవీలర్లు, ప్యాసింజర్ వాహన కేటగిరీల్లోకూడా అదే ఉంటుందని చెపుతున్నారు. అయితే ఎంట్రీలెవల్ ధరలు మాత్రం రూ.5వేలవరకూ పెరగవచ్చని అంచనా.

# అల్ట్రాటెక్ సిమెంట్‌కు రూ.390 కోట్ల పన్ను బకాయి నోటీసులు




**ముంబయి, డిసెంబరు 21:** సిమెంట్ రంగ దిగ్గజ కంపెనీ అల్ట్రాటెక్ సిమెంట్‌కు సిజిఎస్‌టి, సెంట్రల్‌ఎక్సైజ్ పరంగా భారీ పన్ను డిమాండ్ నోటీసులు జారీచేసారు. కంపెనీ పన్నుల రూపంలో రూ.390 కోట్లు బకాయి పడిందని నోటీసులు జారీచేసారు. ఈ మొత్తంతోపాటు కంపెనీ జరిమానా, వడ్డీరూపంలో రూ.28 లక్షలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని అంచనా. 2018-19 సంవత్సరం నుంచి 2022-23 సంవత్సరంవరకూ ఈ బకాయిలు చెల్లించాలి. కంపెనీ లాభాలు రూ.1232 కోట్లలో మూడింట రెండొంతులు ఈ పన్ను బకాయిలే ఉంటాయని అంచనా. ఇదే త్రైమాసికంలో కంపెనీ దేశంలోనే అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థగా నిలిచింది. రాబడులు కూడా 20.3శాతంపెరిగి 19,607 కోట్లవరకూ రాబడులు సాధించుకోగలిగింది. అయితే జీఎస్టీ ఇతర ఉన్నతాధికారులు పంపించినపన్ను బకాయిల నోటీసులను న్యాయపరంగా సవాల్‌చేయను న్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. పన్ను డిమాండ్‌నోటీసుల వల్ల కంపెనీ కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని, వచ్చే జనవరి 24న కంపెనీ మూడో త్రైమాసిక ఫలితాలుకూడా వెల్లడిస్తుందని తెలిపింది. కంపెనీ జీఎస్టీ నోటీసులను పరిశీలిస్తోందని, న్యాయపరమైన అంశాలను కూడా యోచిస్తు న్నట్లు వెల్లడించింది. అల్ట్రాటెక్‌సిమెంట్ షేర్లపై ఈనోటీసులు ప్రభావం పడలేదు. ఈ ఏడాది మొత్తంగా స్థిరంగానే కొనసాగాయి. వారాంతంలో స్టాక్ రూ.11,497వద్ద ముగిసింది. అంటే 36 రూపాయలు పెరిగింది.

# ఇ-వేలంలో వ్యర్థాల విక్రయంతో రూ.2200 కోట్ల రాబడులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ప్రభుత్వవిభాగాల్లో ఈవేస్ట్, ఇతర వ్యర్థాలను తొలగించడం లేదావేలం వేయడం ద్వారా మొత్తం రూ.2200 కోట్ల రూపాయలు రాబట్ట గలిగింది. 2021 డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబరు నెలాఖరువరకూ నిర్వహించిన బిడ్డింగ్‌ప్రక్రియలో ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, వివిధ ప్రభుత్వశాఖల్లో వ్యర్థాలన్నింటినీ ఈవేలం వేయడంతోరూ.220 కోట్లు సమకూరినట్లు తేలింది. ప్రభుత్వ ఈమార్కెట్‌ప్లేస్ (జిఇఎం) ఈ ప్రక్రియ నిర్వహించింది. మొత్తం 13వేలకు పైగా వేలాలు నిర్వహిస్తే సుమారు 23 వేలమందికిపైగా రిజిస్టరు అయిన బిడ్డర్లు పాల్గొన్నారు. అలాగే 17 వేల మంది వేలంపాటదారులుకూడా ఈ నాలుగేళ్ల వ్యవధిలో ప్రభుత్వస్క్రాప్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. లక్నోలోని ఆలిగంజ్‌లో 100కుపైగా ఈడబ్ల్యుఎస్ ఫ్లాట్లను ఎస్‌బిఐ వేలం వేస్తే సుమారు రూ.3453 కోట్లు రాబడులు వచ్చినట్లు తేలింది. అలాగే నేషనల్ జూలాజికల్‌పార్కులో కూడా అత్యధిక బిడ్ వచ్చినట్లు తేలింది. జిప్సమ్ వేలంలో 3.35 కోట్లు ఆరావళి జిప్సమ్ మినరల్స్ ఇండియా కంపెనీ 216 కాలంచెల్లిన వాహనాలు జమ్ముడివిజన్‌లోను, బోర్డర్ రోడ్స్ సంస్థలో సాల్వేజ్ ఉత్పత్తులు, గుల్మార్గ్‌లోని డార్మిటరీని ఐదేళ్లకాలానికి లీజు వంటివి ఈ వేలంలోనే జరిగాయి. ఇలా ప్రభుత్వశాఖల్లో వృధా ఉత్పత్తులు మిగిలిపోయిన, కాలం చెల్లిన వాటిని ఈవేలంద్వారా విక్రయించేందుకు ప్రభుత్వం ఏకంగా గవర్నమెంట్ ఈమార్కెట్‌ప్లేస్ (జిఇఎం)ను ఏర్పాటుచేసింది. మొత్తం ఈ వ్యవస్థను ఇకపై జిఇఎం పర్యవేక్షించడంవల్ల పారదర్శకతతోపాటు రికవరీ రాబడులు కూడా అత్యధికంగానే ఉంటున్నట్లు ప్రభుత్వ వర్గాలంటున్నాయి.

# టాప్ ఏడుసంస్థల్లో 76,257 కోట్లు ఎంక్యాప్ వృద్ధి



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** దేశంలోని టాప్ పది విలువైన కంపెనీల్లో ఏడు కంపెనీల విలువలు 76,257 కోట్లరూపాయలు పెరిగాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్ ఈ వారంలో భారీగా లాభపడ్డాయి. గతవారంలో బిఎస్ఇ సెన్సెక్స్ 338.3 పాయింట్లు క్షీణించింది. రిలయన్స్, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, స్టేట్‌బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి సంస్థలు భారీ లాభాల్లో నిలిస్తే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్ఐసి సంస్థలు మార్కెట్ విలువల్లో కోతకు గురయ్యాయి. టిసిఎస్ మార్కెట్ విలువలు 22,594.96 కోట్లుపెరిగి రూ.11,87,673.41 కోట్లకుపెరిగితే ఇన్ఫోసిస్ రూ.16,971.64 కోట్లుపెరిగి రూ.6,81,192.22 కోట్లకుచేరింది. భారతీయ స్టేట్‌బ్యాంకు విలువలు రూ.15,922.81 కోట్లుపెరిగి రూ.9,04,738.98 కోట్లకు చేరితే రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.12,314.55 కోట్లుపెరిగి రూ.21,17,967.29 కోట్లకు చేరింది. మార్కెట్ విలువలపరంగా భారతి ఎయిర్‌టెల్ కూడా రూ.7384.23కోట్లుపెరిగి రూ.11,95,332,34 కోట్లకు చేరితే ఎల్‌అండ్‌టి రూ.68.78 కోట్లుపెరిగి రూ.5,60,439.16 కోట్లకు చేరింది. ఇక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపరంగాచూస్తే రూ.21,920.8 కోట్లు క్షీణించి 15,16,638.63 కోట్లకు దిగజారింది. ఇక ఎల్ఐసి విలువలుకూడా రూ.9614కోట్లు క్షీణించి రూ.5,39,206.05కోట్లకు చేరింది. ఐసిఐసిఐ బ్యాంకు ఎంక్యాప్ రూ.8427.61 కోట్లు క్షీణించి రూ.9,68,240.54 కోట్లకు చేరితే బజాజ్‌ఫైనాన్స్ రూ.5880.25 కోట్లకు చేరి రూ.6,27,226.44 కోట్లకు తగ్గింది.రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇప్పటికీ టాప్ వాల్యూ ఉన్న సంస్థగా నిలిచింది. ఆ తర్వాత వరుసగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, ఎల్ఐసి సంస్థలు నిలిచాయి.




# పారిశ్రామిక ఉత్పత్తి సూచీ డేటాపైనే ఫోకస్
## ఈవారం సెన్సెక్స్, నిఫ్టీలపై ట్రేడర్ల అంచనాలు

**ముంబయి, డిసెంబరు 21:** స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు వచ్చేవారం భారత పారిశ్రామిక ఉత్పత్తి గణాంకాలు, నవంబరు నెల ఐఐపి డేటాపై ఫోకస్ పెట్టే సూచనలున్నాయి. కేంద్ర అర్థగణాంకశాఖ ఈ వివరాలను ఈనెల 29వ తేదీ విడుదలచేస్తారు. వాణిజ్యసంబంధిత కీలక అంశాలు ఎక్కువ ప్రభావితంచేస్తాయి. ప్రధాని నరేంద్రమోడీ ఇటీవలి శీతాకాల సమావేశాల్లో ఫోకస్‌పెట్టిన కీలక అంశాలు, మార్పులు, సవరణలుచేసిన బిల్లుల ప్రభావం కూడా సెన్సెక్స్,నిఫ్టీల ట్రేడింగ్‌పై ఉంటుందని అంచనా. ఇక న్యూక్లియర్ రంగంలో ప్రైవేటు రంగ భాగస్వామ్యం, నూరుశాతం బీమాకంపెనీల్లో విదేశీ పెట్టుబడులకు అనుమతులు, సెక్యూరిటీస్ మార్కెట్ చట్టాలకు ఒకే కోడ్‌ను ఏర్పాటుచేయడం వంటివి కీలకంఅవుతాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలతోపాటు ముడిచమురుధరలు, అంతర్జాతీయ మార్కెట్ల ధోరణులు కూడా కీలకం అవుతాయని అంచనా. అదేవిధంగా మోడీ మూడుదేశాల పర్యటనల్లో జరిగిన వాణిజ్య ఒప్పందాలు, భారత్‌లో ఇతర విదేశీమంత్రుల పర్యటనల్లోజరిగిన ఒప్పందాలపైనా ఇన్వెస్టర్లు దృష్టిసారించి ఆయా రంగాల షేర్లపై దృష్టిపెడతారని అంచనా.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



## అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి జిల్లా టీడీపీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

నర్సీపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశినాయుడు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం వారు స్పీకర్ అయ్యన్నపాత్రుడిని ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో వీరి తో పాటు రాష్ట్ర అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద్ ఉన్నారు.

### రాజయ్యపేట మత్స్యకారుల సమస్యలపై

# సానుకూల స్పందన

**సీఎం చంద్రబాబు నాయుడు హామీతో మత్స్యకారుల దీక్షా శిబిరం తొలగింపు -హోం మంత్రి అనితకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాజయ్యపేట గ్రామస్తులు**



10లో

# ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోండి..



**ఎన్టీఆర్ ఆశయం నుంచి పుట్టిందే ఎన్టీఆర్ ట్రస్ట్ -చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన భువనేశ్వరి**

రంపచోడవరం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

ఏజెన్సీలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆయా వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందించడం జరిగిందని రాష్ట్ర ముఖ్య మంత్రి సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఆదివారం రంపచోడవరం గ్రామం సమీపంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో జిఎస్ఎల్, జిఎస్ఆర్ ఆస్పత్రుల సహకారంతో వివిధ రకాలైన వైద్య నిపుణులతో ఉచిత మెగా వైద్య శిబిరానికి మేనేజింగ్ ట్రస్ట్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధినేత నారా భువనేశ్వరి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ ట్రస్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి మాట్లాడుతూ పేద ప్రజలకు వివిధ రకాలైన సేవలందించే విధంగా 1997 సంవత్సరంలో

# సీఒఈఈటి హ్యాకథాన్ విజేతలు

**విజేతలకు పైలట్ ప్రాజెక్టులు కేటాయించిన విద్యుత్ సంస్థలు**



విశాఖపట్నం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన 'ఎలక్ట్రాన్ వైబ్ – హ్యాక్ ఏపీ హ్యాకథాన్' ఫలితాలను ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ ప్రకటించారు. సీఒఈఈటి, క్లీన్ క్లైమేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం సాగర్‌నగర్‌లోని సీఒఈఈటి భవనంలో విద్యుత్ రంగ నిపుణుల సమక్షంలో హ్యాకథాన్‌ను ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో పలు హాలో సంస్థలు వరుస స్థానాల్లో విజేతలుగా నిలిచాయి. ఏపీఎస్పీడీసీఎల్ సీఎండి శివశంకర్ లోతేటి, ఏపీట్రాన్స్‌కో జేఎండీ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్, ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు, డేటా మరియు ఏఐ ఆధారిత పరిష్కారాల అభివృద్ధికి వేదికగా హ్యాకథాన్‌లు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 2024 నుంచి హ్యాకథాన్‌లను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని విద్యుత్ రంగ సంస్థలన్నిటిని ఏకం చేసి, సీఒఈఈటి – విశాఖపట్నం వేదికగా ఈ హ్యాకథాన్‌లను నిర్వహిస్తున్నామని చెప్పారు. హ్యాకథాన్‌ల ద్వారా సంస్థల మధ్య పోటీ భావనతో పాటు సృజనాత్మక ఆవిష్కరణలను ప్రోత్సహించి, స్టార్టప్ సంస్థలను బలోపేతం చేయడంతో పాటు వారికి విద్యుత్ సంస్థలలో పైలట్ ప్రాజెక్టులను కేటాయించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన విజేతలకు ఇప్పటికే ఏపీఈపీడీసీఎల్‌లో ప్రాజెక్టులు కేటాయించామని సీఎండి తెలిపారు. ఈ ఏడాది హ్యాకథాన్ విజేతలైన ఆమ్సాట్ సంస్థకు– ఏపీట్రాన్స్‌కో, ఏపీఎస్పీడీసీఎల్ సంస్థకు 10వ పేజీలో

# అనకాపల్లి భద్రతలో సరికొత్త మైలురాయి..

**అత్యాధునిక సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించిన ఎంపీ, డాక్టర్ సీ.ఎం.రమేష్ -నేరాల నియంత్రణ, మహిళల భద్రత లక్ష్యంగా ఎంపీ నిధులతో 80 కెమెరాలతో నిఘా నేత్రం -పోలీసు శాఖకు మహీంద్రా స్కార్పియో వాహనం పంపిణీ**



10లో

# అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కంపెనీ ప్లాంట్ హెడ్ నాగేశ్వరరావుని ఘనంగా సన్మానించిన సి.ఎం రమేష్**



10లో

# పోలియో చుక్కలు వేసిన గంటా



10లో

# గాజువాకలో పల్స్ పోలియోకు శ్రీకారం



**నిండు జీవితానికి "రెండు పోలియో చుక్కలు" : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**

గాజువాక,డిసెంబర్ 21,ప్రభాతవార్త

పోలియో రహిత సమాజ లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా గాజువాకలో పల్స్ పోలియో కార్యక్రమానికి ఘనంగా శ్రీకారం చుట్టారు. గాజువాక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, 10వ పేజీలో

## అగనంపూడి పరిధిలో ఈపీడీసీఎల్ (ఆర్ఇసిఎస్) నిబంధనలకు విరుద్ధంగా డీపీ పోస్టు

10లో

# సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో 'కాస్మోటిక్స్, ఫుట్‌వేర్, హోం నీడ్స్

**ముఖ్య అతిథులుగా పల్లా శ్రీనివాస్ సహా పలువురు ప్రజాప్రతినిధులు .. సందడి చేసిన జబర్దస్త్ టీం**



10లో

# గాజువాకలో ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





గాజువాక, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

గాజువాక నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం గాజువాక నియోజకవర్గం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్లో కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ధీశాలి, విజనరీ అని, ఆయన చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రతీ ఇంటిలో కుటుంబ సభ్యునిగా కోట్లాది ప్రజల గుండె చప్పుడుగా మారారని అన్నారు. నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ మాట్లాడుతూ గెలుపు, ఓటములకతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 10వ పేజీలో

# లంకవానిపాలెం గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం



అనకాపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

కె.కోటపాడు మండలం, లంకవాణిపాలెం గ్రామంలో ఆదివారం ఉదయం చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు ప్రారంభించి చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ 10వ పేజీలో

# సింహాద్రప్పన్నకి పగడాల హారం



10లో

# లంకవానిపాలెంలో అట్టహాసంగా కేక్ కటింగ్ కార్యక్రమం

**మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు**



10లో

## అనారోగ్యంతో ఉపాధ్యాయురాలు మృతి



గూడెం కొత్తవీధి,డిసెంబర్ 21 (ప్రభాతవార్త):

మండలంలోని రింతాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మఠం రూప్సి అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందింది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం ఆమె మృతి చెందినట్లు సహజ ఉపాధ్యాయులు తెలిపారు. రూప్సి స్వగ్రామమైన పెదబయలు మండలం రూడకోట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిపారు. ఆమె మృతిపై విద్యాశాఖ అధికారులు గోవింద పడాల్, రామన్న, తోటి ఉపాధ్యాయులు, విద్య కమిటీ చైర్మన్ మొట్టడం శరభన్నదొర సంతాపం తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సై జె.రామకృష్ణకు ఘన సన్మానం, వీడ్కోలు..

ముంచింగిపుట్టు,డిసెంబర్ 21, ప్రభాతవార్త



ప్రజలతో సత్సంబంధాలు అలవర్చుకొని పని చేసే అధికారులకు మంచి గుర్తింపు వస్తుందని ఎస్సై జె.రామకృష్ణ అన్నారు.స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న రామకృష్ణను విజయ నగరం బదిలీ అవడంతో పోలీసు సిబ్బంది ఆదివారం వీడ్కోలు సభను నిర్వహించారు. ముంచింగిపుట్టు ఎస్సై రామకృష్ణతో పాటు బదిలీపై వెళ్తున్న పెదబయలు, జి.మాడుగుల ఎస్సైలు రమణ, షణ్ముఖరావులకు స్థానిక పోలీసులు దుశాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. సిఆర్పిఎఫ్,సివిల్, ఏపీఎస్ పి పోలీసులు పాల్గొన్నారు.

## హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ దీర్ఘకాళిక సమస్యలు పరిష్కరించాలి

మాధవధార, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మాధవధారలో కళ్యాణ్ ఫంక్షన్ హాల్‌లో హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు ఆధ్వర్యంలో ఆదివారం హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మాజీ మేయర్ దాడి సత్యనారాయణ, పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల బంగార్రాజు, ఏఐటీయూసి నాయకులు, పోర్టు, హార్బర్ అధికారులు విచ్చేశారు. చౌదరి అప్పారావు మాట్లాడుతూ పెన్షనర్లకు రావాల్సిన ప్రయోజనాలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసి జనరల్ సెక్రటరీ మసేన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ సెక్రెటరి కేవి ప్రకాశ్ రావు, అన్నెపు నారాయణరావు, పిల్లా అర్జునుడు, హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలతో యువతకు మెరుగైన అవకాశాలు - జాబ్ మేళాకు విశేష ఆదరణ

విశాఖపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



నైపుణ్యాలు కలిగిన యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కాన్సెంట్రిక్స్ సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ శైలేష్ అన్నారు. విశాఖ నగరంలో తొలిసారిగా ట్రిబినిసి నెట్వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన నో రిజ్యూమ్ – వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఉద్యోగాల ఎంపిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. విశాఖ నగరంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏకైక లక్ష్యంతో ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచితంగా సిరిపురంలోని హుడా ద్విబెన్ ఏరినా ప్రాంగణంలో నిర్వహించిన ఈ జాబ్ మేళా భారీ విజయవంతం అయ్యింది. ఎంపిక చేసిన ఈ జాబ్ మేళాలో సుమారు 5000 మంది నిరుద్యోగ యువత ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని మేళాలో పాల్గొన్నారు.

## 65వ వార్డ్ గిరిజా కాలనీలో విజయవంతంగా పల్స్ పోలియో

గాజువాక,డిసెంబర్ 21,ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ సచివాలయం పరిధి గిరాజా కాలనీ పిహెచ్‌సి కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం విజవంతంగా జరిగింది. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 0నుంచి 5సం వయసు గల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పిహెచ్‌సిమేడం, అంగన్వాడీ టీచర్స్, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## గొందేశీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు

గాజువాక,డిసెంబర్ 21,ప్రభాతవార్త



జీవీఎంసీ 75వ వార్డ్ పెదగంట్యాడ వద్ద వార్డ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి)ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిప్పల దేవన రెడ్డి విచ్చేసి అనంతరం కేక్ కట్ చేసి 100మంది వృద్ధులకు చీరల పంపిణీ చేసారు. నాగిరెడ్డి మాట్లాడుతూమాట తప్పని నైజం మడమ తిప్పని ధైర్యం జగన్ సొంతం అని అన్నారు. నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలు. ఆయురారోగ్యాల తో ఉండాలని రాజకియంగా అత్యున్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షి స్తూ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలని తెలిపారు. నాయకులు మారేడు పూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, కొయ్య భారతి, గొందేశి మహేశ్వర్ రెడ్డి, నక్క వెంకటరమణ, గొందేశి వెంకటరమణారెడ్డి, వెంకటేష్, గొందేసి పైడ రెడ్డి, పిట్టారెడ్డి, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి : టిడిపి నాయకులు కాకి గంగారాజు



ఆరిలోవ, డిసెంబర్ 21,ప్రభాతవార్త


ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకులు కాకి గంగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక 11వ వార్డు బాలాజీ నగర్ బేతల్ చర్చ్ వద్ద తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు వి జ్యువలరీ మార్ట్ పార్ట్నర్ గంగరాజు వైద్యం నారాయణో హరి నినాదంతో పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో "ఉచిత వైద్య శిబిరం" నిర్వహించారు. 263 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరం పెట్టినందుకు బాలాజీ నగర్, అన్నానగర్ పెద్దలు గంగరాజును అభినందించారు. ఈ వైద్య శిబిరంలో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, గాడి

## రాజయ్యపేట మత్స్యకారుల సమస్యలపై ..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని రాజయ్యపేట మత్స్యకారుల బల్క్ పార్క్ వ్యతిరేకంగా చేపట్టిన దీక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలపై హామీ పొందిన సందర్భంగా దీక్ష శిబిరాన్ని విరమిస్తూ టెంట్లను తొలగించారు. శనివారం సాయంత్రం అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా తాళ్లపాలెం సమీపంలోని ఉగ్గినపాలెం వద్ద హెూం మంత్రి అనిత సారథ్యంలో రాజయ్యపేట మత్స్యకారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. మత్స్యకారులు తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, సీఎం చంద్రబాబు నాయుడు వాటిపై సానుకూలంగా స్పందించారు. మత్స్యకారులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారి డిమాండ్లన్నింటినీ నెరవేర్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజయ్యపేట గ్రామంలో జెట్టి ఏర్పాటు చేస్తామని, హాస్పిటల్, హాస్టల్ నిర్మాణాల చేపడతామని స్పష్టం చేయడమే కాకుండా సముద్రంలోకి ఎటువంటి పైపులైన్లు వేయలేని ఒక గ్రీన్ బెల్ట్ మాత్రమే ఉంటుందని మత్స్యకారుల జీవన విధానానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ పట్ల రాజయ్యపేట మత్స్యకారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం బల్క్ పార్క్ వ్యతిరేక ఉద్యమకారులతోపాటు మత్స్యకార నాయకులు గ్రామ పెద్దలు గ్రామంలో సమావేశం ఈ విషయాలపై చర్చించారు. అందరూ చర్చించి ఒక మాట మీదకు వచ్చారు. వేగంగా గ్రామానికి ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక నలుగురితో కూడిన బృందం పనులు వేగంగా ప్రారంభించేటట్లు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ,జిల్లా కలెక్టర్ లను కలవాలని నిర్ణయించారు. రాజయ్యపేట మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర హెూం మంత్రి భరోసా ఇచ్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో, రాజయ్యపేట మత్స్యకారులు తమ దీక్షా శిబిరం వద్ద ఏర్పాటు చేసిన టెంట్‌ను శాశ్వతంగా తొలగించారు. డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ తో పాటు సీఐ లు జూరెడ్డి రమేష్, అప్పన్న, లడ్డు రామకృష్ణ, ఎస్సై సన్నీ బాబు లు మత్స్యకారులతో పలు విషయాలు మాట్లాడారు. ఈ సందర్భంగా హామీ ఇచ్చిన విధంగా మాట నిలబెట్టుకున్న హెూం మంత్రి అనితకి రాజయ్యపేట ఉద్యమకారులతోపాటు మత్స్యకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వైజాగ్ పటం క్లబ్ ఆధ్వర్యంలో వనభోజనం మహెూత్సవం



విశాఖపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

వైజాగ్ పటం క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో వున్న విస్పరింగ్ వాటర్స్ రిసార్ట్‌లో వనభోజనం మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైజాగ్ పటం క్లబ్ గౌరవ అధ్యక్షులు, విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశాఖపట్నం ప్రధాన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.ఎస్.నాయుడు, అదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజిపి) కన్నూరు అప్పలనాయుడు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పైల సన్నిబాబు తదితర ప్రముఖులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ పటం క్లబ్ అధ్యక్షులు వంకాయల తాతజి సన్యాసిరావు, ఉపాధ్యక్షులు నరవ రాంబాబు, కార్యదర్శి బి.రాజా పాత్రుడు, అడ్వైజర్లు భరత్, శ్రీహరి సమర్థవంతంగా కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

## ఆనందపురంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

ఆనందపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.షబీనా భాను తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 46 బృందాల ద్వారా వివిధ ప్రాంతాల్లో పోలియో చుక్కలు వేశారు. 4,362 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా పలుచోట్ల 2,939 మందికి, బస్‌స్టాప్‌లలో 299 మందికి, ఇటుక బట్టీల్లో, ఫ్యాక్టరీ ఫారంలో 31 మందికి కలిపి మొత్తం 3,269 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి వెల్లడిం చారు.జిల్లా ప్రోగ్రాం అదికారిని డాక్టర్ ఉమావతి, ఎస్‌పీఎం టీం సభ్యురాలు డాక్టర్ శైలజ పాల్గొన్నారు. డా.షబీనా భాను 19 కేంద్రాలను పరిశీలించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు.

## స్వచ్ఛంధ సంస్థల బాల బాలికలకు క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు అవకాశం కల్పించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్.. ప్రభాతవార్త)



స్వచ్ఛంధ సంస్థలలో ఉంటున్న 60 మంది బాల బాలిక లకు నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి అంత ర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రత్యక్షంగా మ్యాచ్ వీక్షి ంచేం దుకు అవకాశం కల్పించారు. నగరంలో గల పలు స్వచ్ఛం ధ సంస్థలలో ఉన్న బాల బాలికలకు నగరంలో జరుగు తున్న క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్షముగా వీక్షి ంచే అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో పోలీసు కమిషనర్ నగర వ్యాప్తంగా పలు స్వచ్ఛంధ సంస్థలలో ఉంటున్న 65 మంది బాలబాలికలకు క్రికెట్ మ్యాచ్ పాస్‌లు ఏర్పాటు చేశారు. సిపి సదరు బాలబాలికలను స్టేడియంలో కలిసి ముచ్చటించారు. ఇటువంటి అరుదైన అవకాశం కల్పించిన సిపి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, సిపితో ఫోటోలు దిగారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



అగనంపూడి ప్రభాతవార్త

వీఎంసీ 85వ వార్డులో ఈరోజు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా 85వ వార్డు అధ్యక్షులు పూర్ణ ఆధ్వర్యంలో అగనంపూడి కూడలి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంవద్ద కేక్ కటింగ్ చేసి పేద మహిళలకు చీరలు బహుమతి చేయడం జరిగినది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అందరు పాల్గొన్నారు.

## లంకవానిపాలెంలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం

9వ పేజీ తరువాయి ..

పోలియో వ్యాధి నివారణకు ప్రతి తల్లి-తండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. చిన్నపిల్లల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్తు అని పేర్కొంటూ, ప్రభుత్వం చేపట్టిన పోలియో నిర్మూలన కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఆశా కార్యకర్తలు, షనుముఖ్ కుమార్, గ్రామ యువత, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొని సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామస్తులు పాల్గొని సహకారం అందించారు.

## సింహాద్రప్పన్నకి పగడాల హారం

సింహాచలం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఆ పార్టీ నాయకులు సింహాద్రి అప్పన్నకి 381 గ్రాముల బంగారంతో కూడిన పగడాల హారం సమర్పించారు. విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తన కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అప్పన్న కి ఈ హారం అందచేశారు. భీమిలి నియోజకవర్గ పరిధిలో పార్టీ రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల, డివిజన్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కార్పొరేటర్లు. జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మహిళా ప్రజా ప్రతినిధులు, జగన్ అభిమానులు స్థానిక ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి కార్య కర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## లంకవానిపాలెంలో అట్టహాసంగా కేక్ కటింగ్ కార్యక్రమం

విశాఖపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

కె కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు ఆశీస్సులతో, వైఎస్సార్‌సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు వగ్రి షణ్ముఖరావు ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది. గ్రామ యువజన అధ్యక్షుడు నౌడు శ్రీను, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ పెనగంటి శ్రీను, ఎంపీటీసీ గోపి, గ్రామ యువత, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే జగనన్న నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయుష్షు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలు లంకవానిపాలెం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు.

## గాజువాకలో ఘనంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

9వ పేజీ తరువాయి ..

అమలు చేసిన పథకాలను అభిమానులు, ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు సుపరిపాలన అందించిన ధీరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, పారిశ్రామిక ప్రగతిలో తనదైన ముద్ర వేశారని, చదువుతోనే పేద బిడ్డల తల రాత మారుతుందని నమ్ముతూ కులం, మతం పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతీ పేదవాడికి పథకాలు ఇంటి వద్దకే అందించాలని తపనపడే ఏకైక నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో 'కాస్మోటిక్స్, ఫుట్‌వేర్, హెూం నీడ్స్

9వ పేజీ తరువాయి ..

విశాఖలోని జడ్జీ కోర్టు ఎదురుగా ఉన్న సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో కాస్మోటిక్స్, ఫుట్ వేర్, హెూంనీడ్స్‌ను ఆదివారం ఆ సంస్త యాజమాన్యం ప్రారంభించింది. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, గణబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు హాజరై మాల్ విభాగాన్ని ప్రారంభించారు.గంటా మాట్లాడుతూ విశాఖకే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలోనే సీఎంఆర్ తలమానికంగా నిలిచిందని కొనియాడారు. నాణ్యమైన వస్త్రాల్ని సరసమైన ధరలకే అందించడం సీఎంఆర్ ప్రత్యేకతన్నారు. అనేక సమాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న వ్యక్తి మావూరి వెంకటరమణ అని అభినందించారు. పల్లా శ్రీనివాస్, గణ బాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్ మరియు విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ రమణ వ్యాపారం మాత్రమే కాక ప్రతీ విధమైన సేవా కార్యక్రమాలలో ముందుంటారని కొనియాడారు. సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ 1984లో ప్రారంభమైన తమ సంస్థల్ని ఆదరిస్తున్న ఖాతాదారులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పండుగల సందర్భంగా అద్భుతమైన ఆఫర్స్ అందిస్తున్నామని తెలియ చేశారు. అతిథులంతా నాలుగు అంతస్తుల్లోనూ కలియ తిరుగుతూ సరకును పరిశీలించి, అన్నీ బాగున్నాయన్నారు. అతి తక్కువ సమయంలోనే సీఎంఆర్ 40కి పైగా బ్రాంచీల్ని ఏర్పాటు చేసి పది వేలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం అతిథులకు శాలువాలు కప్పి జ్ఞాపికలందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కంకటాల మల్లిక్ పాల్గొన్నారు. ఇదిలా ఉంటే జబర్దస్త్ టీం, బుల్లితెర ఆర్టిస్టులు జబర్దస్త్ భాస్కర్, నరేష్, వినోద్ సందడి చేశారు. ఖాతాదారుల వద్దకు వెళ్లి మాటా మంతీ కలిపారు. అందర్నీ నవ్వులతో ముంచెత్తారు.

## సీఒఈఈటి హ్యాకథాన్ విజేతలు

9వ పేజీ తరువాయి ..

-ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ సంస్థకు - ఏపీసీపీడీసీఎల్ స్మార్ట్ గ్రిడ్ సంస్థకు - ఏపీఈపీడీసీఎల్ ఓల్డ్ వైజ్ సంస్థకు - ఏపీట్రాన్సకోలో పైలట్ ప్రాజెక్టులను కేటాయించనున్నట్లు తెలిపారు. స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కోసం అక్టోబర్‌లో దరఖాస్తులు ఆహ్వానించగా 45 ఆసక్తిగల స్టార్టప్ సంస్థలు పాల్గొన్నాయి. రాష్ట్ర విద్యుత్ పంపిణీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లకు స్మార్ట్, డేటా ఆధారిత ఆధునిక సాంకేతిక పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో నిర్వహించిన ఈ హ్యాకథాన్‌లో తుదిజాబితాకు ఎంపికైన 9 స్టార్టప్ సంస్థలు తమ పరిష్కారాలను విద్యుత్ రంగ నేతలు, నిపుణుల జ్యూరీ సమక్షంలో ప్రదర్శించాయి. ఈ హ్యాకథాన్‌లో క్రింది నాలుగు ప్రధాన సమస్యలకు స్టార్టప్ సంస్థలు పరిష్కారాలను ప్రతిపాదించాయి. ప్రమాదాలను ముందస్తుగా గుర్తించే వ్యవస్థ డ్రోన్ ఆధారిత తనిఖీలు, ఏఐ విశ్లేషణల ద్వారా విద్యుత్ మౌలిక సదుపాయాల స్థితిని అంచనా వేసి, పరిస్థితి ఆధారిత సంరక్షణ విధానాన్ని ప్రవేశపెట్టడం. స్మార్ట్ మీటర్ డేటా విశ్లేషణ ద్వారా ఆదాయ సంరక్షణ. ప్రతి 15 నిమిషాలకు నమోదయ్యే డేటాను విశ్లేషించి విద్యుత్ చోరీ, బిల్లింగ్ లోపాలు, రివెన్యూ లీకేజీలను గుర్తించడం. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్ ప్రిడిక్షన్ స్మార్ట్ మీటర్, అవుటేజ్ డేటా ఆధారంగా ట్రాన్స్‌ఫార్మర్ లోడింగ్, పనితీరు, ఫాల్ట్ ప్యాటర్న్‌లను విశ్లేషించి ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం. హైటెన్షన్ లైన్లలో ఇన్సులేటర్ వైఫల్యాల గుర్తింపు థర్మల్, ఆప్టికల్, అల్ట్రావయొలెట్ లేదా అకౌస్టిక్ సెన్సింగ్ సాంకేతికతల ద్వారా పగలు, రాత్రి సమయాల్లోనూ ఇన్సులేటర్ లోపాలను సురక్షితంగా గుర్తించే పరిష్కారాల అభివృద్ధి.విద్యుత్ రంగానికి అవసరమైన ఆవిష్కరణాత్మక సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్న స్టార్టప్ సంస్థలు ఈ హ్యాకథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నాయని సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోండి..

9వ పేజీ తరువాయి ..

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా అనేక వ్యాధులతో బాధపడుతున్న వారిని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రత్యేక ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించే విధంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వివిధ రకాలైన సేవా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో, తెలంగాణ రాష్ట్రంలో చాలావరకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలందించడం జరిగిందని ఆమె తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు 16,360 మెగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు అదేవిధంగా 22 లక్షల 60 వేల మందికి సుమారు 22 కోట్ల రూపాయల వ్యయంతో వైద్య సేవలు అందించడం జరిగిందని ఆమె తెలిపారు. సంజీవిని ద్వారా 2180 క్యాంపులు ఏర్పాటు చేసి సుమారు నాలుగు లక్షల మందికి లబ్ధి చేకూర్చే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా నాలుగు బ్లడ్ బ్యాంకులు ఏర్పాటుచేసి వివిధ రకాలైన గ్రూపులకు సంబంధించిన బ్లడ్ అత్యవసర పరిస్థితిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఇప్పటివరకు ఐదు లక్షల యూనిట్లు బ్లడ్ స్వీకరించి అవసరమైన రోగులకు అందించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కు అనేకమంది దాతల సహకారంతో ఈ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని దాతలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె తెలిపారు. వివిధ వ్యాధులకు సంబంధించిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇక్కడికి వచ్చిన వైద్య నిపుణులకు నాకృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె తెలిపారు. భిమానులు, ప్రజా ప్రతినిధులు, గోరంట్ల బాల రమేష్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గోరంట్ల రఘు రవి రామ్ కిరణ్, ఏపీవో జనరల్ డీఎస్పీ రమణ, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ సరిత, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజు పాల్గొన్నారు.

## అగనంపూడి పరిధిలో ఈపీడీసీఎల్ (ఆర్ఇసిఎస్) ..

అగనంపూడి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

అగనంపూడి పరిధిలో ఈపిడిఎస్ఎల్ (ఆర్ఇసిఎస్) పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా డీపీ పోస్టు మంజూరైంది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక గాజువాక ఎమ్మెల్యేకి తెలియకుండానే డీపీ పోస్టు కేటాయించడం చట్ట విరుద్ధమని పలువురు ఆరోపిస్తున్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సిఫార్స్ చేసిన వ్యక్తికి, అతి ముఖ్యమైన పోస్ట్ కేటాయించడం టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఈపీడీసీఎల్‌కి అత్యధికమైన రెవెన్యూ ఇస్తున్న అగనంపూడికి సంబంధించిన డిపి పోస్టు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర అధ్యక్షుడైన పల్లా శ్రీనుకి సంబంధం లేకుండా ఈ పోస్టుని కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఈపీడీసీఎల్ అధికారులు, రాష్ట్ర అధ్యక్షుడికి విలువ లేకుండా ఉన్నతమైన పదవుని ఎవరికి పడితే వారికి ఎలా కేటాయిస్తారని అంటున్నారు. ఒక రాష్ట్ర అధ్యక్షుడికి ఇచ్చిన విలువ ఇదేనా? ఇలా అయితే క్రింద స్థాయి వ్యక్తులకి మీరిచ్చే విలువ ఎలా ఉంటుందో అర్థం అవుతుందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా ఈపీడీసీఎల్ అధికారులు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు విలువ తగ్గకుండా.. ఆయన సిఫార్సుతో అవినీతి లేని అధికారిని నియమిస్తే బాగుంటుందని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుకుంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి విలువనిచ్చి.. అవినీతి లేని అధికారిని నియమించాలని కోరుకుంటున్నారు.

## అనకాపల్లి భద్రతలో సరికొత్త మైలురాయి..

అనకాపల్లి/ నక్కపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో నేరాల అదుపు, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు మహిళల భద్రతే ధ్యేయంగా పోలీస్ శాఖ చేపట్టిన ఆధునీకరణ పనుల్లో మరో కీలక అడుగు పడింది. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం.రమేష్ ఆదివారం అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎం.పీ లాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. పట్టణంలోని కీలక ప్రాంతాల్లో అమర్చిన 80 సీసీ కెమెరాలను ఈ కంట్రోల్ రూమ్ ద్వారా 24/7 పర్యవేక్షించనున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ మహిళా భద్రత కోసం ఎంపీ ప్రత్యేకంగా కేటాయించిన మహీంద్రా స్కార్పియో వాహనాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. నాగార్జున సిమెంట్స్ వారు సామాజిక బాధ్యతగా సి ఎస్ ఆర్ అందజేసిన 55 స్టాపర్ బోర్డులను ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం అందుబాటులోకి తెచ్చారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూసాంకేతికతను జోడించడం ద్వారా నేరాల అన్వేషణలో పోలీసులు మరింత వేగంగా స్పందించే అవకాశం ఉంటుంది. ఈ 80 కెమెరాల అనుసంధానం వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు 112 అత్యవసర సేవలను బాధితులకు త్వరితగతిన అందించగలము. పోలీసు శాఖకు అండగా నిలుస్తున్న ఎంపీకి, నాగార్జున సిమెంట్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ, కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ డాక్టర్ సీ.ఎం.రమేష్ మాట్లాడుతూ చెందుతున్న అనకాపల్లిలో ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. టెక్నాలజీ సాయంతో పోలీసులు నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టాలని కోరుతున్నాను. జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రజాప్రతినిధుల పరంగా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ , అర్బన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర,శ్రీన బుద్ధ నాగ జగదీష్ (మాజీ ఎమ్మెల్సీ), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఈర్ల శ్రీరామ్ మూర్తి , బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎం.శ్రావణి (సబ్ డివిజన్ డీఎస్పీ) ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కుమార్, వెంకట నారాయణ, అశోక్ కుమార్, స్వామినాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## గాజువాకలో పల్స్ పోలియోకు శ్రీకారం

9వ పేజీ తరువాయి ..

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా పోలియో వ్యాక్సిన్ చుక్కలు తప్పనిసరిగా వేయాలని, ఇందులో తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గాజువాక నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, ప్రతి గడప వరకు టీకా అందేలా సమగ్ర ప్రణాళికతో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. వచ్చే రెండు రోజులపాటు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని వెల్లడించారు. ప్రజలు ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించి, ఒక్క చిన్నారి కూడా టీకా నుంచి మిగలకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. చిన్న వయసులో వేసే ఈ చుక్కలే పిల్లలకు జీవితాంతం రక్షణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జోనల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో..

అనకాపల్లి /నక్కపల్లి ,ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పలు కీలక అభివృద్ధి పనులకు ఆదివారం ఉదయం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌హెచ్ఐ సంస్థ సిఎస్ఆర్ నిధులు ద్వారా రూ.1.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ నిర్మాణ పనులకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా.సి.ఎం.రమేష్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి భూమిపూజ నిర్వహించారు.భాగంగా ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్, అటెండర్స్, ఫీడింగ్ రూమ్, వెయిటింగ్ హాల్ అలాగే నూతన మోడ్రన్ మార్చురీ రూమ్ నిర్మాణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ సౌకర్యాలు ఎంతో ఉపయోగపడతాయని కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్, ఎంపీ, డా.సి.ఎం.రమేష్ పేర్కొన్నారు.ఆర్‌హెచ్ఐ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కంపెనీ ప్లాంట్ హెడ్ నాగేశ్వరరావు ని ప్రజాప్రతినిధులు అధికారులు ఘనంగా సన్మానించారు.అర్బన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్పీలా గోవింద సత్యనారాయణ చైర్మన్‌లు బత్తుల తాతయ్య బాబు, మల్ల సురేంద్ర దాడి రత్నాకర్ డిఎంహెచ్ఓ హైమావతి డిసిహెచ్ ఎస్.శ్రీనివాస్ వైద్యాధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన గంటా

విశాఖపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

జీవీఎంసీ 8వ వార్డులోని సాగర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పల్స్ పోలియో శిబిరంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని, 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ 2014 నుంచి దేశంలో పోలియో జాడ లేనప్పటికీ.. ప్రతీ ఏడాది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారానే ఆ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేయగలమని పేర్కొన్నారు. బిడ్డలకు పోలియో చుక్కలు వేయించడంలో తల్లిదండ్రులది కీలక పాత్రని తెలిపారు. నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఇంచార్జ్ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, చెట్టిపల్లి గోపీ, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, ఎ.రాంబాబు, రామ్మోహన్ పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RONGALA ANIL KUMAR father of RONGALA VISWA SAI S/O RONGALA ANIL KUMAR, previously called RONGALA V V D S PRAMODH KUMAR, R/O 2-41-8, SECTOR:8, MVP COLONY, VIZAG now changed my son name from RONGALA V V D S PRAMODH KUMAR to RONGALA VISWA SAI. Henceforth my son will be called as RONGALA VISWA SAI for all purposes. (Ro.No.35531)

★ I, THIRISETTI MALASRI W/O THIRISETTI KANAKA RAJU, previously called KOMMA MALASREE R/O 1-20/2/2, FLAT NO. 102, KRISHNAM RESIDENCY, KRANTHI NAGAR, CHINAMUSIDIVADA, VIZAG now changed my name from KOMMA MALASREE to THIRISETTI MALASRI. Henceforth I will be called as THIRISETTI MALASRI for all purposes. (Ro.No.35540)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## 48వ వార్డులో పల్స్ పోలియో ప్రారంబించిన గంకల కవిత అప్పారావు యాదవ్

### పోలియో రాకుండా ముందస్తు జాగ్రత్తగా 05 ఏళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో వేయించాలి : గంకల



విశాఖపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

కొండ ప్రాంత ప్రజలకు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పిల్లలకు పల్స్ పోలియో వేయించాలని సూచించిన గంకల పల్స్ పోలియోతో పోలియోను తరిమి కొట్టండి పల్స్ పోలియోతో పోలియోను తరిమి కొట్టండి అని 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ అన్నారు.జీవీఎంసీ 48వ వార్డు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదగా పిల్లలకు పోలియో చుక్కలను వేశారు.పోలియో రాకుండా ముందస్తు జాగ్రత్తగా 05 ఏళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో వేయించాలని సూచించారు.కొండ ప్రాంత ప్రజలు ఈరోజు అందుబాటులో లేని పిల్లలకు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి రేపు పల్స్ పోలియో వేయించాలని సూచించారు. గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియోను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, తమ తమ ఇండ్లలో ఐదేళ్లలో లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలతో పాటు రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాల్లో కూడా మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశారని,ప్రయాణాల్లో ఉన్న వారు సైతం తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించేలా ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంచారన్నారు. నేడు ఏవైనా అనివార్య కారణాల వల్ల తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించలేక పోయిన తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రేపు మరియు ఎల్లుండి వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు స్వయంగా ఇంటింటికీ తిరిగి సమాచారాన్ని సేకరిస్తారని ఎవరైనా చిన్నారులు పోలియో చుక్కలు తీసుకోలేదని గుర్తిస్తే, వారి ఇంటి వద్దనే డ్రాప్స్ వేయడం జరుగుతుందన్నారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని, పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.

## జననేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు..

### వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన మహానేత జగన్మోహన్ రెడ్డి, చారిత్రాత్మక పథకాలు ఘనత, రక్తదాన శిబిరంలో పాల్గొన్న కార్యకర్తలను అభినందించిన మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, కరణం ధర్మశ్రీ, బొడ్డపు గోవింద్



ఎలమంచిలి డిసెంబర్ 21 ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గుర్రప్ప కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, మాజీ ఎంపీపీ బోదుపు గోవిందు ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు అభినందిస్తూ వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లోని సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ఎనిమిది నెలలు కాలం గడుస్తున్న నియోజకవర్గం లోని అభివృద్ధి ఏమి కనబడటం లేదని గతంలో నేను ఎమ్మెల్యేగా చేసిన సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేస్తున్నారంటూ ప్రశ్నించారని మరి అదే పాలకపక్షంలో అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యే ఎలమంచిలి నియోజకవర్గం అభివృద్ధి ఏం చేశారని ఒక్కరోజైనా తెలియజేశారని ప్రశ్నించారు. స్థానిక వైసిపి నాయకులు కూడా అధికారపక్ష ఎమ్మెల్యే అని ప్రశ్నించడం లేదు అని అభివృద్ధి చెందితే నియోజకవర్గంలో ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తారని కానీ అభివృద్ధి లేకుండా మరి ఇతర కార్యక్రమాలు జరగడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ప్రస్తుతం కార్యకర్తలు మంచి ఉత్సాహంలో ఉన్నారని రానున్న రోజుల్లో వైసిపి దే అధికారం అని అన్నారు. వైసిపి నాయకులు బోద్దపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్‌లో బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, గొన్నబత్తుల శివ, మరి రాజు, అప్పలనాయుడు, కౌన్సిలర్లు గొర్ల వెంకట్, పిట్టా సత్తిబాబు, కొటారు కొండబాబు, గొలగాని నాగు, బొడ్డేటి లక్ష్మణ్,వియ్యపు గోపి, కారుకొండ శ్రీనివాసరావు, ప్రగడ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి,డిసెంబర్ 21,ప్రభాతవార్త

నియోజకవర్గం అచ్యుతాపురం మండలం రామన్నపాలెం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 100!! పల్స్ పోలియో విజయవంతం చేయాలన్నారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అందరూ అందులో భాగస్వాములు కావాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని వార్డుల్లో 0 నుండి 5 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఒక్కరిని కూడా మర్చిపోకుండా తప్పనిసరిగా అందరికీ పోలియో చుక్కలు వేసేటట్లు అధికారులు వైద్య అధికారులు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నేడు ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోనిచో పిల్లలు ఉంటే వారికి 22 23 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ ఇన్చార్జ్ అందుకూరి ప్రసాద్

ఎలమంచిలి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ అందుకూరి ప్రసాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేగి రామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నారని 54 లక్షల మందికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని యూనిట్ ఇన్చార్జ్ అందుకూరి ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం హైమావతి, అంగన్వాడీ సిబ్బంది సావిత్రి పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయాలి : దూళి రంగనాయకులు



ఎలమంచిలి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

నియోజకవర్గ రాంబిల్లి మండలం హరిపురం గ్రామంలో పల్స్ పోలియో సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు. ఈ సందర్భంగా ధూళి రంగనాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 100శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఒకవేళ ఏదైనా కారణం చేత ఎవరైనా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించుకోకపోతే 22 ,23 తారీకుల్లో ఇంటి వద్దకే వెళ్లి పోలియో చుక్కలు వేయాలని సూచించారు.

## 11వ వార్డు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కరణం రవికుమార్

ఎలమంచిలి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఎర్రవరం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కరణం రవికుమార్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలే అనే కాన్సెప్ట్ తో సుమారు 54 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దీనిని తల్లిదండ్రులు అందరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేట పీహెచ్సీలో 86 శాతం పోలియో చుక్కల ప్రక్రియ పూర్తి



### పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ డి.సుభాష్

పాయకరావుపేట డిసెంబర్ 21, ప్రభాతవార్త

సున్నా నుంచి 5 ఏళ్ళ పిల్లలకు ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 27 పోలియో బూత్ లలో2765 మంది (సున్నా నుంచి 5 ఏళ్ళ) పిల్లలకు పోలియో చుక్కల ప్రక్రియ విజయవంతమైనట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.సుభాష్ తెలిపారు.ఇక్కడి పీహెచ్ పరిధిలోనిపాయకరావుపేట పట్టణం సహ మండలంలోని నామవరం, సీతారాంపురం, గుంటపల్లి గ్రామాల్లో గల 27 పోలియో కేంద్రాల ద్వారా 3098 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నది లక్ష్యం కాగా 2765 మంది పిల్లలకు (86 శాతం) పోలియో చుక్కలు వినియోగించినట్లు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి(ఎంపీహెచ్ఈఓ) డి.నెహ్రూ, ఏఎన్ఎం విజయ కుమారి,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్ లు,హెల్త్ విజిటర్లు,వాలంటీర్లు

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ రాజాన శేషు



ఎలమంచిలి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ రాజాన శేషు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా 0 నుండి ఐదు సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వేణు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## విజయవంతంగా పల్స్ పోలియో



మాకవరపాలెం డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. ఈ మేరకు ఆదివారం తెల్లవారు జాము నుంచే పోలింగ్ కేంద్రాలకు వద్ద సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ప్రారంభించారు. మాకవరపాలెం మండలంలో మాకవరపాలెం, బూరుగుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో05 సంవత్సరాల వయస్సు కలిగిన 3863 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయవలసి ఉంది. బూరుగుపాలెం పిహెచ్సి పరిధిలో 1605 మంది చిన్నారులు ఉండగా లక్ష్యానికి మించి1789 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి షరిష్మా తెలిపారు. అదేవిధంగా మాకవరపాలెం పిహెచ్సి పరిధిలో 2258మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయవలసి ఉండగా ఆదివారం 2158 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి సీతా రామ లక్ష్మి ౖ తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం బూరుగుపాలెం మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో ప్రధాన కూడలిలలో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వైద్య అధికారులు తెలిపారు. ప్రయాణికులగా సౌకర్యార్థం మాకవరపాలెం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రత్యేక పోలియో కేంద్రం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ సీతారామలక్ష్మి ౖ తెలిపారు. కార్యక్రమంలో బూరుగుపాలెం వైద్యాధికారి శరణ్, సిహెచ్ఓ రమేష్, ఎంపీహెచ్వో సత్తిబాబు, సూపర్వైజర్ ప్రభాకర్, ఆరోగ్య సిబ్బంది ఆశా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ ధర్మమే మానవాళి మనుగడలో మూలం హిందూ సమ్మేళనంలో రామానంద స్వామీజీ




గొలుగొండ,డిసెంబర్ 21 ప్రభాతవార్త

ౖర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా.. జోగంపేట జంక్షన్‌లో హిందూ ధర్మ సమ్మే ళనం నిర్వహించారు. ముందుగా మండలంలో అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులతో గొలు గొండ రామాలయం నుంచి జోగంపేట వరకు శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహించారు. సభా స్థలం వద్ద శివలింగం ఏర్పాటు చేసి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ప్రత్యేకంగా విచ్చేసిన జరిగిన రామానంద స్వామి హిందూ చైతన్యం మరింత విస్తృతంగా విరాజల్లాలని పిలుపునిచ్చారు. శ్రీరాముడు వారసులుగా ఉన్న మనము అడుగు జాడలను అనుసరించి ధర్మం పెంపొందించాలన్నారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ జిపిఎస్ నాయుడు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ పుట్టి వందేళ్లు అయిన సందర్భంగా ప్రతి మండలంలో హిందూ మహాసమ్మేళనం నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. వంద సంవత్సరాల క్రితం ఐదు మందితో ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ నేడు ప్రపంచంలో అతిపెద్ద సంస్థగా అవతరించి హిందువుల మనుషుల్లో గూడుకట్టుకుందన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి హిందువు శక్తివంచన లేకుండా కృషి చేశారని కొనియాడారు. రాబోయే కాలంలో రాష్ట్రీయ స్వయంసేక్ పంచ పరివర్తన అనే సూత్రాల ద్వారా భారతదేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయటమే లక్ష ౖ ్యంగా పనిచేస్తుందన్నారు. ప్రతి యువకుడు వివేకానందుని ఆదర్శంగా తీసు కొని వారి స్ఫూర్తితో దేశాన్ని ముందుకు నడిపించేందుకు బాధ్యత స్వీకరించాలన్నారు. సభాధ్యక్షులు దర్శి సత్యనారాయణ మాట్లాడుతూ వివేకానందుని ఆదర్శంగా తీసుకొని గ్రామాల్లో ప్రతి యువ కుడు ధర్మానికిఆదర్శంగా నిలవాలన్నారు. దేశం కోసం ధర్మం కోసం కొంతసమయాన్ని కేటాయించాలన్నారు.




## జన విజ్ఞాన వేదిక ఉచిత వైద్య శిబిరం

మాకవరపాలెం డిసెంబర్ 21 ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక ప్రజా ఆరోగ్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక కస్తూర్బా బాలిక పాఠశాల లో మెడికల్ క్యాంపు ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు కామేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు పలు ఆరోగ్య సూచనలు అందజేశారు. ముఖ్యంగా శుభ్రత,ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు. చిరు ఆహార పదార్థాలకు దూరంగా ఉంటూ, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సుచి, శుభ్రత పాటించటం వలన రోగాలకు దూరమవుతామన్నారు. శిబిరంలో విద్యార్థులకు డాక్టర్ ఎం. హర్షిత్, డాక్టర్ రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, మహాత్మా గాంధీ కస్తూరిబా బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి త్రివేణి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పోలియో చుక్కల పంపిణీ 98 శాతం

గొలుగొండ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మ్తండల వ్యాప్తంగా పోలియో చుక్కల పంపిణీ పూర్త యినట్లు డాక్టర్లు శ్యామ్ కుమార్ గాయత్రి తెలిపారు. ఆదివారం తెల్లవారుజాము నుండే పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని నిర్దేశించిన అన్ని కేంద్రాల ద్వారా చుక్కల పంపిణీ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించమన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదేళ్లలోపు పిల్లల వరకు పోలియో చుక్కలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. గొలుగొండ, చీడిగుమ్మల, ఏఎల్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పోలియో చుక్కల పంపిణీ ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి, ఆశ అనుబంధ సిబ్బంది ద్వారా పిల్లలను కేంద్రాలకు రప్పించి చుక్కలు ఇప్పించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా 98 శాతం పూర్తికాగా మిగిలిన పిల్లలకు ఇంటింటికి తిరిగి పూర్తి చేస్తామని డాక్టర్లు తెలిపారు. సిబ్బంది పూర్తి స్థాయిలో ఆదివారం ఉదయం నుంచే పోలియో చుక్కల పంపిణీ కేంద్రాల్లో సిద్ధంగా ఉండి పంపిణీ విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అడిగర్ల అప్పల నాయుడు, బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావు, సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా ఏఎల్ పురంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

గొలుగొండ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఏఎల్ పురం మేజర్ పంచాయతీలో మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ నిర్వహిం చారు. గ్రామ వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు చిటికెల వివేకానంద నాయుడు వృద్ధులకు దుప్పట్లు పంచే సేవా కార్యక్రమా న్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జిల్లా వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత హాజరై కేక్ కట్ చేసి వృద్ధులకు వివేకానంద నాయుడుతో పాటు కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు విభాగ కార్యదర్శి కన్నూరు రాజబాబు, బి సి విభాగ ప్రధాన కార్యదర్శి గొంప చినబాబ, గ్రామ వైయస్సార్సీపి కమిటీ కార్యదర్శులు సింగిడి రామారావు, కొరుప్రోలు రమణ వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### (పిజిఆర్ఎస్) అర్జీలను మీ కోసం వెబ్‌సైట్‌లో కూడ నమోదు చేయవచ్చు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి (కలెక్టరేట్), డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పిజిఆర్ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పిజిఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి.జి.ఆర్.ఎస్‌లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్‌కు హాజరు కాని అర్జీదారులు.. Meekosam.ap.gov (మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



## ఎస్పీ తుహిన్ సిన్హాని అభినందించిన ఎంపీ "సీఎం రమేష్"

(నక్కపల్లి ,ప్రభాతవార్త )



## విజయవంతంగా పల్స్ పోలియో!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని గొడిచర్ల పెనుగొల్లు పీహెచ్సీల ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం మండలంలోని విజయవంతంగా జరిగింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో ఆయా వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల వద్ద జీరో నుంచి ఐదు సంవత్సరాలు గలిగిన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఉదయం 6 గంటల నుంచి కలిసి పోలియో కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ప్రారంభించారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని నక్కపల్లిలో పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు వేసిన పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఆయనతో పాటు పల్స్ పోలియో కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దేవవరపు లోవరాజు, స్కూల్ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్‌తో పాటు పెద్ద తీనార్ల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావుతోపాటు ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు కాళ్ల శ్రీనివాస్, సాదిరెడ్డి శ్రీనివాసరావు, గొర్ల గోవిందు, గంట తిరుపతిరావు, కొల్నాటి బుజ్జి ,పార్వతి, వేంపాడు ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న "వీసం"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ప్రతిష్టాత్మంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన కేంద్రంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఆయనతోపాటు నూకలమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ పల్స్ పోల్ చుక్కలు వేశారు. వైద్య సిబ్బంది ఉపమాక శ్రీనివాసరావుతో పాటు పలువురు ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొనగా ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, అల్లాడ వీరలక్షి ౖ, కొండబాబు, దేవరపు సత్తయ్య, ముద్ద శ్రీను తదితరులు ఉన్నారు.



## ఘనంగా ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.. పేదలకు దుప్పట్లు పంపిణీ

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం నరసింహమూర్తి వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేకులు కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం నరసింహమూర్తి వందమంది వృద్ధులకు దుప్పట్ల పార్టీ శ్రేణుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 108, ఆరోగ్యశ్రీ అనేక సేవా, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి పేద,బడుగు,బలహీన వర్గాలకు విద్యా, వైద్యం చేరవేశారని ఆయన అన్నారు. తన అడుగులో భాగంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా విద్య ,వైద్యానికి సచివాలయం ఉద్యోగులు ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి పేద ప్రజలకు గడప వద్దకే వాలంటీర్ల ద్వారా పాలన అందించారాని ఆయన కొనియాడారు. అటువంటి సంక్షేమ సారథి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు యువత అందరూ కూడా మన మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిని ఆదర్శం తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచిలి తాతబాబు, లోడగల చంద్రరావు, గొర్ల బాబురావు, గొర్ల నరసింహమూర్తి, ఎరుపల్లి ముసలయ్య, నగేష్, గొర్ల నాగప్పలరాజు లతోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 2029 మన లక్ష్యం.. ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..!




(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్రంలో 2029 సంవత్సరంలో ముఖ్య మంత్రిగా రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చూడాలని ఆశతో ఎదురుచూస్తున్నారని వారి ఎదురు చూపులకు మనం న్యాయం చేయాలంటే ప్రతి కార్యకర్త ఇప్పటినుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ముందుగా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన అనంతరం పుట్టినరోజు కేకులు కట్ చేసి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు గుండెల్లో చెరగని ముద్ర తండ్రి రాజశేఖర్ రెడ్డి నిర్మించుకుంటే కుమారుడు జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి నా కొడుకు నాకోసం ఆలోచిస్తాడు అనేలాగా ప్రతి ఒక్కరిని సంతోషపరిచారని, అందుకే గ్రామీణ ప్రాంతాలు ఈనాడు జగన్మోహన్ రెడ్డి రాక కోసం ఎదురుచూస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్పిటిసి గోసల కాసులమ్మ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సూరకాసుల గోవిందు, పొడగట్ల పాపారావు, గొర్ల గోవిందు, కొల్లాటి బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు, వంకా కృష్ణ, గంటా తిరుపతిరావు ,భార్గవ్, సాది రెడ్డి శ్రీను, ఏల్లేటి సత్యనారాయణ, దేవవరపు సత్తయ్య, పిక్కి పైడితల్లి, గొడుగుల బంగార్రాజు, ముద్దా శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ వీసం రాజు, నవర నూకరాజు శర్మ, సకుర రమణ, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, నాతోపాటు పలువురు ఉన్నారు.

## ఎస్.రాయవరంలో మండలంలో పల్స్ పోలియో కార్యక్రమంలు

ఎస్.రాయవరం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలో పల్స్ పోలియో కార్యక్రమంలు విజయవంతం చేసారు. ఆదివారం ఎస్.రాయవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, మాజీ మండల వైస్ ఎం.పీ.పీ కొణతాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్స్ ఆశావర్క్ వైద్య శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షి ౦చారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

ఎస్.రాయవరం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలో అడ్డురోడ్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు, మండల పార్టీ అధ్యక్షుడు మధువర్మ హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు వైయస్. జగన్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అనేక రంగాల్లో ముందుకు సాగిందని, ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా ఆయనకు విశేష ఆదరణ ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహంగా, పార్టీ శ్రేణుల ఐక్యతను చాటేలా కొనసాగింది.



## తిరుప్పావై

### 7వ పాశురము



కీశుకీశెన్దెంగుమ్ ఆనై చ్చాత్తన్, కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో పేయెప్పెణ్ణే
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్ప క్కైపేర్తు,
వాశనఱుంగుళల్ ఆయిచ్చియర్, మత్తినాల్
ఓశైప్పడుత్తత్తయిరరవమ్ కేట్టిలైయో !
నాయగప్పెణ్ పిళ్లాయ్ ! నారాయణన్ మూర్తి,
కేశవన్నైపాడవుమ్ నీకేట్టే కిడత్తియో
తేశముడైయాయ్! తిఱవేలో రెమ్బావాయ్

పగలు గూట్లో ఉండబోమని తెలిసిన భరద్వాజ పక్షులు కీచుకీచుమని ఒకదానితోనొకటి మాటలాడుచున్న ధ్వని వినవస్తున్నది. గోపికలు పెరుగు చిలుకుతున్నప్పుడు వాని చేతి గాజులు మరియు ఆభరణముల చప్పుడు విని పిస్తూ మరియు పూలతోనున్న కొప్పుముడి విడివడుటచే సువాసన అంతటా వ్యాపించుచున్నది. కేశియను రాక్షసుని చంపిన సర్వ పదార్థములయందు లోపల మరియు వెలు పల వ్యాపించియున్న కృష్ణరూపమున అవతరించిన ఆ సర్వేశ్వరుని కీర్తించుచున్న ధ్వని వినవస్తున్నది. లోపలనున్న గోపికను పిచ్చిపిల్లాయని, నాయకు రాలాయని బ్రహ్మతేజస్సు కలదానా అని పొగడుతు తెల్లవా రిందని తెలుపుతూ తలుపుతీసి తమతో కలవమని వెలుపల నున్న గోపికలు మేల్కొలుపుతున్నారు. ఫలం :"తేజస్సు, వర్చస్సు కలుగుతుంది"

## కేలరీలు తక్కువైతే బరువు తక్కువే!

కొందరు చూసిన వాళ్లంతా ఇళ్ల వేశామేట్ అంటున్నారీ మధ్య చాలా ఇబ్బందిగా ఉంటుంది. తక్కువ తింటున్నా, బరువెలా పెరుగుతున్నానో తెలియక, ఏం తినాలో కూడా అర్థం కావడంలేదు అంటారు. అలాగని తినడం మానొద్దు అంటున్నారు నిపుణులు. శరీరానికి శక్తితోపాటు కడుపునిండిన భావన ఇచ్చేలా కెలోరీలు తక్కువగా ఉన్న. బరువు సమస్య లేని ఆహారాలను ఎంచుకోమని సూచిస్తున్నారు.



రోజూవారీ ఆహారంలో బూడిదగుమ్మడి, కీరదోస, దోస, బీరకాయ, ముల్లంగివంటి కూరగాయ లుంటే తక్కువ కెలోరీలు అందుతాయి. వీటిలో పీచు, నీటిశాతం ఎక్కువ అలాగే టొమాటో, రెడ్‌ప్పిక్కమ్ వంటి సిట్రస్ జాతికి చెందినవి కూడా తక్కువ క్యాలరీలనే ఇస్తాయి. బరువు పెరగకుండానూ వేస్తాయి. కెలోరీలెక్కువ లేకుండా తేలికగా జీర్ణ మయ్యే ఆకు కూరల్లో ఐరన్, ఎ, సి, బిక్ విట మిన్లు, మాంగ నీస్ వంటివి కూడా ఉంటాయి. పుట్ట గొడుగు ల్లోనూ తక్కువ క్యాలరీ లతోపాటు విటమిన్ డి.సెలీనియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండి శరీరాన్ని శక్తిమంతం గానూ చేస్తాయి.

**వీటివల్ల బరువు సమస్యా...** రాదు. అలాగే ఏదైనా స్నాక్స్ తినాలనిపించిన ప్పుడు కప్పు పాప్కార్న్ లేదా మొలకలొచ్చిన విత్తనాలు తింటే చాలు, తక్కువ క్యాలరీలు అందుతాయి. కడుపు నిండుతుంది. పామార్న్లోని పీచు జీర్ణవ్యవస్థను మెరుగ్గా జరిగేలా చేస్తుంది. కాఫీ, శీతలపానీయాలంటూ కాకుండా సాయంకాలం తాగే వేడివేడి సూప్స్ కూడా మంచి ప్రయోజనాలిస్తాయి. సూప్లోవేసే కూర గాయల నుంచి పోషకాలు, మిరియాలపొడిలోని సి బి విటమిన్లు శరీరానికి శక్తినిస్తాయి. డీహైడ్రేషన్కు గురికాకుండా పరిరక్షి స్తాయి..

**డైటింగంటే....** బరువు తగ్గడానికి ప్రత్యేకంగా డైటింగ్ చేయనవసరం లేకుండా ఆహారంలోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలు, యాపిల్, లిచీ, బొప్పాయి, జామ, స్ట్రాబెర్రీ, చెర్రీ, పుచ్చకాయ వంటి పండ్లను తినాలి. ఆయా సీజన్లలో వచ్చే పండ్లను ఎంచుకుంటే మంచిది. పీచు, అధికశాతం నీటితోపాటు విటమిన్లు, ఖనిజలవణాలు మెండుగా, కెలోరీలు తక్కువగా ఉండేవాటికి ప్రాధాన్యమిస్తే ఆరోగ్యానికి ఆరోగ్యం, అందానికి అందం సొంతమవుతాయి. అధికబరువు సమస్యకు దూరంకావొచ్చు.

## వెనకబడిన విద్యార్థులకు పాఠాలు చెబుతూ..

**అమ్మాయి ఎక్కువ చదవకూడదు.. ఇది ఆ ఊర్లో ఉండే కఠిన నియమం. అలాంటి గ్రామంలో పుట్టిన ఓ చిన్నారి పుస్తకాలపై ప్రేమ పెంచుకుంది. ఎన్నో ఆంక్షల మధ్య కష్టపడి చదివి టీచర్ అయ్యింది. పేద, వెనకబడిన విద్యార్థులకు పాఠాలు చెబుతూ సమాజంలో మార్పు తీసుకువస్తోంది దర్శనా చౌదరి.**



హరియాణలోని ఫతేహాబాద్ జిల్లాలోని బుధ కలాన్ గ్రామంలో పుట్టి పెరిగారు. దర్శన. ముగ్గురు అక్కచెల్లెళ్లలో పెద్దమ్మాయి అమ్మానాన్నలు వ్యవసాయం చేస్తారు. 'మా ఊర్లో అమ్మాయి ఎక్కువ చదువుకుంటే పెళ్లికి అబ్బాయి దొరకడం కష్టం అనేవారు. అందుకే నన్నూ పది, పన్నెండు తరగతుల వరకూ చదివించి ఆపేశారు. అదీగాక పై చదువులు చదవా లంటే పద్దెనిమిది కిలో మీటర్లు నడిచి వెళ్లాలి. ఒంటరిగా అంత దూరం పంపడం ఇష్టం లేని అమ్మానాన్న లు నన్ను చదువు మాన్పించేశారు. కానీ, నేను ప్రైవేట్‌గా చదవాలనుకున్నా. ఎలాంటి శిక్షణా లేకుండానే డిగ్రీ బిఇడి పూర్తిచేశా. దీనికి చాలా కష్టపడ్డా' అంటారీమె.

**ముందు ఊరిని మార్చాలని...** వివాహం తర్వాత ప్రైవేట్ స్కూల్లో పనిచేసే దాన్ని కానీ, నాకు గ్రామాల్లోని విద్యార్థులకి పాఠాలు చెప్పాలనిపించేది. ప్రభుత్వ టీచర్‌గా ఉద్యోగం సాధించా. రాజస్థాన్‌లోని ధౌల్‌పూర్ జిల్లాలోని కట్రైల్‌పురాలో పోస్టింగ్. అదొక మారుమూల గ్రామం. దారంతా బురద. చాలా దూరం నడిచాక చివరికి ఓ చిన్న భవనం కనిపించింది. అదే బడి. అందులో ఉన్నది కేవలం 17 మంది విద్యార్థులే వాళ్లు కూడా మధ్యాహ్న భోజనం తినడానికి వస్తారని తెలిసి ఆశ్చర్య పోయా. అప్పుడే స్కూల్ కంటే ముందు ఊరుని మార్చాలనుకున్నా. ఇందుకు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి.. చదువు ప్రాముఖ్యతను అర్థమయ్యేలా చెప్పాను. కొంతమంది వింటే మరి కొందరు సోదిగా భావించేవారు అసలు సమస్య ఏంటంటే.. స్కూల్లో చాలామంది విద్యార్థులకి కనీసం అక్షరాలు కూడా రావు. ఇందుకు టైమ్ టేబుల్ వేసుకుని వెళ్లి పాఠాలు చెప్పే దాన్ని క్రమంగా వారు స్కూల్ మీద ఇష్టాన్నిపెంచుకునేలా చేయగలిగా.



**సెలిఫోన్ కాంతిలోనే పాఠాలు..** విద్యార్థులు చదువుకునేందుకు సుముఖంగా ఉన్నా.. బడిలో సమస్యలు తప్పలేదు. ముఖ్యంగా గ్రామంలో విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో ట్రాన్స్ ఫార్మర్లు తొలగించారు. దాంతో చెట్ల కిందే పిల్లల చదువు సాగేది. వర్షం పడిందంటే అందరినీ ఒకే గదిలో ఉంచి పాఠాలు చెప్పాల్సి వచ్చేది. మొబైల్‌ఫోన్ లైట్ వెలుగులోనే పిల్లలు చదువుకునేవారు. అయినా సరే, ఆ ఇబ్బందులను పట్టించుకోకుండా నేర్చుకోవడం పైనే వారు శ్రద్ధ పెట్టారు' అని చెబుతారు దర్శన. స్కూలుకి రాకపోతే.. మొదట్లో తల్లిదండ్రులు ఆడపిల్లల్ని పాఠశాలకు పంపేందుకు నిరాకరించారు. వాళ్లని ఒప్పించడం చాలా కష్టమైంది. అందుకే, విద్య కన్నా వారి రక్షణపైనే దృష్టి పెట్టా. ఎందుకంటే పిల్లల తల్లిదండ్రులకు ముందు మాపై నమ్మకం ఏర్పడితేనే.. విద్యార్థినుల భవిష్యత్తుకు అడుగులు పడతాయని అర్థమైంది. పాఠాలు చెప్పడంతోనే నా పని అయిపోయిందని ఎప్పుడూ అనుకోలేదు. వాళ్లు స్కూల్‌కి రాకపోతే ఇంటికి ఫోన్ చేసి అడిగేదాన్ని. ఈ ప్రయత్నాలతో 17 మంది మాత్రమే ఉండే విద్యార్థుల సంఖ్య ఇప్పుడు 122కి చేరింది. ఇందులో బాలికలే ఎక్కువ. చదువే తెలియని గ్రామం నుంచి ఇప్పుడెందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు వచ్చినా చదువుని వదిలేయకూడదు. అప్పుడే జీవితంలో తమంతట తాము నిర్ణయాలు తీసుకోగలుగుతారు' అంటారు దర్శన.

## రంగవల్లి



ఎం. ధనలక్ష్మి
నెల్లూరు



16 చుక్కలు, 4 వరుసలు
4 వరకు సరిచుక్కలు



**ముగ్గులకు ఆహ్వానం** మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com
**కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు**

## మొటిమల్ని తగ్గించే జామాకు..



పర్యా వరణ కాలుష్యం, మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ముఖంపై గీతలు, నల్లమచ్చలు ఏర్పడుతున్నాయి. వీటిని దూరం చేయడంలో జామాకు బాగా పనిచేస్తుంది. జామాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమల్ని తగ్గించడంలో సాయపడతాయి. ఇందుకు గుప్పెడు జామాకుల్ని తీసుకుని మిక్సీ పట్టుకోవాలి. రసం తీసి దానికి రెండు చెంచాల ఆవుపాలు కలిపి ముఖానికి పట్టించాలి. ఇది సెబమ్ ఉత్పత్తినే కాదు, మొటిమలతో వచ్చే వాపునీ తగ్గిస్తుంది. గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చున్న వారిలో నీలికాంతి వల్ల ముఖంపై పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. నల్లగా మారుతుంది. ఆ నలుపు తగ్గాలంటే నాలుగు జామాకుల్ని ఒక గిన్నెనీటిలో వేసి మరిగించాలి. ఆ నీటితో ముఖాన్ని కడిగితే సరి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది.

## క్రంచీ కుల్‌కుల్స్



**కావలసినవి:**
మైదాపిండి రెండు కప్పులు, ఉప్మారవ్వ అర కప్పు, పంచదార పొడి కప్పున్నర, కొబ్బరి పాలు కప్పున్నర, ఉప్పు పావు చెంచా, నెయ్యి పావు కప్పు, నూనె వేయించేందుకు సరిపడా

**తయారీ:** ఒక పాత్రలో మైదాపిండి, రవ్వ, కరిగిన నెయ్యి, పంచదార పొడి, కొబ్బరి పాలు, ఉప్పు వేసి కలపాలి. మెత్తగా అయ్యేదాకా మళ్లీ మళ్లీ కలిపి, శుభ్రమైన తడి వస్త్రం చుట్టి, అరగంట సేపు పక్కనుంచాలి. ఈ పిండిని చిన్నచిన్న ఉండలుగా చేసుకోవాలి. ఒక్కో బాల్ని కుల్కుల్ రోలర్ మీద దొర్లించి, వెడల్పుగా అయ్యాక.. రెండు అంచులనూ మెల్లగా కలిపేసి ట్రేలో వేయాలి. రోలర్ లేదంటే ఫోర్క్, లేదా కొత్త దువ్వెన సాయంతో చేయొచ్చు. అన్నీ అయ్యాక కడాయిలో నూనె కాగనిచ్చి, బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే సరిపోతుంది. రుచికరమైన కరకర లాడే కుల్కుల్స్ రెడీ: ఇవి చల్లారాక.. గాలి చొరబడని డబ్బాలో ఉంచితే రెండు వారాలు నిలవుతాయి.



## ఈటివి విన్‌లో 'నవాబుపేట దేవర' స్ట్రీమింగ్



దర్శకుడు మురళీకృష్ణ తుమ్మ. 'పొద్దుటూరు దసరా' డాక్యుమెంటరీ ఈటీవీవిన్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. తాజాగా డైరెక్టర్ మురళీకృష్ణ తుమ్మ 'నవాబుపేట దేవర' డాక్యుమెంటరీని రూపొందించారు. ఈ డాక్యుమెంటరీని బిందు ప్రియ, పూజ కృష్ణ తుమ్మ, కోప్రొడ్యూసర్ కే. ఓబులమ్మ నిర్మించారు. హైదరాబాద్‌లో నవాబుపేట దేవర డాక్యుమెంటరీ ప్రీమియర్ షో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నటుడు మహేశ్ విట్టా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాక్టర్ మహేశ్ విట్టా మాట్లాడుతూ, మా రాయల సీమలో దేవర పండుగను ఇలాగే జరుపుతారు. డైరెక్టర్ మురళీ గతంలో పొద్దుటూరు దసరా అనే డాక్యుమెంటరీ చేశాడు. ఇప్పుడు నవాబుపేట దేవర డాక్యు మెంటరీ రూపొందించాడు. ప్రొడ్యూసర్ శివప్రసాద్ మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి దేవరపండుగ జరిపే విధానం చూసేవాడిని. ఈనేపథ్యంతో డాక్యు మెంటరీ చేస్తే బాగుంటుందిఅనిపించింది. డైరెక్టర్ మురళీని అప్రోచ్ అయ్యాను. ఆయనకు గతంలో పొద్దుటూరు దసరా డాక్యుమెంటరీ చేసిన అనుభవం ఉంది. నవాబుపేట దేవర డాక్యుమెంటరీ ఇంత బాగా రావడానికి టీమ్ మెంబర్స్ అందరు చేసిన కృషి కారణం. డైరెక్టర్ మురళీకృష్ణ తుమ్మ మాట్లాడుతూ, మానవాబుపేట దేవర డాక్యుమెంటరీ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాం.

## జనవరి 13న రవితేజ చిత్రం



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిర్థుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో ఈ సంక్రాంతికి అద్భుతమైన వినోదాన్ని అందించ దానికి సిద్ధంగా ఉన్నారు. ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై మ్యాసీవ్ బజ్‌ను సృష్టించాయి. జనవరి 13న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రెస్ మీట్ లో డైరెక్టర్ కిషోర్ తిరుమల మాట్లాడుతూ, మీడియా మిత్రులందరికీ నమస్కారం. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సంక్రాంతికి మీ అందరి ముందుకు రాబోతోంది. ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ, జనవరి 13న ఈ సినిమా రిలీజ్ అవుతుంది. ఫుల్‌ఎంటర్టైన్మెంట్‌తో ఉంటుంది. ఈ సినిమా టైటిల్ చాలా కొత్తగా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. కిషోర్‌తిరుమల సెన్సిబుల్ డైరెక్టర్. ఆయన డైరెక్షన్లో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో నా క్యారెక్టర్ పేరు బాలామణి. ఇందులో ఒక కొత్త డింపుల్‌ని చూస్తారు. ఇది భోగి రోజున రిలీజ్ అవుతుంది. ఇది నా ఫస్ట్ సంక్రాంతి సినిమా చాలా స్పెషల్. హీరోయిన్ ఆషికా రంగనాథ్ మాట్లాడుతూ, ఈ టైటిల్ ఒక క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. ఇది ఎంటర్టైనింగ్ ఫన్ ఫ్యామిలీ ఫిలిం. మోడరన్ రిలేషన్ షిప్ గురించి చాలా హ్యూమరస్ సెన్సిబుల్‌గా చెబుతున్నాం. ఇందులో మానస శెట్టి పాత్రలో కనిపిస్తాను. చాలా మోడరన్ కాన్ఫిడెంట్ బోల్డ్ క్యారెక్టర్. అందరికీ నచ్చు తుంది. తేజ చాలా ఫన్ అండ్ ఎంటర్టైనింగ్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇందులో చాలాకొత్త డిఫరెంట్ రవితేజ కనిపిస్తారు. చాలా అద్భుతమైన టీంతో భారీగా తీసిన సినిమా ఇది. ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది.

## 'శంబాలా' సినిమా చాలా డిఫరెంట్..



**నిర్మాతలు**
**రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి**

'శంబాలా' నిర్మాతలువెర్సటైల్ యాక్టర్ ఆది సాయికుమార్ హీరోగాషైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన చిత్రం శంబాల. డిఫరెంట్ హారర్ ఎంటర్ టైనర్‌గా రూపొందిన ఈ మూవీకి యగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. శ్రీ చరణ్ పాకాల సంగీతాన్ని అందించారు. ఇప్పటికే శంబాలా నుంచి వచ్చిన టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేసి హైప్ క్రియేట్ చేశాయి. డిసెంబర్ 25న భారీఎత్తున రిలీజ్ చేయబోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాతలు రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి మీడియాతో ముచ్చటించి చిత్ర విశేషాలు చెప్పారు.

**ఈ సినిమా స్క్రిప్ట్ వినగానే మీకు నచ్చింది ఏంటి?**
స్క్రిప్ట్ కన్నా ముందు స్టోరీ. కథ బాగానచ్చడంతో డివోషనల్, హారర్ ఎలిమెంట్స్ కనెక్ట్ కావడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి రంగంలోకి దిగాము.

**బడ్జెట్ పరంగా ఎలా ముందుకెళ్లారు?**
ఈరేంజ్‌గాజనాల్లోకి పోతుందని అనుకోలేదు. మొదట కొంచెం బడ్జెట్ తక్కువగా ఉన్నప్పటికీ ఆ తర్వాత బడ్జెట్‌పెంచి హైక్వాలిటీతోఈ సినిమా ఫినిష్ చేశాము.

**ఇప్పటివరకు ఎంతవరకు సేఫ్ జోన్ లోకి వచ్చారు?**
ఇప్పటికేజరిగిన బిజినెస్‌తోసేఫ్ జోన్‌లోకి వచ్చాము. శాటిలైట్, ఓటీటీ రైట్స్ ద్వారా 80 శాతం రికవరీ వచ్చేసింది. ఇంకో 20 శాతం రికవరీ బ్యాలెన్స్ అంతే. థియేట్రికల్‌రన్‌తోలాభాల్లోకివస్తామని నమ్ముతున్నాం.

**శ్రీచరణ్ పాకాల సంగీతం గురించి ఏమంటారు?**
శ్రీచరణ్‌పాకాల సంగీతం మా సినిమాకు పెద్ద అసెట్. విజువల్‌తో పాటు మ్యూజిక్ బాగా వచ్చింది.

**శంబాలా టైటిల్ పెట్టడానికి రీజన్?**
కల్కిలో వచ్చిన తరువాత శంబాలా అనేది అందరికీ తెలిసింది.

## మెలోడియస్ మ్యూజిక్ విడియో 'అప్నీ హద్‌సే'



మహమ్మద్ నజీర్, రిఫత్ రజూర్‌జంటగా నటించిన మెలోడియస్ మ్యూజిక్ వీడియో 'అప్నీ హద్ సే' హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో సినీ ప్రముఖుల మధ్యఘనంగా విడుదలైంది. ఈ వేడుకకు జుబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై, సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువ ప్రతిభను ప్రోత్సహించ డం సంతోషంగా ఉందని, సౌత్‌లో హిందీ సినిమా చేయటం చాలా మంచి పరిణామం ఈ సినిమా వీడియో సాంగ్ మంచి విజయం సాధించాలని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మ్యూజిక్ వీడియోలో మహమ్మద్ నజీర్ హీరోగా నటించగా, రిఫత్ రజూర్ హీరోయిన్‌గా మెరిశారు.

వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సాంగ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గానం: బాలీవుడ్ ప్రముఖ గాయకుడు, 'ప్రియతమా' వంటి సూపర్ హిట్ సాంగ్స్ పాడిన అభయ్ జోధ్‌పుర్కర్ తన గాత్రంతో ఈ పాటను మరోస్థాయికి తీసుకెళ్లారు. హీరో మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ, "మా 'అప్నీ హద్ సే'సాంగ్ లాంచ్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి అతిథులకు ధన్యవాదాలు.

అభయ్ జోధ్‌పుర్కర్ వంటి గొప్ప సింగర్ మా పాట పాడటం మాకు గర్వకారణం. ప్రేక్షకులకు ఈ పాట కచ్చితంగా నచ్చుతుందని నమ్ముతున్నాను అని తెలిపారు.

## యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా 'పతంగ్'

ప్రతిష్ఠాత్మక సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో రూపొందుతున్న చిత్రం 'పతంగ్' పతంగుల పోటీతో రాబోతున్న ఈ యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్, రిషన్ సినిమాస్, మాన్‌సూన్ టేల్స్ సంస్థలు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా ఈ చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మకా, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. పాపులర్ దర్శకుడు నటుడు గౌతమ్ వాసుదేవ మీనన్, ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌కు అనూహ్యమైన స్పందన వస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిత్రమేకర్స్ ట్రైలర్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ప్రణవ్ కౌశిక్ మాట్లాడుతూ, ఈ సినిమా నాతో పాటు మా అందరికి చాలా టఫ్ అండ్ ఎమోషనల్ జర్నీ. సినిమా అంటే లవ్‌తో సినీ పరిశ్రమలో వచ్చాను. ఈ జర్నీలోఅన్ని ఫేస్ చేశాం. డిసెంబరు 25ప విడుదలైన అన్ని సినిమాలు ఆడాలి. సినిమా గెలవాలి అన్నారు.



పతంగ్ రోలర్ కోస్టర్‌లా మా సినిమా నిర్మాణం కూడా జరిగిందని, పతంగ్ జర్నీ గ్రేట్ జర్నీ అని నిర్మాత విజయ్‌శేఖర్ అన్నే తెలిపారు. సురేష్ కొత్తింటి మాట్లాడుతూ, డీలే అయినా ఓ మంచి క్వాలిటీ సినిమా తీశామనే నమ్మకం ఉంది. నిర్మాత రమ్య మాట్లాడుతూ, సినిమా చూసిన అందరూ సినిమా గురించి ఎంతో ప్రశంసిస్తున్నారు.

తప్పకుండా సినిమా అందరికి నచ్చుతుందని నమ్మకం ఉంది అన్నారు.

మా సినిమా ఈ సంవత్సరం విడుదలై విజయం సాధించిన మంచి చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుందనే విశ్వాసం వుంది అన్నారు.

## 'ఛాంపియన్' 25న విడుదల



**హీరో రోషన్**

స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శ కత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రోషన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈవెంట్లో రామ్‌చరణ్ మిమ్మల్ని చాలా ప్రశంసించారు కదా.. ఎలా అనిపించింది?**
చాలా ఆనందంగా ఉంది. చరణ్ అన్ననాకు చిన్నప్పటి నుంచి తెలుసు. నాగురించి మా సినిమా గురించిటీం గురించి ఆయన చాలాబాగా మాట్లాడారు. నిజంగా చాలా సంతోషంగా ఉంది.

**మీరు చేసే కొత్త సినిమాగురించి?**
త్వరలోనే అనౌన్స్మెంట్‌ఉంటుంది. ఈసారి ఎక్కువ గ్యాప్ లేకుండా కనీసం రెండు సంవత్సరాలకి మూడు సినిమాలు చేయాలని అనుకుంటున్నాను.

**ఆల్ ది బెస్ట్..** థాంక్ యూ.

## చిన్నారులంతా పల్స్ పోలియో చుక్కలు వేసుకోవాలి - చింతల రామ కృష్ణ



రామభద్రపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులంతా పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేసుకోవాలని తెదెపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు రామభద్రపురం మేజర్ పంచాయతీలో అంగన్వాడీ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను ఆయన చేతుల మీదుగా వేశారు ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో చుక్కలు వేసుకుంటే వికలాంగత్వం ఇక ఉండదని ఆయన అన్నారు ప్రతి ఏడాది చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రామభద్రపురం పిహెచ్సి డాక్టర్ దిలీప్ కుమార్ అంగనవాడి కార్యకర్త పూడి చిన్నమ్మలు గ్రామ పెద్దలు చింతల చెన్నమ్మ తల్లి మజ్జి రమేష్ కానీ మెరక వెంకటే కంది మేరక నాగేశ్వరరావు పాల్గొన్నారు

## పోలియో భూతాన్ని అంతమొందించాలి.. దేశం పార్టీ అధ్యక్షులు రౌతు..

చీపురుపల్లి డిసెంబర్ 21 ప్రభాత వార్త



పోలియో భూతాన్ని అందరం కలిసి ఐక్యంగా అంతముం దించి భావితరాలని రక్షించుకోవాలని చీపురుపల్లి తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు అన్నారు. ఆదివారంపల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కాలనీలోని పల్స్ పోలియో కేంద్రం వద్ద పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో కారణంగా అంగవైకల్యం ఏర్పడితే పిల్లల జీవితాలు నాశనం అవుతాయని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలకు అవసరమైన పోలియో చుక్కలను వేయించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు బి రాము, వై , ఆశా వర్కర్ ఎం విజయ, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు నారాయణరావు, వెంపటాపు లక్ష్మణ్ నాయుడు, శంకర్రావు పిన్నిటి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వై ఎస్ జగన్ జన్మదిన వేడుకలు



లక్కవరపుకోట డిసెంబర్ 21 ప్రభాత వార్త)

మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఎల్ కోట మండల ఎంపీపీ జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు అయినా గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎల్ కోట మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర వసతి గృహంలో కేక్ కట్ చేసి పిల్లలకు పళ్ళు చాక్లెట్ తో పాటు వారు చలికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఉపయోగ పడే 40 దుప్పట్లను పిల్లలకు ఎంపీపీ తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అంద జేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యా బోధన మార్పులు తీసుకొచ్చారని చదువు ఉంటే సంస్కారం ఉంటుందని తద్వారా మనిషి అభివృద్ధి సాధించగలుగుతాడనే నమ్మకంతో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు అందరూ బాగా చదివి వృద్ధుల్లోకి రావాలని కోరుకున్న ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అందుకే పిల్లల సమక్షంలో ఆయన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగిందని ఎంపీపీ తెలిపారు పేదల పెన్నిధిగా కొలవబడ్డ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎంగా రావాలని కోరుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశారు జగనన్నా అని ముద్దుగా విద్యార్థులందరూ పిలుస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు ఎంపీటీసీలు ఎడ్ల కిషోర్ కుమార్ స్వామి నాయుడు గణేష్ జగ్గనదొర తదితరులు అలాగే కృష్ణమ్మ దొర కొట్యాడ శ్రీనివాసు కోళ్ల శ్రీను ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పోలియో నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి..ఎమ్మెల్సీ రఘురాజు..

శృంగవరపుకోట,డిసెంబర్21,ప్రభాతవార్త..



పోలియో నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.ఆదివారం మండలం లోని బొడ్డవరలో రామాలయం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పలువురు పిల్లలకు ఎమ్మెల్సీ పోలియో చుక్కలు వేశారు.మండలంలోని కొట్టాం పిహెచ్ సీ పరిధిలో మొత్తం 35పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు.కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి గిరిజన పంచాయతీలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పిహెచ్ సీ అధికారులు, సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో ప్రతి బిడ్డ ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం



కురుపాం, డిసెంబర్ 21ప్రభాతవార్త

పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి బిడ్డకఆరోగ్యం నకు కీలకం అని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఉన్నారు. ఆదివారం కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీ పురం మండల కేంద్రంలోని గ్రంథాలయం వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. . అనంతరం మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి బిడ్డ ఆరోగ్యానికి ఎంతో కీలకమని, పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డి.ఎం.హెచ్.డి.ఓ కెవిఎస్ పద్మావతి, ఎంపీడీవో ఐ వి లక్ష్మి, వైద్యులు బుద్దేశ్వరరావు, అభిలాష్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొత్స

### ఒక్కొక్క కుటుంబానికి 50,వేలు ఆర్థికసాయం.అందజేత

దత్తిరాజేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త



గత కొద్దిరోజుల క్రితం తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం సమీపంలో రోడ్డు ప్రమాదంలో కే కొత్తవలస గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు మరణించన వారి కుటుంబ సభ్యులను వైయస్సార్ పార్టీ నాయకులు గజపతినగరం మాజీ శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య బాధిత కుటుంబాలను ఆదివారం పరామర్శించి ఒక్కొక్కకుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు మరణించిన బాధిత కుటుంబ సభ్యులుతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు చదువుకున్న పిల్లలకు వైసీపీ ప్రభుత్వం వస్తే ఆదుకుంటానని భరోసా కల్పించారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు గేదెల సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు వైసిపి సీనియర్ నాయకులు మంత్రి అప్పలనాయుడు వైసీపీ నాయకులు రెడ్డి సింహాచలం మహాదేవ్ ఫణీంద్ర మజ్జి అప్పలనాయుడు దత్తి చిరంజీవి రంభ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వైద్యాధికారి సతీష్



దత్తిరాజేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

దత్తిరాజేరు నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేసుకుంటే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రాథమిక వైద్యులు డాక్టర్ సతీష్అన్నారు దత్తి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కలను ఆదివారం వేశారు మండలంలో అన్ని గ్రామాల్లో ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను వేశారన్నారు కే కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2076 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసుకున్నారని డాక్టర్ రఘు తెలిపారు దత్తిరాజేరు ఆరోగ్య కేంద్రం పరిధిలో 3262 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసుకున్నారని డాక్టర్ సతీష్ అన్నారు 22 23 తేదీల్లో ఇంటింటికి సర్వే చేస్తారని తెలిపారు. వైద్య సిబ్బంది అంగన్వాడి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

కురుపాం,డిసెంబర్ 21ప్రభాతవార్త.



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా కురుపాం నియోజకవర్గంలో నిర్వహిం చారు. ఆదివారం పార్వతిపురం మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీ వాణి చిన మేరంగి క్యాంప్ ఆఫీసులో కేక్ కట్ చేసి పేదలకు చీరలు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే కురుపాం లో ఎంపీపీ శెట్టి పద్మావతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగారావాడ కూడలి వద్ద గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్ జిల్లా ప్రతినిధి నాగేశ్వరరావు జడ్పీటీసీ సుజాత జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు జిలానీ, సర్పంచ్ గార సుజాత పార్టీ మండల కన్వీనర్ గౌరీ శంకర్రావు, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, నాయకులు పాల్గొన్నారు.

## బంగార్రాజును కలిసిన మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు

భోగాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



భోగాపురం మండలం కొండ్రాజుపాలెం గ్రామ మత్స్యకార సొసైటీకి నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ వాసుపల్లి బుడ్డయ్య, వైస్ ప్రెసిడెం ట్ వాసుపల్లి తిక్కోడు పోలిపల్లి స్వగృహంలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. బంగార్రాజు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మత్స్యకార సొసైటీ నాయకులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలను సద్వినియోగం చేసుకొని సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సర్పంచ్ చిన్నారావు , టీడీపీ నాయకులు బడే గురుమూర్తి , బడే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళలని గ్రూపు నుండి తప్పించారు.. పొదుపు సంఘం మహిళ ఆవేదన..



చీపురుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ పరిధిలోని జి అగ్రహారంనకు చెందిన ముత్యాలమ్మ మహిళా పొదుపు సంఘంలో 30 సంవత్సరాలు గా సభ్యురాలుగా ఉంటూ, సంఘంలో ఎటువంటి బకాయిలు లేకుండా నిత్యం పొదుపుని చెల్లిస్తూ రుణాన్ని చెల్లిస్తూ ఉన్నప్పటికీ ఎస్సీ (రెల్లి) కులానికి చెందిన మహిళను అంటూ కావాలనే గ్రూపు సభ్యులంతా ఏకమై తనను సంఘం నుండి తప్పించారంటూ సంఘానికి చెందిన దన్నాన అప్పల నరసమ్మ అనే మహిళ ఆదివారం నాడు చీపురుపల్లిలోని విలేకరుల వద్ద వాపోయింది. పొదుపు సంఘం ఆవిర్భావం నుండి సంఘ సభ్యురాలుగా కొనసాగుతున్న తనను కావాలనే కొంతమంది అగ్రకులస్తులు గ్రూప్ నుండి తప్పించి ఇటీవల సుమారు 20 లక్షల రూపాయల రుణాన్ని వాడుకున్నారని ఆమె వివరించారు. తనకు చిల్లంగి ఉందన్న నెపంతో సంఘంలో కొంతమంది మహిళలు అబద్ధపు ప్రచారాన్ని నిర్వహిస్తూ సంఘం నుండి తప్పించాలని ఆమె విలపించింది. ఈ సంఘటనపై చీపురుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని, అదేవిధంగా వెలుగు అధికారులకు కూడా ఫిర్యాదు చేశానని ఆమె వివరించారు. తనను కుల వివక్షతకు గురిచేసిన సభ్యుల పైన కులపరమైన కేసులు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. అంతేకాకుండా తనను సంఘం నుంచి తప్పించిన తరువాత సంఘం పేరుతో వాడుకున్న ఋణం నుండి తనకు రుణ మొత్తాన్ని ఇప్పించాలని, తాను దాచుకున్న పొదుపు డబ్బులు కూడా ఇప్పించాలని ఆమె కోరారు. మండల స్థాయిలో అధికారులు తనకు న్యాయం జరపకపోతే జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి న్యాయం కోరుతారని ఈ సందర్భంగా ఆమె వివరించారు.. ఈ సంఘటన పైన చీపురుపల్లి మండల సమైక్య ఏపీవో అప్పలనాయుడుని వివరణ కోరగా సంఘ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వివరణ ఇచ్చారు.

## బ్లాక్ స్థాయి క్రీడలు విజయవంతం

చీపురుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త



భారత ప్రభుత్వం క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మై భారత్ కార్యక్రమం లో భాగంగా నవ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు యు, హరి సారథ్యంలో ఆదివారం నాడు చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి.పోటీలలో భాగంగా షాట్ పుట్, రన్నింగ్, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, ఖో-ఖో తదితర క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంల భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ సహా ఇంచార్జి మన్నెపూరి శ్రీనివాసరావు,చీపురుపల్లి డివిజన్ రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు బి. వి. గోవింద రాజులు పాల్గొని జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. క్రీడల నిర్వహణ అనంతరం జిల్లా యువజన సర్వీసుల అధికారి ప్రేమ్ భరత్ కుమార్ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. రెడ్ క్రాస్ చైర్మన్ గోవిందరాజులు, బీజేపీ జిల్లా నాయకులు సరిది దుర్గాప్రసాద్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మగంటి వంశీ, నాయకులు పీ.డీ. కె.వేణుగోపాల్, పీడీ పి. సి. స్వరూప్, ఆశయ సంస్థ కార్యదర్శి మీసాల లక్ష్మణ్, జనసేన సీనియర్ నాయకులు శిగ మహాదేవ నాయుడు, క్రీడాకారులు, కళాశాల విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మా వస్త్ర వ్యాపారం అభివృద్ధికి సహకరించండి..

బొబ్బిలి డిసెంబరు 21 ప్రభాతవార్త

నేడు బొబ్బిలిలో ప్రారంభించబోతున్న ఎస్సార్ వస్త్ర షో రూమ్ కు అందరూ సహకరించాలని సంస్థ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి కోరారు. నేడు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మినిస్టర్ కొండపల్లి శ్రీనివాసరావు గారు చేతుల మీదుగా షోరూం ప్రారంభిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు మాజీ మినిస్టర్ సుజీ కృష్ణ రంగారావు చైర్మన్ శరత్ బాబు బుడా చైర్మన్ లక్ష్మీ నాయుడు మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట నాయుడు శ్రీనివాస కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ ఎస్ వేణుగోపాల్ నాయుడు టి వి ఆర్ చైర్మన్ తోమును భాస్కరరావు విచ్చేయుచున్నారని అన్నారు ఈ కార్యక్రమానికి సినీ యాక్టర్ అనసూయ భరద్వాజ్ వస్తున్నారని అన్నారు రాష్ట్రంలో 14 బ్రాంచ్లు మా ఎస్సార్ సమస్త ఓపెన్ చేసి దిగ్విజయంగా అతి తక్కువ ధరలకు వస్త్రాలను అమ్ముతున్నామని ఆయన తెలియజేశారు పర్చేసింగ్ డైరెక్టర్ కేశవరెడ్డి తదితర ప్రతినిధులు పాల్గొన్నారు

## అరకు పార్లమెంట్లో టిడిపి బలోపేతమే లక్ష్యం.. పార్లమెంటరీ టిడిపి అధ్యక్షురాలు తేజవతి

పార్వతీపురం, డిసెంబర్21, ప్రభాతవార్త



అరకు పార్లమెంటరీలోని ఏడు నియోజకవర్గాల్లో టిడిపిని బలోపేతం చేసి పార్లమెంటు స్థానాన్ని టిడిపి కైవసం చేసుకునేలా కృషి చేస్తానని నూతనంగా అరకు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షురాలుగా నియమితులైన మోజోరు తేజోవతి అన్నారు. ఆదివారం స్థానిక నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా కేక్ కట్ చేసి ఆమెకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ టిడిపి పార్టీ ఎల్లప్పుడూ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందన్నడానికి తార్కాణం తేజోవతి నియామకమేనని అన్నారు. ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో విస్తరించి ఉన్న నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో పర్యటించి, కార్యకర్తలు నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసి రానున్న రోజులలో ఏడు నియోజకవర్గాలు టిడిపి కైవసం చేసుకుని పార్లమెంటు సీటును సాధించడమే లక్ష్యంగా పనిచేస్తానని, దీనికి అందరి సహకారం కావాలని ఆమె కోరారు.

## నైపుణ్యాభివృద్ధి పోటీలో బంగారు పథకం సాధించిన జగదీష్



కొత్తవలస డిసెంబర్ 21 ప్రభాతవార్త

కొత్తవలస మండలం చిన్నిపాలెం గ్రామానికి చెందిన వనుము జగదీష్ విశాఖపట్నం లో గల గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ లో బి.టెక్ ఫైనల్ ఇయర్ మెకానికల్ ఇంజినీరింగ్ చదువు తుండగా ఈ నెల 19 మరియు 20 తేదీలలో గుంటూరు లో జరుగు రాష్ట్ర స్థాయి నైపుణ్యం పోటీ లో పాల్గొని పోటీలో మొదటి బహుమతి లభించింది. రోబోట్ సిస్టమ్ ఇంటిగ్రేషన్ లో రాష్ట్ర స్థాయ్ లో బంగారు పతకం తో పాటు మెరిట్ సర్టిఫికేట్ను ఏపిఎస్ఎస్డిసి సిఈఓ గణేష్ కుమార్ చేతులు మీధుగా శనివారం తాడేపల్లిలో జరుగు స్కిల్ ఇండియా పోటీ ముగింపు వేడుక లో అంద చేసారు. ఆదివారం నాడు శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఎమ్మెల్యే ఆఫీస్లో జగదీష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఆమే మాట్లాడుతు.. యువత నైపుణ్యం పై అభివృద్ధి చెంది తల్లిదండ్రులు గర్వపడేలా వుండాలని అకాంక్షించారు. జగదీష్ ప్రథమ బహుమతి రావడంపై తల్లిదండ్రులు,రమణమ్మ, సన్యాసినాయుడు, హర్షం వ్యక్తపరిచారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. పీఏసీఎస్ చైర్మన్

శృంగవరపుకోట,డిసెంబర్21,ప్రభాతవార్త..



పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు తెలిపారు.ఆదివారం ఎస్.కోట పందిరప్పన్న జంక్షన్ వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం పలువురు చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు.ఈకార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా పల్స్ పోలియో కళ్ళేపల్లి కేంద్రంనీ పరిశీలించిన తహసీల్దార్



ఎల్.కోట, ప్రభాతవార్త

మండలంలో వాడవాడలా పల్స్ పోలియో పండగ లా జరిగింది 0-5 లోపు పిల్లలు గల తల్లులు నిర్దేశించిన పోలియో కేంద్రంకి వెళ్లి తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించారు. మండలంలో 3973 మంది పిల్లలు ఉండగా వారందరికీ డాక్టర్ అనిల్ కుమార్ ఇతర అధికారులు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు కళ్ళే పల్లి కేంద్రంను ఎల్.కోట మండలం ఇంచార్జి తహసీల్దార్ టి రమేష్ ఆదివారం పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు అక్కడ కేంద్రం లో మొత్తం 0-5 వయసు గల పిల్లలు 350 మంది వున్నారు వీరందరికి పోలియో వేక్సిన్ తప్ప కుండా అందేలా చర్యలు తీసుకోవాలి అని వైద్య సిబ్బంది కి సూచించారు.

## జన నాయకుడు జగన్ పుట్టినరోజు వేడుకలు : మాజీ డిసీఎం

సాలూరు డిశంబర్ 21 ప్రభాతవార్త :



ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనం మెచ్చిన నాయకుడని మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర క్లారిటీ ఇచ్చారు.ఆదివారం మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాజన్నదొర వేడుక నిర్వ హించారు.అక్కడ ఉన్న దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలవేసి అంజలి ఘటించారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఆనందం వ్యక్తపరిచారు.అనంతరం మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతు గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తండ్రికి తగ్గ తనయుడిగా జగన్మోహన్ రెడ్డి ఋజువు చేసారని కొనియాడారు. గిరి రఘు,దండి శ్రీను,రెడ్డి సురేష్, పద్మావతి, పిరిడి రామకృష్ణ,గొర్లె మధు తదితరులు పాల్గొన్నారు.



## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కొమరాడ, డిశంబర్ 21 ప్రభాతవార్త

అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 ఏళ్ల వయసు ఉన్న పిల్లలకు రెండు చుక్కల పోలియో మందు వేయడం వల్ల భవిష్యత్తులో వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉండదని కురుపాం నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య లత అన్నారు. ఆదివారం పెదకేర్జలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల మందు పంపిణి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్క రక్షణగా నిలుస్తుంది అన్నారు. ఈరోజు పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు రేపు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరాడ పిహెచ్సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## ఘనంగా వైయస్ జగన్మోహన్రెడ్డి 53వ జన్మదిన వేడుకలు



పార్వతీపురం, డిసెంబర్21, ప్రభాతవార్త:

స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారధ్యంలో మాజీ వైసీపీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగారక్తదాన శిబిరం ద్వారా 120 యూనిట్ల బ్లడ్ సేకరణ చేశారు. కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో భారీ కేక్ కట్ చేసి జగన్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధన కోసమే వైఎస్ జగన్ వైసిపి పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు ప్రజా క్షేత్రంలో ప్రజల క్షేమం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. 2019-24 జగన్ పాలన కాలం ఒక స్వర్ణయుగంతో ప్రజలు పోల్చుకోవడం జరుగుతుంది అని, ఆనాటి ప్రజా సంక్షేమ పాలనను నేడు ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పాలనలో ఎంతలా ఇబ్బంది పడుతున్న విషయం వారు చర్చించుకుంటున్నారు అన్నారు. వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

వేపాడ ,డిసెంబరు21, ప్రభాతవార్త



వేపాడ మండలంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు ఎం జగ్గు బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్సీపీ నేతలు అంతా మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనముగా "జగన్" జన్మదిన వేడుకలు...



గజపతినగరం, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)

మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో ఆదివారం గజపతినగరం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన 53 కేజీల భారీ కేకును అభిమానుల కేరింతల నడుమ జగన్మోహన్ రెడ్డికి శు భాకాంక్షలు తెలుపుతూ బొత్స అప్పల నరసయ్య కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. గజపతినగరం, దత్తిరాజేరు, బోండపల్లి, గంట్యాడ, జామి మండలాల నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సుమారు వందమంది రక్తదాతల నుంచి రక్త పూతలను సేకరించారు. ఈ వేడుకల్లో జడ్పిటిసిలు గార తౌడు, వర్రి నరసింహమూర్తి,రౌతు రాజేశ్వరి, ఎంపీపీలు బెల్లాన జ్ఞానదీపిక, చల్లా చల్లమనాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు,మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు,మాజీ ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, మాజీ క్రికెట్ జిల్లా కార్యదర్శి నారాయణ మూర్తి రాజు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి ,పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

భోగాపురం, ప్రభాతవార్త



భోగాపురం మండలంలో వైకాపా మండల అధ్యక్షుడైన ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పాట పేట గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో మండలంలో ఉన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరై మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు కార్యాలయంలో కేకను కట్ చేశారు. ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అందరికీ కూడా అన్ని పథకాలు అందేలా చేశారని కానీ ఇప్పుడు కోటమ్మ ప్రభుత్వం ఆ విధంగా చేయడం లేదని పక్షపాతం చూపిస్తుందని అన్నారు. రానన్న కాలంలో మన నాయకు డైన జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్య మంత్రిగా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని మనమందరం కూడా కష్టపడి చేయాలని అన్నారు.

## పల్స్ పోలియోను పరిశీలించిన ప్రోగ్రామ్ అధికారి



మక్కువ డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రఘు కోన పల్స్ పోలియో బూత్ ను తనిఖీ చేశారు. మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 21 బూత్లు ఏర్పాటు చేసామని వైద్యాధికారి డాక్టర్ శివాజీ నాయుడు తెలిపారు. మొత్తము 0-5 సంవత్సరాలలోపు 2938మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయటం జరిగిందని డా.తేజ తెలిపారు.


## గోవిందపురం పిహెచ్సి పరిధిలో విజయవంతంగా పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్

విజయనగరం డిసెంబర్,21 ప్రభాత వార్త ప్రతినిధి



గోవింద పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లో ఆదివారం పల్స్ ఫోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు.అన్ని గ్రామాల్లోఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. గోవింద పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఏ వి సుధారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి డి ఐ ఓ డాక్టర్ అచ్చుతకుమారి ఆకస్మికంగా చింతపల్లి గ్రామం లో పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.కార్యక్రమంలో సూపర్ వైజర్ సిహెచ్ కృష్ణ, కనికరం,వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



మక్కువ డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక పద్మశ్రీ థియేటర్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలలో భాగంగా కేకును జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మావుడి రంగు నాయుడు, డిసిసిబి మాజీ చైర్మన్ తిరుపతి నాయుడు కట్ చేశారు. జన్మదిన వేడుకలలో మండలంలో గల వైఎస్సార్సీపీ ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు పాల్గొన్నారు. అనంతరం పద్మశ్రీ థియేటర్ నుండి బైక్ ర్యాలీను నిర్వహించారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి : చైర్పర్సన్ బంగారు సరోజిని

నెల్లిమర్ల, డిసెంబర్ 21 ప్రభాతవార్త



పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర పంచాయతీ చైర్పర్సన్ బం గారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమానికి నెల్లిమర్ల సరోజిని, జరజాపు పేట గ్రామంలో సముద్రపు రామారావు లాంఛనంగా శ్రీకారం చుట్టారు. గాంధీనగర్ కాలనీలో జనసేన నాయకుడు విశ్వబ్రాహ్మణ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జన ప్రసాద్, పంచాయతీ కార్యాలయ సమీపంలో జనసేన పార్టీ నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు రవ్వ నాని ప్రారంభించారు. కమిషనర్ జనార్ధనరావు, కార్యాలయ మేనేజర్ టీ. జైరామ్, కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా.శిరీష, కౌన్సిలర్లు, టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి : చైర్పర్సన్ బంగారు సరోజిని

నెల్లిమర్ల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమానికి నెల్లిమర్ల సరోజిని, జరజాపు పేట గ్రామంలో సముద్రపు రామారావు లాంఛనంగా శ్రీకారం చుట్టారు. గాంధీనగర్ కాలనీలో జనసేన నాయకుడు విశ్వబ్రాహ్మణ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జన ప్రసాద్, పంచాయతీ కార్యాలయ సమీపంలో జనసేన పార్టీ నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు రవ్వ నాని ప్రారంభించారు.

# శ్రీకాకుళం వార్త

## పోలియో మహమ్మారిని తరిమికొడదాం : ప్రభుత్వ విప్ డాక్టర్ అశోక్



కవిటి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో వంటి ప్రాణాంతక మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంజీ, మాజీ జెడ్పీటీసీలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, మాజీ సర్పంచ్ అరంగి మధు, ఎస్ఎంసీ చైర్మన్ తెప్పల మోహన్ రావు, వజ్జ రంగారావు, భావన రవి, గిరిబాబు పాల్గొన్నారు. మండలంలోని వివిధ పంచాయతీల్లో జరిగే పల్స్ పోరియో కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.త్రినాథ్, తహసిల్దార్ మురళీధర్, ఎంఈఓ ధనుంజయ మజ్జి పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కవిటి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని కవిటి మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వెలసిన శ్రీ చింతామణి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నాయకుడికి దీర్ఘాయుష్షు, ప్రజాసేవ కొనసాగాలని



ప్రార్థించారు. అనంతరం దేవాలయ ఆవరణలో జడ్పీ చైర్‌పర్సన్ పిరియ విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్ర యాదవ్, శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, పూడి నీలచలం, పులకల శ్రీరాములు నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త
ఆంధ్ర రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రైల్వేస్టేషన్ కూడలి వద్ద గల వైయస్సార్ విగ్రహం దగ్గర ఇచ్ఛాపురం నియోజవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో తీసుకెళ్లింది వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆయన హయాంలో ఖచ్చితంగా అందరికీ పథకాలు అందించి పేదల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి, జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, వజ్ర మృత్యుం జయం, ఇప్పిలి కృష్ణారావు, గుమ్మిడి రామదాసు, కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు, కొనపల సురేష్, కొత్తకోట చంద్రశేఖరం తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో విజయవంతంగా పోలియో చుక్కలు

సీతంపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త
సీతంపేట మన్యంలో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఐటీడీఏ ఉప వైద్యాధికారి డాక్టర్ విజయ పార్వతి తెలిపారు. ఐటిడిఏ పరిధిలో 128 బూతుల్లో పోలియో చుక్కలు 0 నుండి 5 సంవత్సరాలు పిల్లలకు వేయడం జరిగిందన్నారు. ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకొని పరిస్థితిలో సమీపంలోని అంగన్వాడీ కేంద్రం ఆసుపత్రి సబ్ సెంటర్లకు వెళ్లి వేయించుకోవాలన్నారు.



## రెవెన్యూ సర్వీసుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక




శ్రీకాకుళం, డిసెంబర్ 21 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం శ్రీకాకుళం జిల్లాలోని నాలుగు యూనిట్లు అనగా కలెక్టరేట్ యూనిట్‌కు గాను కలెక్టరేట్ నందు, శ్రీకాకుళం డివిజన్ యూనిట్‌కు గాను ఆర్డీఓ కార్యాలయం శ్రీకాకుళం నందు, టెక్కలి డివిజన్ యూనిట్‌కు గాను ఆర్డీఓ కార్యాలయం టెక్కలి నందు, పలాస డివిజన్ యూనిట్‌కు గాను ఆర్డీఓ కార్యాలయం పలాస నందు 2025-2028 వరకు 3సం.కు గాను నూతన కార్యవర్గంలను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులుగా కె.ప్రవల్లిక ప్రియ, తహసీల్దార్, కె.ఆర్.సి.సి, కలెక్టరేట్, కార్యదర్శిగా పి.పద్మావతి డిప్యూటీ తహసీల్దార్, డి సెక్షన్, శ్రీకాకుళం డివిజన్ యూనిట్ అధ్యక్షులుగా ఎస్.కిరణ్ కుమార్, తహసీల్దార్ రణస్థలం, కార్యదర్శిగా డి.ప్రకాష్‌రావు, సీనియర్ అసిస్టెంట్ ఆర్డీఓ కార్యాలయం శ్రీకాకుళం, టెక్కలి అధ్యక్షులుగా బి.హేమసుందరరావు, తహసీల్దార్ సంతబొమ్మాళి, కార్యదర్శిగా బి.ప్రసాదరావు, డిప్యూటీ తహసీల్దార్ హిరమండలం, పలాస డివిజన్ యూనిట్ అధ్యక్షులుగా బి.అప్పలస్వామి, తహసీల్దార్ సోంపేట, కార్యదర్శిగా వి.గిరిరాజు, డిప్యూటీ తహసీల్దార్లను ఎన్నికయ్యారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

శ్రీకాకుళం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:
జిల్లా పరిషత్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను నేరుగా లేదా ఆన్‌లైన్‌లో మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలే బలం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, డిసెంబర్ 21 ప్రభాతవార్త
జేఆర్ పురం పోలీస్ సర్కిల్ ఆఫీస్ వద్ద నిర్వహించిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడుతో కలిసి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలను వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలే బలమన్నారు. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పేర్కొన్నారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రావాద వైద్యశాఖ సిబ్బంది, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మండలంలో పోలియో చుక్కల కార్యక్రమం

సంతకవిటి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలో గరికపాడు, సోమన్నపేట, కె.ఎస్.పేట, సంతకవిటి తదితర ప్రాంతాల్లో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పోలియో మహమ్మారిని తరిమికొడదాం కార్యక్రమంలో ఆరవ కృపారావు మండల కేంద్రంలో గరికపాడు సంతకవిటి కేంద్రాలను సందర్శించారు. అక్కడ పిల్లలకు ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పోలియో వంటి ప్రాణాంతక మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని సూచించారు. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరే కృపారావు ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్, ఆర్ భద్రావతి, అలివేలు, అలాగే అంగన్వాడీ టీచర్ సత్యవతి, రమాదేవి, ఆయాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన కార్తీక్‌కు మొదటి బహుమతి

కంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:
కంచిలి మండలం కంచిలికి చెందిన కార్తీక్ పట్నాయక్ డిగ్రీ చదువు చేసి బెంగళూరులో ఏఐ కృత్రిమ మేధస్సు పై శిక్షణ పూర్తి చేసుకుని ఏఐ ద్వారా వ్యవసాయం ఎందుకు చేయకూడదు అనే భావనతో సెంట్ల్ విశ్వవిద్యాలయం విజయవాడ లో జరిగిన యువత ఆవిష్కరణ కార్యక్రమం మొదటి బహుమతి గెలుచుకున్నారు. కంచిలి కుర్రోడు కార్తీక్ పట్నాయక్ తండ్రి శివ పట్నాయక్ వడ్రంగి పని చేసుకుంటూ ఇద్దరు అబ్బాయిలకు డిగ్రీ చదువు పూర్తి చేయించాడు. చిన్న అబ్బాయి ఈ స్థాయికి రావడంతో గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేసారు.



## పేద బాధితుల పాలిట పెన్నిధి 'వి ఫర్ నీడి' సంస్థ



సంతబొమ్మాళి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
పేదల అవసరాలు తీర్చుతూ బాధితుల పాలిట పెన్నిధిగా గత కొంత కాలంగా పనిచేస్తుంది వి ఫర్ నీడి సంస్థ. అమెరికాలో నివాసం ఉంటున్న కొంతమంది తెలుగువారితో ఏర్పడిన సంస్థ వి ఫర్ నీడి. ఈ సంస్థకు విజయవాడకు చెందిన భరత్ అధ్యక్షుడు. ఈ సంస్థలో సభ్యుడు, వడ్డివాడ గ్రామానికి చెందిన మెండ వెంకట శివకుమార్ మన ప్రాంతంపై అభిమానంతో రోగులకు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. అనకాపల్లిలో జరిగిన ఒక ప్రమాదంలో తన రెండు కాళ్లు విరిగి, కుటుంబం గడవక ఇబ్బంది పడుతున్న నౌపడ గ్రామానికి చెందిన జీరు చిన్నారావు కుటుంబానికి పదివేల రూపాయలు, చిన్న వయస్సులోనే పెరాలసిస్ట్రోక్‌కు గురై వైద్య ఖర్చులు లేక ఇబ్బంది పడుతున్న దేవాది మహేశ్వరరావు కుటుంబానికి 8000 రూపాయల ఆర్థిక సహాయం వి ఫర్ నీడి సంస్థ ఆదివారం అందజేయడం జరిగింది. వి ఫర్ నీడి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా మన ప్రాంతంలో చాలామంది రోగులకు, నిరుపేద విద్యార్థులకు, ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆ సంస్థ సభ్యులు అందరికీ మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అధ్యక్షులు రెడ్డి సూరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మెండ రామినాయుడు మాస్టర్, రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, నాగరాజు, విష్ణు వందన పాల్గొన్నారు.

## హిందూ సనాతన ధర్మ గాయత్రి మహా యజ్ఞం

సరుబుజ్జిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త
మండలంలో గల రొట్టవలస శ్రీరామ ఆనంద ఆశ్రమంలో ఆదివారం సత్సంగ సమావేశానికి శ్రీమాన్ కోబకాపు గణపతి రావు, దన్నాన రామారావు, చీపురుపల్లి ఆర్య సమాజం డి.సత్యనారాయణ ఆర్య బృందం మూడు హోమగుండాలతో లోక హితాన్ని గూర్చి మానవుల పశుపక్షాదుల ఆయురారోగ్యాలు పెంచే శ్రీరామ గాయత్రి మహా యజ్ఞాన్ని నిర్వహించారు సమాజ హితాన్ని కోరి ప్రతి వ్యక్తి సత్యము, ధర్మము, సేవ చేస్తూ పొందిన మానవ జన్మకు శుకృతాన్ని చేసే విధంగా మెలిగి మంచి సమాజానికి తోడ్పడుతూ వెళ్లాలని కోరారు. ఇలాంటి ఎన్నో సనాతన ధర్మ గాధలు పూజకు చేరుస్తున్న యెడల హిందూ మత ధర్మాన్ని అభివృద్ధి చెందే పరంగా మానవాళి మనుగడలో సత్యం, ధర్మం, న్యాయాన్ని పెంపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఈ నెల 22, 23 తేదీల్లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు



సీతంపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త
మన్యం జిల్లాలో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలలో విద్యార్థులను భర్తీ చేయడానికి అవసరమైన క్రీడాకారుల ఎంపిక ఈ నెల 23, 24 తేదీల్లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానందం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడల నిర్వహణకు పీడీలు, పీఈటీలు హాజరు కావాలన్నారు. నియోజకవర్గస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 29, 30 తేదీల్లో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి అందులో ఎంపికైన వారికి స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.

## పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి



రణస్థలం, డిసెంబర్ 21 ప్రభాతవార్త
విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆదివారం పోలియో దినం సందర్భంగా వారి స్వగ్రామం వి.ఎన్.పురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా వేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి చిన్నారుల జీవితం ఆదిలోనే అంధకారం కాకుండా ఐదేళ్లు వచ్చే వరకు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసే విధంగా గ్రామాల్లో ఉన్న పిల్లలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకి, అంతటా డ్యూటీలో ఉన్న వారికి సూచనలు ఇచ్చారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, డిసెంబర్ 21 ప్రభాతవార్త
పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని, ఇందుకు అందరి సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు.పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రం వీరఘట్టంలోనూ, బిటివాడ పీహెచ్‌సి పరిధిలోని ఎం.రాజపురం గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పలువురు పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. తల్లిదండ్రులతో మాట్లాడి పోలియో చుక్కల ఆవశ్యకతను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ప్రజలు ఉండే దేశం సంపన్న దేశంగా సాగుతుందని పేర్కొన్నారు. రెండు చుక్కలు చాలు అనే నినాదంతో దేశంలో పోలియోను తరిమేసామని చెప్పారు. ఇది కేవలం పల్స్ పోలియో మాత్రమే కాదు భారతదేశ నిర్మాణం అని స్పష్టం చేశారు. నోడల్ అధికారి జగన్మోహన్‌రావు వీరఘట్టం, బిటివాడ పిహెచ్ వైద్యాధికారులు డాక్టర్ బి.ప్రదీప్ కుమార్, డాక్టర్ మానస తోపాటు, సిబ్బంది, మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె గౌర నాయుడు కళింగ వైశ్య సంఘం రాష్ట్ర డైరెక్టర్ తూముల రమేష్ కూటమి నాయకులు హరి, జంపు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల మందుకు చక్కని స్పందన

ఇచ్ఛాపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:
పల్స్ పోలియో ఆదివారం విజయవంతంగా ముగిసింది. 22వ వార్డు బస్టాండ్‌లో కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ పోలియో చుక్కలు వేశారు. బాలకృష్ణాపురం సర్పంచ్ ప్రతినిధి బోరుభద్ర లోహిదాసు అంగన్వాడీ కార్యకర్తలు కాళ్ల జయమ్మ, ఎం.కోమలి, హెల్త్ సెక్రటరీలో ఎర్రమ్మ, సరోజిని పాల్గొన్నారు.



నీలాపుపుట్టుగలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, గంగాభాయి, హేమలత పాల్గొన్నారు. 7,8 వార్డుల పరిధిలో ఇన్‌చార్జ్ రంగాల శ్రీనివాస్‌రెడ్డి పోలియో చుక్కలు వేశారు. బాలకృష్ణాపురం పంచాయతీలో సర్పంచ్ బదకల కుమారి ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. ఈదుపురంలో అంగేరి బెహరా ఆధ్వర్యంలో రామచంద్ర బెహరా, బొనమాళి బెహరా, రాజేంద్ర, విశ్వనాధ బెహరాలు పోలియో చుక్కలు వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ రమేష్‌లు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.అఖిల్ మనోహర్ పాల్గొన్నారు. 11వ వార్డులో కౌన్సిలర్ ఆశి లీలారాణి పోలియో చుక్కలు వేశారు. టంకాల రఘుబాబు పాల్గొన్నారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో 130 కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ వెంకటేష్, రామకోటి, త్రినాధరెడ్డి, కృష్ణమూర్తి, మధుకుమార్, దినేష్, తదితరులు పాల్గొన్నారు. 1300 లక్ష్యంకు గాను 1117 మందికి చుక్కలు వేసినట్లు రోటరీ ప్రతినిధులు తెలిపారు.



## స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటు చేయాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:
మండలం కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వీస్‌రోడ్డులో ప్రమాదాల నివారణకు స్పీడ్‌బ్రేకర్లు వేయాలని ఆ గ్రామస్తులు ముక్తకంఠంతో తెలియజేస్తున్నారు. ముఖ్యంగా టెక్కలి వైపు నుంచివస్తున్న ఆర్డీనరీ బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాలు, లారీలు తదిర వాహనాలు ఈ సర్వీస్ రోడ్డులో కొత్తపేట వైపు వస్తున్నాయని అదే రోడ్డుకు అనుకొని ఉన్న గ్రామస్తులే కాక పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు వస్తుంటారు. అటు కురుడు రోడ్డు నుంచి ప్లైఓవర్ బ్రిడ్జిలో నుంచి వాహనాలే కాక మనుషులు కూడా అదే మార్గంలో రావడంతో ఈ సర్వీసు రోడ్డులో వాహనాల రాకపోకలు గుర్తించలేక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తక్షణం స్పందించి సర్వీస్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

పాతపట్నం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:
నియోజకవర్గ కేంద్రంలోని ఆదివారం వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయంలో వైఎస్ జగన్ పేరిట ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయంలో దీపాలు వెలిగించి, కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, నాయకులు మిర్యాబెల్లి శ్యాంబాబు, ఏనుగుతల సూర్యం, బి.నారాయణమూర్తి, రేగేటి ఆనందరావు, మమత, ఫాల్గుణ, సూధా, వంశీ, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## అనుమానాస్పదంగా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

ఎస్ఐ కె.మధుసూదనరావు



పాతపట్నం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:
అనుమానాస్పదంగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను పాతపట్నం ఎస్ఐ కె మధుసూదనరావు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో బీహార్, జార్ఖండ్ ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారాలు చేసుకునేందుకు వచ్చిన కొంతమంది అనుమానస్పద వ్యక్తులను ఎస్ఐ కె.మధుసూదన్ రావు పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేసి వారి యొక్క గుర్తింపు కార్డులు, ఫేస్ మరియు ఫింగర్ ప్రింట్ గుర్తింపులను పరిశీలించారు. ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా అపరిచిత వ్యక్తులను, అనుమానాస్పద వ్యక్తులపై దృష్టి సారించామన్నారు. గతంలో ఆ వ్యక్తులపై నేర చరిత్ర ఉందో లేదో తెలుసుకునేందుకు వాళ్ళని బయోమెట్రిక్ వేయించి వాళ్ళ వివరాలను తెలుసుకున్నారు. అలాగే మన ప్రాంతంలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానిక ప్రజలకు సూచించారు. ఎస్ఐతో పాటు రైటర్ సిహెచ్వి రమణ, బైరి జీవరత్నం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పోలియో మహమ్మారిని దేశం సరిహద్దుల నుంచి తరిమికొడదాం

కోటబొమ్మాళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:
పోలియో మహమ్మారిని దేశం సరిహద్దుల నుంచి వెంట పెడదామని మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ అన్నారు. ఆయన ఆదివారం మండలం తిలారు గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు విధిగా వేయించాలని ఆయన కోరారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఎలాంటి అలసత్వం చూపకుండా ప్రభుత్వం నిర్దేశించిన కేంద్రాల్లో అప్రమత్తమై ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలాగే కొత్తపల్లి, నిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సెంటర్లలో పోలియో చుక్కలు వేసినట్లు సిబ్బంది తెలిపారు.



## సంతబొమ్మాళిలో శాతశాతం పల్స్ పోలియో



సంతబొమ్మాళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త
చిన్నారులకు అంగవైకల్యం రాకుండా నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదంతో పోలియో రహిత సమాజం నిర్మించడం కోసం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలో నౌపడ, దండుగోపాలపురం, బోరుభద్ర, సంతబొమ్మాళి గ్రామాల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నౌపడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ ఆధ్వర్యంలో 1505 మంది చిన్నారులకు గాను 1595 చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 100'% పైగా నమోదైనట్లు డాక్టర్ పరిమళ తెలిపారు. దండుగోపాలపురం పీహెచ్సీ పరిధిలో 885 మంది చిన్నారులకు 868 మందికి చుక్కలు వేసి 98% నమోదైనట్లు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్ తెలిపారు. బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 1023 మంది చిన్నారులకు గాను 985 మంది చిన్నారులకు చుక్కలు వేసి 97% పూర్తి చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి నాయుడు తెలిపారు. సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 805 చిన్నారులకు గాను 790 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 96% నమోదయినట్లు వైద్యాధికారిణి డాక్టర్ నందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి ఇద్దరు చిన్నారులు మృతి



ఆమదాలవలస, డిసెంబర్ 21, ప్రభాతవార్త
పురపాలక సంఘంలో గణేష్ నగర్‌కు చెందిన సురవరపు పవన్ సాయి (8), శంకు ధనుష్ (6) అయ్యప్ప దేవాలయం ఆవరణలో ఉన్న రామలింగేశ్వర పుష్కరిణి పార్కులో ఉన్న చెరువులో పడి మృతి చెందారు. తోటి పిల్లలతో ఆడుకొని పుష్కరిణి పార్కులో ఉన్న చెరువులో దిగడంతో ఈత రాక ఊపిరాడిక మరణించారు. తోటి పిల్లలు చూసి వాళ్ల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారి వచ్చి పిల్లలను బయటికి తీయడంతో అప్పటికి మృతి చెందారు. 108 సిబ్బంది వచ్చి పిల్లలకు సపరియాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలను గుర్తించి కన్నీరు మున్నీరు అయ్యారు. ఇప్పటికైనా అధికారులు కోనేరు చుట్టూ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుచున్నారు.



## రక్తదాతకు అభినందనలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త
బెల్లుపడ గాంధీ మండపం వద్ద లయన్స్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో మదర్స్ లవ్ ఫౌండేషన్ సహకారంతో మెడికవర్ హాస్పిటల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహించారు. సాడి దుర్యోధన, సాడి జయరాం, బుడ్డెపు త్రినాథ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో 110 మందికి వైద్య సేవలందించగా 35 మంది రక్తదానం చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్య, ఎంపీపీ బోర పుష్ప, సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, నర్తు నరేంద్ర, బచ్చు జగన్, చల్ల దేవరాజు, తదితరుల ఆధ్వర్యంలో రక్తదాతలకు సన్మానం చేశారు. 40 మంది రక్తదానం చేశారు. ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సాయి మహంతి, అజిత్ పాత్రోలు కూడా రక్తదానం చేశారు. వీరిలో పాతిర్ల గిరిబాబురెడ్డిని యూనిక్ బ్లడ్ డోనర్‌గా గుర్తించి రక్తదానం చేశారు. ఈదుపురంలో అంగేరి బెహరా ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర బెహరా, రాజేంద్ర, జుత్తు, పాల్గొన్నారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

కంచిలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా సీతయ్య ఫౌండేషన్ వానప్రస్థాశ్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఎస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి సల్ల దేవరాజు, కంచిలి ఎంపిపి పైల దేవదాసు రెడ్డి, సర్పంచ్‌లు కొనపల సురేష్, పైల మోహన్ రావులు వృద్ధులు, అనాధ బాలల సమక్షంలో కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వృద్ధులకు, అనాధ బాలలకు శ్యాంప్రసాద్ రెడ్డి సౌజన్యంతో నారాయణ సేవతో ఆహారాన్ని అందించడమైనది.



## రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలకు కోటబొమ్మాళి పాఠశాల విద్యార్థులు



కోటబొమ్మాళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:
సింగుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన మహిళల కబడ్డీ ఎంపికలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోటబొమ్మాళి నుండి బి.ద్రాక్షాయణి, బి.వెంకటలక్ష్మి ఎంపికయ్యారు. వీరు రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలలో మన జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ విద్యార్థులు జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీరు గోవిందరావు, వ్యాయామ ఉపాధ్యాయులు వాసుదేవరావు, వెంకటరావు, గణేష్ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, బాలికల వసతిగృహ అధికారిణి శ్రీదేవి మరియు పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ బోయిన వెంకటరమణ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ కంచిలి మండలం కుత్తుమ గ్రామంలో సుమారు రూ.కోటి 35 లక్షలతో సీసీ రోడ్స్, సామాజిక భవనాలు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.
ప్రభాతవార్త-కంచిలి



# భావోద్వేగాల అదుపునకు ధ్యానం ఉపకరిస్తుంది

### ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

### హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుందని తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలని సూచనలు చేశారు. రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. సీపీ రాధాకృష్ణన్, జిష్ణుదేవ్‌వర్మ, శ్రీధర్‌బాబు ఒకే వేదికపై ధ్యానం చేశారు. డిసెంబరు 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రకటించిందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం, యోగాలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. మన దేశం ఒక ఆధ్యాత్మిక కేంద్రమని, వికసిత్ భారత్‌లో ఆర్థిక అభివృద్ధే కాదని, దేశ శాంతి కూడా భాగంగా ఉంటుందని పేర్కొన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థకు ఆయన అభినందనలు తెలిపారు. శాంతి, సామరస్యం, ఆధ్యాత్మికతను ఈ సంస్థ ప్రోత్సాహిస్తుందని అన్నారు. అందరూ ధ్యానం చేసేలా శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేశ్ డి పటేల్ (దాజీ) చొరవ చూపుతున్నారని తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ ధ్యానం వల్ల అన్నింటిని జయించవచ్చని, వేదాలు,ఉపనిషత్తులు, భగవద్గీత ధ్యానం గురించి ప్రస్తావించాయని తెలిపారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో శాంతితో మెలగాలి. భగవద్గీతలోనూ ధ్యానం గురించి, వాటి ప్రయోజనాల గురించి ప్రస్తావన ఉందన్నారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనను జయించవచ్చని దాజీ వివరించారు. మనసు కేంద్రంగా ధ్యానం చేసే సత్ఫలితాలు ఉంటాయని అన్నారు. మనసు ప్రశాంతంగా ఉంటే ఏకాగ్రత వస్తుందని అన్నారు. తద్వారా సునాయాసంగా విజయాలు సాధించొచ్చని, ధ్యానం చేశాక వచ్చే మార్పును మనం గమనించొచ్చని తెలిపారు. రాత్రి 8 గంటలకు కన్హా శాంతివనం వేదికగా వర్చువల్ ద్వారా లక్ష మందితో ధ్యానం చేయించారు. 170 దేశాలు ఇవాళ మెడిటేషన్ జరుపుకుంటున్నాయని, 2,600 మెడిటేషన్ సెంటర్లలో మెడిటేషన్ చేస్తున్నారని వివరించారు.

**ఢిల్లీకి వెళ్లిన ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్**

రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆదివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా చేగు రులోని కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ఉప రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్ళారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, అడిషనల్ డీజీపీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, ఇతర అధికారులు, పోలీస్ అధికారులు, ఘనంగా వీడ్కోలు పలికారు.

# క్రోమ్, వాట్సాప్ యూజర్లకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక

### నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వినతి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** గూగుల్ క్రోమ్ బ్రౌజర్ లోపాలు వాట్సాప్ ఖాతాల టేకోవర్ వంటి పద్ధతుల ద్వారా సైబర్ నేరగాళ్లు ఖాతాదారులను లక్ష్యంగా చేసుకుని మోసాలు చేస్తున్నట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) వెల్లడించింది. ఈ విషయమై టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ నేరగాళ్లు డేటా చౌర్యం, ఆర్థికనేరాల కోసం ఈ తరహా పద్ధతులను ఎంచుకుంటున్నట్లు తెలిపారు. వినియోగదారులు తమ యాప్‌లను అప్‌డేట్ చేయాలని, ఒటిపిలు లేదా వెరిఫికేషన్ కోడ్‌లను ఎవరికీ షేర్ చేయవద్దని ఆమె సూచించారు. ఏదైనా అనుమానం వస్తే 1930 లేదా సైబర్‌క్రైం వెబ్‌సైట్‌లో వెంటనే ఫిర్యాదు చేయాలని ఆమె తెలిపారు. క్రోమ్ దాడి ఎలా జరుగుతుదనే దానిపై ఆమె వివరిస్తూ వెబ్‌లింక్/యార్‌ఎల్ ఓపెన్ చేస్తే క్రోమ్‌లో వున్న లోపం వల్ల దుర్వినియోగం జరగవచ్చని, బ్రౌజర్ డేటా, సేవ్ చేసిన పాస్‌వర్డ్స్ డేటా అనధికారికంగా చోరీ అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతోపాటు ఫేస్‌బుక్ ఫోటో ట్యాగ్ ద్వారా లేదా ఆఫర్లు, హెచ్చరిక ద్వారా గానీ నకిలీ లింక్/మెసేజ్ వస్తుందని, ఈ సమయంలో అప్రమత్తంగా వుండాలని, నిర్లిప్తంగా వుంటే సైబర్ నేరగాళ్లు ఖాతాదారుల చాట్‌ను గమనించే వీలుంటుందని ఆమె వెల్లడించారు. గూగుల్ క్రోమ్, లేటెస్ట్ వర్షన్‌కు ఖాతాదారులు అప్‌డేట్ కావాలని ఆమె కోరారు. అనుమానంగా వుండే లింక్‌లను క్లిక్ చేయవద్దని తెలియని వెబ్‌సైట్లలో లాగిన్ కావొద్దని ఆమె సూచించారు.

# కొనసాగుతున్న చలి తీవ్రత

### 14 జిల్లాలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు

### సంగారెడ్డిలో 5 డిగ్రీలు, రంగారెడ్డిలో 6.9, వికారాబాద్‌లో 7 డిగ్రీల అత్యల్పం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతోంది. శనివారంతో పోలి స్తే సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు కలిగిన జిల్లాల సంఖ్య కొంత తగ్గినా మొత్తం మీద 14 జిల్లాలలో పది లోపు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఐదు డిగ్రీలు, రంగారెడ్డిలోని మొయినాబాద్‌లో 6.9, వికారాబాద్‌లోని నవాబ్‌పేట్‌లో ఏడు డిగ్రీలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా వున్నాయి. ఆసిఫాబాద్‌లోని తిర్యాణిలో 7.2, ఆదిలాబాద్‌లోని భీంపూర్‌లో 7.6, మెదక్‌లోని ఎల్దుర్తిలో 7.9, కామారెడ్డిలోని గాంధారిలో 7.9, నిజామాబాద్‌లోని సాలూరాలో 8.5, సిద్దిపేట్‌లోని అక్బర్‌పేట్‌లో 8.9, మేడ్చల్‌లోని ఉప్పల్‌లో 9.1, నారాయణ్ పేట్‌లోని నారాయణ్‌పేట్ టౌన్‌లో 9.5, మహబూబ్‌నగర్‌లోని గండీడ్‌లో 9.8, సిరిసిల్లాలోని రుద్రంగిలో 9, జగిత్యాలలోని కతలాపూర్‌లో 10.1, మంచిర్యాల్‌లోని కొత్తపల్లిలో 10.2, భూపాలపల్లిలోని ముత్తారంలో 10.3, కరీంనగర్‌లోని కొత్తపల్లెలో 10.4, పెద్దపల్లిలోని రామగిరిలో 10.4, ములుగులోని గోవిందరావుపేట్‌లో 10.3, భువనగిరిలోని రాజాపేట్‌లో 10.6, నల్లగొండలోని చింతపల్లిలో 10.6, హనుమకొండలోని శాయంపేట్ లో 10.7, నాగర్‌కర్నూలులోని కల్వకుర్తిలో 10.8, జనగాంలోని బచ్చన్నపేట్‌లో 10.9, వనపర్తిలోని గోపాల్‌పేట్‌లో 11, మహబూబాబాద్‌లోని గంగారంలో 11.1, వరంగల్‌లోని నెక్కొండలో 11.2, హైదరాబాద్‌లోని మారెడ్‌పల్లిలో 11.2, గద్వాలలోని లీజాలో 11.3, కొత్తగూడెంలోని గుండాల లో 11.4, ఖమ్మంలోని ఎంకూరులో 12, సూర్యాపేట్‌లోని ముకుందాపురంలో 12.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సమయంలో సా ధారణ ఉష్ణోగ్రతలు 14.1 డిగ్రీల సగటున వుండాల్సి వుండగా 2.1 డిగ్రీలు తక్కువగా 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత యేడాది ఇదే సమయంలో 14.9 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో చలితీవ్రత మరోవారం రోజుల పాటు వుంటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఆరంజ్ అలర్ట్ వున్న జిల్లాలకు ఇది మరికొన్ని రోజులపాటు ఉంటుందన్నారు.

# విబిజి రామ్‌జి-2025 బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీజి రామ్‌జీ బిల్లు-2025కు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోదం తెలిపారు. నరేంద్రమోడీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లుపై ఆదివారం ముర్ము సంతకం చేశారు. దాంతో ఇరవై యేళ్లుగా కరవు పనిగా కొనసాగుతున్న ఎంజీ నరేగా చట్టం కనుమరుగవ్వనుంది. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా పలు సంస్కరణలకు రూపమిస్తున్న మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. మోడీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరున తొలగించాలనే ఉద్దేశంతో కొత్త చట్టంతో వస్తోంది.

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిణ్) బిల్లును ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. ఆదివారం ఆ బిల్లుపై ప్రెసిడెంట్



సంతకం చేశారు.

ఈ కొత్త స్కీమ్‌లో పనిదినాలతోపాటు వేతనం కూడా పెంచిన విషయం తెలిసిందే. ఇదివరకూ 100 రోజులున్న పని దినాలను 125కు, కనీస వేతనాన్ని కూడా రూ.240కి పెంచారు. అలానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల్లోనూ కీలక మార్పులు చేశారు. ఇంతకుముందు హిమాలయ పర్వత ప్రాంత రాష్ట్రాల్లో ఈ వాటా 90:10గా ఇతర రాష్ట్రాల్లో 75:25గా ఉండేది. ఇకనుంచి కేంద్ర, రాష్ట్రాలు ఖర్చులను 60:40 శాతంలో భరించనున్నాయి.

### మహాత్ముడి పేరు తొలగించడం మాత్రమే కాదు..

# 13 కోట్ల పేదల పొట్ట కొట్టే కుట్ర

### రోహతక్ కాంగ్రెస్ ఎంపి దీపేందర్ హుడా

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ పేరు తొలగించడమే కాకుండా ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దేశవ్యాప్తంగా ఉన్న 13 కోట్ల మంది పేదల పొట్ట కొట్టాలనే కుట్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తోందని రోహతక్ ఎంపి దీపేందర్ హుడా ఆరోపించారు. గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, మధుయాష్కీ ప్రచార కమిటీ ఛైర్మన్, మెట్టు సాయి కుమార్ చైర్మన్, ఫిషర్మెన్ కమిటీ, సామరాంమోహన్ రెడ్డి మీడియా కమిటీ చైర్మన్,అల్లం భాస్కర్, సంధ్యా రెడ్డి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, లింగం యాదవ్ తదితరులతో కలిసి దీపెందర్ హుడావిలేఖరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పేరు కోసం రాజకీయం చేస్తుందని అన్నారు. కోవిడ్ సమయంలో పనికి ఆహార పథకం సంజీవిని లాగ పని చేసిందని వ్యాఖ్యానించారు.జీ రామ్ జీ కి గ్యారెంటీ లేదని ఆయన ఆవేదనచెందారు. యూపిఎ ప్రభుత్వం రోజ్ గార్ యోజనను పూర్తిగా కేంద్రం నిధులు కే టాయించింది బిజెపి ప్రభుత్వం జి.రామ్ జి పేరుతో రాష్ట్ర ల పై భారం మోపాలని చూస్తుందని ఆరోపించారు.గతంలో రాష్ట్రాలు పని దినాలు చూపించింది కానీ ఇప్పుడు కేంద్రమే పని దినాలు నిర్ధారిస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ లకు ఇప్పుడు పనుల ఎంపిక హక్కులు ఉండవు కేంద్రం ఆధీనంలో ఉంటదనీ తెలిపారు. 90 : 10శాతం నిధులు కేంద్రం ఇచ్చేదని ఇప్పుడు 60:40 మించి నిధులు ఇవ్వదని తెలిపారు. రాష్ట్రాలకు నిధులు ఇవ్వదు కానీ అధికారం కేంద్రం చేతుల్లోనే ఉంటుంది క్రమేణా మన్రేగా పథకాన్ని తీసివేయలని చూస్తుంది కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మేము ఒప్పుకొము అని తెలిపారు. వందే మాతరం గీతాన్ని మార్చి కొత్త గీతాన్ని తీసుకరావాలని బిజెపి చూస్తుందని తెలి పారు. నేషనల్ హెరాల్డ్ పేరుతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. కానీ కోర్టు వాస్తవాలను గుర్తించిందని అన్నారు. 2015 లో డాక్టర్ సుబ్రహ్మణ్యం స్వామి ప్రయివేట్ ఫిర్యాదుతో ఇడి, సిబిఐ కేసు నమోదు చేసిందిమని లాండరింగ్ జరిగిందని పదే పదే రెండు సంస్థలు కేసులో పెట్టి ఇబ్బంది పెట్టిందని ఆవేదన చెందారు. కేవలం రాజకీయ కక్షతోనే నేషనల్ హెరాల్డ్ కేసు పెట్టి ఇబ్బంది పెట్టారని అన్నారు. రాహుల్‌గాంధీ పోరాటం చేశా రనీ చివరకు ఇడిసిబిఐ కేసును తిరస్కరించింది చివరకు సత్యమే గెలిచిందని తెలిపారు.

# పవన్‌కల్యాణ్ సిఫారసుతో కొండగట్టుకు రూ.35 కోట్లు కేటాయింపు హార్షణీయం

### కేంద్రమంత్రి బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 96 గదుల సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్లు కేటాయించడం హార్షణీయమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఫారసుతో ఈ నిధులు మంజూరు కావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. దీని వల్ల కొండగట్టుకు వచ్చే భక్తు లకు ఎంతో మేలు జరుగుతుందని తెలి పారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు.

అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నయా పైసా నిధులు కేటాయించకపోగా,ఆర్జిత సేవల ఛార్జీలను పెంచి భక్తులపై అదనపు భారం మోపుతోందని ఆరోపించారు. భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభు త్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కొండగట్టు ఆలయానికి తగిన నిధులు కేటాయించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేయా లని బండి సంజయ్ డిమాండ్ చేశారు. టిటిడి నిధులతో నిర్మించనున్న సత్రం పూర్తయితే కొండగట్టు దర్శనానికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# బుక్ 'ఫెయిర్'లోనూ అవకతవకలేనా?

### ఆర్థిక అక్రమాలపై గత కార్యవర్గం జవాబివ్వాలి

### 2014 నుంచి 22 వరకు అన్ని వివరాలు వెల్లడించాలి

### అందుకే వారి సభ్యత్వాలు నిలిపివేశాం: హెచ్‌బిఎఫ్

### ప్రస్తుత అధ్యక్షుడు యాకుబ్, ప్రధానకార్యదర్శి వాసు

**హైదరాబాద్(ముషీరాబాద్), డిసెంబరు 21, ప్రభాతవార్త:** జనరల్ బాడీ నిర్ణయం మేరకే హైదరాబాద్ బుక్ ఫెయిర్ గత కార్యవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారుల సభ్యత్వాలను తాత్కాలికంగా నిలిపివేయటం జరిగిందని హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ప్రస్తుత అధ్యక్షులు కవి యాకుబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షులు బాలురెడ్డిలు స్పష్టం చేశారు. ఆదివారం బుక్‌ఫెయిర్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ఆర్థిక వ్యవహారాల్లో 2014 నుంచి 2022 వరకు భారీ అక్రమాలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై గత కార్యవర్గం స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు. 1986 నుంచి కాచిగూడలో బీఓఐలో అధికారిక ఖాతా ఉండగా రిజిస్ట్రేషన్ లేకుండానే ది హైదరాబాద్ బుక్‌ఫెయిర్ పేరుతో 2021లో ఐసీఐసీఐ బ్యాంక్‌లో, 2016లో ఎస్‌బీఐలో కొత్త ఖాతాలు ఎందుకు తెరవవలసి వచ్చిందని ప్రశ్నించారు. ఈ ఖాతాల నుంచి భారీ మొత్తంలో కన్వెన్షన్ సెంటర్‌కు చెల్లించటం, లక్షల్లో డబ్బు ఉపసంహరణలు చేయటం, గతంలో నిర్వహించిన 8 ప్రదర్శనలకు సంబంధించి టిక్కెట్ల విక్రయాలు, ఫుడ్ స్టాల్స్ నుంచి వచ్చిన ఆదాయం బ్యాంకుల్లో ఎందుకు జమ కాలేదని నిలదీశారు. నిధుల దుర్వినియోగంపై మూడు సార్లు నోటీసులు ఇచ్చినా గత బాధ్యులు స్పందించటలేదని, అందుకే జనరల్ బాడీ నిర్ణయం మేరకు వారి సభ్యత్వాలు తాత్కాలికంగా రద్దు చేసి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టటం జరిగిందని తెలిపారు. పదేళ్ల కాలంలో ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయలేదని, క్యాష్‌బుక్, వోచర్లు కూడా నూతన కార్యవర్గంకు అప్పగించలేదని మండిపడ్డారు. జిల్లాల్లో ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయం బ్యాంకు రికార్డుల్లో కనిపించటం లేదని, కొత్త కార్యదర్శి ఎన్నికయినప్పటికీ పాత వారే సిగ్నేటరీలుగా కొనసాగటం ఆర్థిక నేరం కింద పరిగణించబడు తుందని అన్నారు. బుక్‌ఫెయిర్ కార్యా లయాన్ని గత అధ్యక్ష కార్యదర్శులు తమ సొంత అవసరాలకు వాడు కున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలపై వివరణ ఇవ్వాలని గత కమిటీ బాధ్యులైన జూలూరి గౌరీ శంకర్, కోయ చంద్రమోహన్, పి.రాజేశ్వం రావులకు మూడుసార్లు లేఖరుల రాసినా స్పందించకపోగా, ఎదురు సమాజిక మాధ్యమాలలో ప్రస్తుత కమిటీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కమిటీ బాధ్యులు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకుని అన్ని అనుమానాలను నివృత్తి చేయాలని, అన్ని రికార్డులను నూతన కమిటీకి అప్పగించాలని సూచించారు. ఇన్ని అనుమానాల నేపథ్యంలో కోయ చంద్రమోహన్‌కు చెందిన తెలంగాణ పబ్లికేషన్స్‌కు స్టాల్ కేటాయించకపోవటం అప్రజాస్వామ్యం అంటూ ప్రచారం చేయటం,



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు, కవి యాకుబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి

తెలంగాణపై వివక్ష అంటూ వ్యాఖ్యలు చేయటం హాస్యాస్పదమని, బుక్‌ఫెయిర్‌లో అన్ని ప్రాంగణాలకు తెలంగాణ కవులు, సాహితీ వేత్తల పేర్లు పెట్టి, తెలంగాణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఇప్పటికైనా గత కార్యవర్గం తమ ప్రశ్నలకు సమాధానం చెప్పి, నిజాయితీ నిరూపించుకుంటే, వారికి స్టాల్ ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# పోరాటానికి సిద్ధమవుతున్న ఆర్‌టిసి యూనియన్లు!

### గుర్తింపు ఎన్నికలే ప్రధాన అజెండా

### దాంతోపాటు ఇతర సమస్యలపై పోరాటం

### జెఎసిగా ఏర్పడిన కార్మిక సంఘాలు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న కార్మిక సంఘాలు తమ సమస్యల పరిష్కారానికి సిద్ధమవుతున్నాయి. అందులో భాగంగా సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)గా ఏర్పడ్డాయి. ఆర్‌టిసిలో గుర్తింపు ఎన్నికలను వెంటనే నిర్వహించాలనే ప్రధాన ఎజెండాతో కార్మిక సంఘాలు ఉద్యమించడానికి సిద్ధమవు తున్నాయి. ఆర్‌టిసిలోని 6 కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్ప డ్డాయి. ఎంప్లాయిస్ యూని యన్(ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్(టిఎంయు), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయు), ఎస్‌డబ్ల్యూఎఫ్, బహుజన కార్మిక యూనియన్, బహుజన వర్కర్స్ యూనియన్, కార్మిక పరిషత్ సంఘాలు జేఏసీగా ఏర్పడ్డాయి. ఆర్‌టిసి కార్మికుల సమస్యల పరిష్కారం, ఆర్‌టిసి సంస్థ పరిరక్షణ కోసం ఆరు సంఘాలు జేఏసీగా ఏర్పడ్డాయి. సమావేశంలో పాలొనగన్న ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ జేఏసీ కార్యక్రమాలకు బయట నుండి మద్దతు ఇస్తామని ప్రకటిం చింది. ఆర్‌టిసి కార్మికులు నిత్యం ఎదురుకొంటున్న అధిక పని భారాలపై, వేధింపులపై, ప్రభుత్వ యాజమాన్యాల కార్మిక వ్యతిరేక విధానాలపై, ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం దశలవారీ పోరాటాలు నిర్వహించాలని జేఏసీలో తీర్మానించారు. ప్రధాన డిమాండ్‌గా ఆర్‌టిసిలో యూనియన్లను పునరు ద్దరించడంపైనే పోరాటం చేయాలని జేఏసీ భావిస్తోంది. ఆర్‌టిసిలో గుర్తింపు యూనియన్ లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్‌టి సిలో యూనియన్లను పునరుద్ధరణ చేస్తామని, ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచినచంది. దాంతోపాటు పిఆర్‌సి పరిధిలోకి ఆర్‌టిసి కార్మికులను చేరుస్తామని, పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని ప్రకటించింది. మంత్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఉద్యోగ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడిన సమయంలో ఆర్‌టిసిలో యూనియన్లను అనుమతిస్తామని హామీ ఇచ్చారని సంఘాల నేతలు చెబుతున్నారు. ఖర్చు లేని పనైన యూనియన్లను పునరుద్ధరణ చేయకపోవడం వలన కార్మికులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. జేఏసీగా ఏర్పడిన సంఘాలే కాకుండా.. ఆర్‌టిసిలోని ఇతర సంఘాలు కూడా ఇవే సమస్యలపై వేర్వేరుగా పోరాటం చేయడానికి సిద్ధంగానే ఉన్నాయి. ఆర్‌టిసిలోని కార్మికుల ప్రధాన డిమాండ్స్‌లో గుర్తింపు ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీన ప్రక్రియను వేగంగా పూర్తి చేయడం. వీటితోపాటు ఇతర సమస్యలపై కూడా ఇటు జేఏసీ, అటు సంఘాలు వేర్వేరుగా ఉద్యమించడానికి సిద్ధమవుతున్నాయి.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా వరదలు, ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై ప్రభుత్వం, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థతో కలిసి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనుంది. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ కోసం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలను ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లాలోని అన్ని సంబంధిత శాఖల అధికారులు, అలాగే రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో ఈ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తారు. డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో ఒకేసారి అన్ని జిల్లాల్లో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించి, వ్యవస్థల సామర్థ్యం, సమన్వయాన్ని పరీక్షి ంచనున్నారు.

వరదల మాక్ ఎక్సర్‌సైజ్‌కు ఎంపికైన ప్రదేశాలు1. ఖమ్మం జిల్లా మున్నేరు నది ఒడ్డున ఉన్న బొక్కలగడ్డ, ఖమ్మం పట్టణంప్రభుత్వ జనరల్ హాస్పిటల్ 2. వరంగల్ జిల్లారెడ్డిపురం / చిన్న వడ్డేపల్లి చెరువు 3. కామా రెడ్డి జిల్లా పెద్ద చెరువు జీఆర్ కాలనీ 4. నిజా మాబాద్ జిల్లా రఘునాథ చెరువు కిల్లా రామా లయం 5. మెదక్ జిల్లా దూప్‌సింగ్ తండా, హవేలీ ఘన్‌పూర్ మండలంబుర్గుపల్లి గ్రామం 6. మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణసాగర్ (కొత్త చెరువు) రామయ్య బావిమోడెం కుంట (యెను గొండ) దివిటిపల్లి (అమరరాజా ఇండస్ట్రీ సమీపంలో) ఏరియా హాస్పిటల్, జడ్చర్ల.7. హైదరాబాద్ జిల్లా నెక్లెస్ రోడ్, వ్యూపాయింట్ 8. సూర్యాపేట జిల్లా పెద్ద చెరువు, కోదాడ 9. భద్రాద్రి - కొత్తగూడెం జిల్లాబుర్గంపాడు గ్రామం గోదావరి నది, భద్రాచలం 10. నిర్మల్ జిల్లా చిత్యాల వాగు11. జయశంకర్ - భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి వాగు12. హనుమకొండ జిల్లా రెడ్డిపురం చెరువు సమ్మయ్య నగర్, పారిశ్రామిక ప్రమాదం పారిశ్రామిక ప్రమాదాల మాక్ ఎక్సర్‌సైజ్‌కు ఎంపికైన ప్రదేశాలు1. సంగారెడ్డి జిల్లా ఔరోబిందో ఫార్మా లిమిటెడ్, బోరపట్ల, హత్నూర మండలం వినియోగించే రసాయనాలు: మెథనాల్, నాఫ్తలీన్, ఎథనాల్, ఎథైల్ అసిటేట్, ఐసో ప్రొపైల్ ఆల్కహాల్ 2. మెడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ - హైదరాబాద్ స్మార్ట్ టెర్మినల్, ఐడీఏ ఫేజ్-3, చెర్లపల్లి ఇంధనాలు: మోటార్ స్పిరిట్,హెచ్‌ఎస్‌డీ, ఏటీఎఫ్, ఎథనాల్, బయోడీజిల్ 3.రంగారెడ్డి జిల్లానాట్కో ఫార్మా లిమిటెడ్, కెమికల్ డివిజన్, మెకగూడ, నందిగారసాయనాలు: అసిటోన్, మెథనాల్, ఐసో ప్రొపైల్ ఆల్కహాల్, మెథైల్ క్లోరైడ్, టోల్యూన్, హెక్సేన్, సైక్లో హెక్సేన్, ఎథైల్ అసిటేట్, హెచ్‌సీఎల్ గ్యాస్, సల్ఫ్యూరిక్ యాసిడ్, సోడియం హైడ్రాక్సైడ్, నైట్రిక్ యాసిడ్ 4. యాదాద్రి భువనగిరి జిల్లా డివిస్ ల్యాబొరేటరీస్, లింగోజిగూడెం, టోల్యూన్, మెథనాల్, ఆర్థో జైలిన్, క్లోరిన్, అమోనియా5. నల్గొండ జిల్లారెడ్డి ల్యాబ్స్, మిర్యాలగూరసాయనాలు: మెథాక్సీ డైబెన్జో అజెపిన్, సోడియం స్టియరిల్ ఫ్యూమరేట్, ఆక్సాౖర్బాజెపిన్, ఇస్ట్రాడెఫైలిన్ఈ మాక్ ఎక్సర్‌సైజ్ సమయంలో ఎన్‌డిఎంఏ నుంచి వచ్చిన ప్రత్యేక పరిశీలకులు లోపాలు, బలహీనతలు, సమన్వయ లోపాలను గమనించి నివేదిక సిద్ధం చేయనున్నారు.

ఉదయం 09:00 గంటల నుంచి 13:00 గంటల వరకు వరదల సన్నివేశం, రాత్రి వేళ సాయంత్రం 17:30 గంటల నుంచి 21:00 గంటల వరకు పారిశ్రామిక ప్రమాదాల సన్నివేశం ఎంపిక చేసిన పై జిల్లాలు, ప్రదేశాల్లో ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహిస్తారు.

# అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పేపర్-1 కీ విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఈ నెల 14న జరిగిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పేపర్-1కు సంబంధించిన కీ ఆదివారం విడుదల అయ్యింది. ఈ మేరకు పోలీసు నియామక మండలి ఛైర్మన్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా పేపర్ 1 పరీక్షలకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు వుంటే ఈ నెల 24 తేదీ ఐదు గంటల లోపున ప్రతీ అభ్యంతరానికి 500 రూపా యలు గేట్ వే పేమెంట్ ద్వారా చెల్లించాలని శ్రీనివాస రావు తెలిపారు. అభ్యంతరాలు సరిగ్గా వుంటే డబ్బులను వెనక్కు చెల్లించడం జరుగుతుందని, సరైన పత్రాలు లేకుండా చేసే అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబోమని ఆయన తెలిపారు.

# హైడ్రా కమిషనర్ గన్‌మ్యాన్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యాయత్నం





**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** హైడ్రా కమిషనర్ వద్ద గన్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ చైతన్య ఆర్థిక ఇబ్బందులు,వ్యక్తిగత సమస్యలతో ఆత్మహత్యకు యత్నించిన ఘటన కలకలం రేపింది. హాయత్ నగర్‌లోని తన నివాసంలో గన్‌తో కాల్చుకుని కృష్ణ చైతన్య ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. భార్యతో కలిసి హాయత్ నగర్‌లో నివసిస్తున్న కృష్ణ చైతన్య తీవ్రంగా గాయపడగా, కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కృష్ణ చైతన్య పరిస్థితి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమాచారం అందుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెంటనే కామినేని ఆసుపత్రికి చేరుకుని వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణ చైతన్యకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. చికిత్సకు హైడ్రా సంస్థ పూర్తిస్థాయిలో సహాయం చేస్తుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కాగా,ప్రాథమిక సమాచారం ప్రకారం..రెండేళ్ల క్రితం బెట్టింగ్, గేమింగ్ యాప్స్ పెట్టుబడులు పెట్టి భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. అప్పుల భారం పెరగడంతో తీసుకున్న లోన్లకు జీతం ఎక్కువగా కట్ అవుతూ రావడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం. ఈ ఒత్తిడే అతన్ని ఆత్మహత్య యత్నానికి దారి తీసినట్లు భావిస్తున్నారు. ఇదివరకే ఆర్థిక ఇబ్బందుల కారణంగా కృష్ణ చైతన్య ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఆయన తండ్రి హాయత్‌నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. అలాగే గతంలో ఒత్తిడి, ఆరోగ్య సమస్యల కారణంగా తలలో రక్తం గడ్డకట్టడంతో చికిత్స తీసుకున్నట్లు తెలుస్తోంది. విధుల పరంగా కృష్ణ చైతన్య ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనలేదని అధికారులు స్పష్టం చేశారు. అధికారులతో పాటు ఇతర సిబ్బందితో కూడా మర్యాదగా, గౌరవంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. విధుల విషయంలో అప్రమత్తంగా, క్రమశిక్షణతో ఉన్న వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కృష్ణచైతన్య ఆరోగ్యంపై కామినేని ఆసుపత్రి వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. అతడికి న్యూరోసర్జన్లు డాక్టర్ ఎం.ఎ.జలీల్, డాక్టర్ సాయిశివ నేతృత్వంలో శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. పుర్రెకు, మెదడుకు తీవ్రమైన పగుళ్లు ఉన్నట్లు నిర్ధారించామని వైద్యులు పేర్కొన్నారు. ఇంటెన్సివ్ న్యూరో క్రిటికల్ కేర్‌లో చికిత్స పొందుతున్నాడని, 48 గంటలు అతడిని అబ్జర్వేషన్‌లోనే ఉంచుతామని వైద్యులు ప్రకటించారు.

## పోలియో చుక్కలు చిన్నపిల్లలకు చాలా అవసరం..

**జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ .. పేట దుర్గాలమ్మ చెట్టు దగ్గర పల్స్ పోలియో బూత్‌లో పిల్లలకు పోలియో చుక్కలు వేసిన కూటమి నేతలు**



పాయకరావుపేట డిసెంబర్ 21, ప్రభాతవార్త

సున్నా నుంచి ఐదేళ్ల పిల్లలకు పోలియో చుక్కలు విధిగా వేయించాలనిఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులుతోట నగేష్ విజ్ఞప్తి చేశారు. పోలియో చుక్కలు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.సుభాష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బృందా వనంలో గల శ్రీ దుర్గాలమ్మ చెట్టు వద్ద ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లో ఆదివారం ఆయన టిడిపి నేతలతో కలిసి పిల్లలకు పోలియోచుక్కలు వేశారు. జనసేన నాయకులు తోట నగేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ సభ్యులుపెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యావ్వరహాలు బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ గూటూరు శ్రీనివాస రావు, జనసేన పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ఆచంట దొరబాబు కూటమి పార్టీల నాయకులు పసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి (ఎంపిహెచ్ఈఒ) డి. నెహ్రూ, ఏఎన్ఎం విజయకుమారి, అంగన్వాడి టీచర్లు, హెల్త్ విజిటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా మాజీ సిఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు**

పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. మాజీ సిఎం జగన్ బర్త్ డే కేకు ను అరకు ఎంపీ డా.గుమ్మా తనుజరాణి, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, మాజీ శాసన శాసన సభ్యురాలు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి కేకును కేట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని పార్టీ అధినేత జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని అరకు ఎంపీ డా.తనుజరాణి, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సంయుక్తంగా ప్రారంభించారు. పాడేరు శ్రీ మొదకొండమ్మ అమ్మవారి ఆలయంలో జగన్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ డా.తనూజరాణి మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్‌కు గిరిజనులు పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు తరుపున జన్మదిన శుభాకాంక్షలు ఎంపి తెలియజేశారు. మాజీ సిఎం పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అలాగే అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం, బాలసదనం ఆశ్రమంలో కేకు కటింగ్ సేవా కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందని ఏంపీ తనూజరాణి పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాం బాబు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు, నాయకులు చెట్టి వినయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు లోచలి వర ప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి సర్పంచులు చిట్టిబాబు, వనుగు బసవన్న దొర, గొల్లోరి నీలకంఠం సోమెలి లక్ష్మణ రావు, నాయకులు కోడా సుశీల, డీపీ రాంబాబు, మండల యువజన అధ్యక్షులు గల్లెలి లింగమూర్తి, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రు డు, గిడ్డి విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ వంతాల నాగరాజు, మినుముల కన్నపాత్రుడు, నాయకులు కిల్లు కోటిబాబు, లకే రత్నాబాయి, భూర మహేష్, పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసారు. ఈ శిబిరాన్ని అరకు ఎంపి డా.గుమ్మా తనూజ రాణి, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు జి.గౌరీ శంకర్ రావు, సుబ్రమణ్యం, రవి పాల్గొనగా ఈ శిబిరంలో యాభై మంది యువకులు రక్తదానం చేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హిమగిరి ప్రజలతో మమేకంతోనే గుర్తింపు



డుంబ్రిగుడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ప్రజలతో మమేకమై విధి నిర్వాహణ చేపడితే ఎక్కడికి వెళ్లిన తగిన గుర్తింపు లభిస్తోందని అరకు సీఐ హిమగిరి అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్లో బదిలీపై పాపినాయుడు ఎస్సైని వీడ్కోలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పోలీసు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు శాలువను కప్పి సన్మానించారు. ఉద్యోగుల్లో బదిలీలు సాదారణమన్నారు. విదుల పట్ల అంకితభావంతో నిర్వర్తిస్తే తగిన గుర్తింపు ఉంటుందన్నారు గిరిజన ప్రాంత ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగించాలని గ్రామాల్లో పోలీసు వ్యవస్థ పట్ల నమ్మకు కలిగేలా కృషి చేస్తే సమస్యలు పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. ఎస్సై సురేష్ పోలీసు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు దన్నెరావు, స్వామి, భాస్కరరావు రవి పాల్గొన్నారు.

## పరిపాలన అధికారిగా విశ్వనాథ్



డుంబ్రిగుడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

డుంబ్రిగుడ మండల పరిషత్తు పరిపాలన అధికారిగా చింతర్ల విశ్వనాథ్ ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ ఆయన పదోన్నతిపై పరిపాలన అధికారిగా జిల్లా పరిషత్తు అధికారులు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## డుంబ్రిగుడ ఎస్సైగా సురేష్



డుంబ్రిగుడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

డుంబ్రిగుడ మండల ఎస్సైగా ఎల్. సురేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. పాడేరు ఎస్సైగా పని చేసిన ఆయన బదిలీపై డుంబ్రిగుడ ఎస్సైగా వచ్చారు. ఆయనకు సిబ్బంది సాదర ఆహ్వానాన్ని పలికి పుష్ప గుచ్చాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పాటునందిస్తానన్నారు. గిరిజన సమస్యల పరిష్కారంలో ఓర్పు, సహనంతో సమన్వయం చేసుకుని పరిష్కార మార్గానికి చొరవ చూపుతానని ఆయన పేర్కొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**ఏపీటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతి రాజు**




పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటిఎఫ్) అల్లూరి జిల్లా సబ్ కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రావుల.జగన్ మోహన రావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతి రాజు హాజరై ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని అలాగే పీఅర్‌సి కమిటీ ఏర్పాటు చేసి ఐఆర్‌ను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై బోధనేతర కార్యక్రమాల నుండి విముక్తి కలిగించి ఉపాధ్యాయులకు ఒత్తిడి తగ్గించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర.ధనుర్జాయ్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.శ్యాంసుందర్, అర్.నాగేశ్వరావు, బి.చిన్నారావు, డి.శశికుమార్, జిల్లా కార్యదర్శులు డి.సన్యాసిరావు, వి.రామారావు, ఎస్.శాంతకుమారి, రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యులు జి. సత్యనారాయణ, బి. గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వపాలన

**ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి**



రాజవొమ్మంగి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగుతోందని ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌భాస్కర్ ఆరోపించారు. ఆదివారం రాజవొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ పార్టీ వ్యవస్థాపకులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఒక్క కొత్త పించను కూడా నేటికీ కనీసం మంజూరు చేయలేదన్నారు. నియోజక వర్గ ఎమ్మెల్యే విమర్శలు మానుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు.మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో వలంటీరు వ్యవస్థ ఏర్పాటు చేసి సంక్షేమ పదకాలను ప్రజలు వద్దకు ఇవ్వడం జరిగిందన్నారు. పింఛన్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అర్జీలు ఇచ్చారు. రగ్గులు, స్వీట్స్‌ను పంపిణీ చేశారు. వైస్సార్సీపీ మహిళా నేత శాంత కుమారికి ఇంటికి వెళ్లారు. ఇదే గ్రామానికి చెందిన నోరి వీరలక్ష్మి ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకొన్నారు. మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిపి గోము వెంకట లక్ష్మి, వైస్ఎంపిపి. లుసప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, నిర్మలాదేవి, అడపా కామేశ్వరరావు దాట్ల వెంకటేష్ రాజు, ఆధ్య రమేష్, కనిగిరి దుర్గాప్రసాద్, బొడ్డు వెంకటరమణ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, సవిరాల చంద్రుడు, చీడి శివ, మిరియాల గణిలక్ష్మి, తొంటా ఆదిరాజు, బూసరి సత్యనారాయణ, ఆగూరి సుబ్బలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కృష్ణుడుపాలెంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

కృష్ణుడు పాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మాజీ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు నండూరి గంగాధర్ రావు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి మట్ట రాంబాబు నండూరి సీతారాం, కోమలి ప్రసాద్, అలియాస్ మంటూర్ ప్రసాద్ బుడ్డిగా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం: అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఏం.స్వామి

డుంబ్రిగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎం స్వామి చెప్పారు. ఇక్కడి మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న పోలియో కేంద్రం లో ఆయన పరిశీలించి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఆయన మాట్లా డుతూ సున్నా నుండి ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలను వేయించాలని ఆయన సూచించారు. వైద్యసిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 1,12,839 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

**మినుములూరు పీహెచ్‌సిలో విన్నారికి పోలియో చుక్కలు వేసిన ఎంపి డా.తనూజరాణి**



పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలం, మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కేంద్రాన్ని అరకు పార్లమెంట్ సభ్యురాలు డా. గుమ్మ తనూజ రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. చిన్నారికి పోలియో చుక్కలను ఏంపీ డా.తనుజరాణి వేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అర్హులైన 05 సంవత్సరాల 1,29,959 మంది చిన్నారులను లక్ష్యంగా వ్యాక్సీన్ వేయవలసి ఉండగా ఆదివారం పోలియో బుత్ కేంద్రంలో 1,12,839 మంది చిన్నారులకు మొదటి రోజు పోలియో చుక్కలు అందించడం జరిగిందని, ఇతర కారణాల వలన పోలియో చుక్కలు పొందని చిన్నరులకు రేపు అనగా 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వార పోలియో చుక్కలు అందించి వంద శాతం పూర్తి చేయాలని అయన ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. కృష్ణమూర్తి నాయక్, పి.హెచ్.సి వైద్యాధికారి డా.వి సాయిశ్రీ, వైద్య సిబ్బంది పాల్గున్నారు.

## కొయ్యూరులో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

కొయ్యూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త



వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెం, ఎం. మాకవరంలలో ఘనంగా నిర్వహించారు. మండల మాజీ వైసీపీ అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అంబటి సూకాలమ్మ, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రేగటి మునలి నాయుడు, మర్రివాడ ఎంపీటీసీ పిల్లా గంగాభవాని, పెద మాకవరం ఎంపీటీసీ, అలాగే నేతలు నరసింహమూర్తి, అచ్యుత్, కోడా రాజుబాబు, గోకిరి చిన్నారావు, సురబోయిన సత్యా రావు, దిబ్బా కుమారి, కాకర బాలరాజు, పొడుగు సూరిబాబు, అచ్చిరాజు తదితరులు పాల్గొని జన్మదిన కేక్ కట్ చేసి, అటుపై రాజేంద్రపాలెం పిహెచ్సిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు.

## అరకులోయలో పోలియో చుక్కల కేంద్రాలకు విశేష స్పందన

**మ్యూజియం కేంద్రం వద్ద 200 మందికి పైగా పర్యాటక చిన్నారులకు పోలియో చుక్కలు**



అరకులోయ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో ఆదివారం ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియం వద్ద గన్నెల పిహెచ్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన పోలియో చుక్కల కేంద్రం వద్ద సుమారు 200 మందికి పైగా పర్యాటక పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ కేంద్రం సేవలు డిఐఓ డాక్టర్ కమల కుమారి, ఎన్ హెచ్ ఎం పిఓ డాక్టర్ కిరణ్ కుమార్, గన్నెల మెడికల్ అధికారి డాక్టర్ జె కె నాయుడు లు ఆధ్వర్యంలో జరగగా, జిల్లా ప్రజారోగ్య సంచాలకులు (డిపిహెచ్) డాక్టర్ కె పద్మావతి పోలియో చుక్కల కేంద్రాలను పర్యవేక్షించారు. కాగా అరకులోయ మండలంలో గన్నెల, మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 70 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 4 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులతో పాటు పర్యాటకులు సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యాన వన కేంద్రం, ఏపీఎస్ఆర్టీసీ అరకు బస్ స్టేషన్ వంటి ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పర్యాటకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే గిరిజన మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రం ద్వారా రాష్ట్రంలో వీలైతే దేశంలోనే అత్యధికంగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్న లక్ష్యంతో ఉన్నామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా అరకు సందర్శనకు వచ్చిన తమకు సందర్శిత ప్రాంతాల వద్ద అధికారులు ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని చూసి చాలా సంతోషించామని, తమ పిల్లలకు అరకులోయలో పోలియో చుక్కలు వేయించామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పర్యాటకుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా పర్యాటకు పేర్కొన్నారు. అరకు సందర్శిత ప్రాంతాల వద్ద ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కేంద్రాల సేవలను ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పర్యాటకులు కూడా వినియోగించుకున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పల్స్ పోలియో కార్యక్రమం..

ఏటపాక, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మండల వరిధిలోని నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నికి డిప్యూటీ డి.యం. అండ్ ఎచ్.ఓ డాక్టర్ పుల్లయ్య పల్స్ పోలి యో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు అందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అని సూచించారు. డాక్టర్ దుర్గ ప్రసాద్ ఈరోజు గ్రామంలోని బూత్‌లను పరిశీలించడం, మైగ్రేషన్ గ్రామాలలో పిల్లవాడికి రెండు పోలియో చుక్కలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యవాణి హెల్త్ అసిస్టెంట్‌లు ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

## గిరి కైలాస క్షేత్రాన్నిదర్శించుకున్న ఫ్రాన్స్ దేశస్తులు



పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

గిరి కైలాస క్షేత్రం శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి వారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని ఫ్రాన్స్ దేశస్తులు ఆదివారం దర్శించుకున్నారు. వారిపేరిత ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాముఖ్యతను ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఫ్రాన్స్ దేశస్తులకు వివరించారు.

## లబ్బర్తిలో కోడి పందాలపై పోలీసులు దాడులు

రాజవొమ్మంగి, డిసెంబరు 21, ప్రభాతవార్త



ఆదివారం సాయంత్రం లబ్బర్తి గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న సమాచారం మేరకు సి.ఐ. గౌరీశంకర్, ఎస్.ఐ శివకుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసులు దాడులను చేసామని సి.ఐ అన్నారు. రూ.4,100లు నగదు, రెండు కోళ్లు, రెండు కోడి కత్తులు, అరుగురుని పట్టుకున్నట్లు సి.ఐ వెల్లడించారు. కేసు నమోదు చేసామని ఎస్.ఐ అన్నారు. కోడి పందాలు, చిత్తులాట, పేకాట ఆడితే నేరుగా తెలియజేయవచ్చునని ఎస్.ఐ అన్నారు.

## కూనవరం మండలంలో పల్స్ పోలియో విజయవంతం



కూనవరం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

కూనవరం మండలంలోని కూనవరం, కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 1723 మంది 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. 60 బూత్‌ల ద్వారా 280 మంది సిబ్బంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యశాఖ అధికారులు వెల్లడించారు. కొండల పైనున్న కొండరెడ్ల గ్రామాలైన టేకులద్ది తదితర గుట్టలలో నున్న గ్రామాలలోని పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు. అలాగే హైరిస్క్ గ్రామాలైన కన్నాపురం, రామచంద్రపురం, గండి కొత్తగూడెం గ్రామాలలోని పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు. కూనవరంలో సర్పంచ్ హేమంత్, కోండ్రాజుపేట గ్రామంలో ఎంపీపీ పాయం రంగమ్మలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజీవ్, డాక్టర్ శ్రీనివాసమూర్తి, ఎంపీడీవో జగన్నాథరావు, సిడిపిఓ, టిడిపి నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## కళింగ ఆత్మీయ సమావేశంపై సమీక్షా

మాధవధార, డిసెంబర్ 21, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో చౌదరి సత్యనారాయణ తోటలో డిసెంబర్ 28న కళింగ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు విశాఖ జిల్లా ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పేడాడా నర్సింగరావు అన్నారు. స్థానిక మాధవధారలో ఆదివారం నాడు ఓ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమావేశం ఏర్పాటుపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కళింగ ఆత్మీయ సమ్మేళనానికి విశాఖ నుండి ఆరోజున కళింగ బంధువులు ఎంతమంది బయలుదేరుతున్నారు, రవాణా వ్యవస్థ, పలు విషయాలపై చర్చించారు.

## ప్రజల తరపున పోరాడిన నిజమైన విప్లవకారులు మార్క్సిస్టులే

**నరేగా రద్దుతో గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి గండి.. సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు**



చింతూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రజల తరపున పోరాడిన నిజమైన విప్లవకారులు మార్క్సిస్టులని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అనుసరించిన కమ్యూనిస్టులేనని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఈ మేరకైనా విద్య, వైద్యం, మోలిక వసతులు కల్పించబడ్డా యంటే అది సిపిఎం పోరాటాల ఫలితమేనని, ఈ పోరాటాలను రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అమరవీరుల స్ఫూర్తితో యువత సిద్ధం కావాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. సిపిఎం అమరవీరుల సంస్మరణ సభ చింతూరులోని పాత ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. బత్తుల భీష్మారరావు భార్య హైమావతి రచించిన భీష్మ రావు పుస్తకాన్ని వేదికపై ఆవిష్కరించారు. ముఖ్యవక్తంగా హాజరై బీవీ రాఘవులు మాట్లాడుతూ 40 సం.ల క్రితం ప్రజల కోసం పనిచేస్తున్న తమ పార్టీ నేత బత్తుల భీష్మరావు, బండారు చంద్రావులను మావోయి స్టులు పొట్టను పెట్టుకున్నారని గుర్తు చేశారు. అక్కడి నుంచి మొదలై శ్యామల వెంకటరెడ్డి, పులిరా మయ్య, పత్రా ముత్యం వంటి వారిని హత్య చేశారని వివరించారు. కుంజా బుజ్జి, సున్నం రాజయ్య వంటి ఓ సుమారు 30 మంది నాయకులు ఓవైపు పాలకులు మరోవైపు మావోయి స్టుల నిర్బంధాలను ఎదుర్కొని గిరిజన ప్రజలకు అండగా నిలబడి సేవలందించారని వివరిం చారు. రంప చోడవరం జిల్లా ఏర్పాటు సిపిఎం పోరాట ఫలితం అని అన్నారు. కామ్రేడ్ బేష్మారావు సతీమణి హైమావతి మాట్లాడుతూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అమరవీరుల కలల్ని నిజం చేయాలని అన్నారు.

## ఆదివాసీలకు రగ్గులు పంపిణీ



అరకులోయ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

చలితో బాధపడుతున్న ఆదివాసీలకు విశాఖపట్నం సీతమ్మధారకు చెందిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహాయంతో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణీ చేసారు. అనంతగిరి, అరకు మండలాలోని 500 మంది గిరిజనులకు అందజేశారు. అరకువేలి మండలంలోని చినలబుదు పంచాయతీ తురాయిగూడ, కరాయిగూడలో రగ్గులు పంపిణీ చేసినట్లు అల్లూరి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ప్రభాకరరావు తెలిపారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలకు రగ్గులు అందజేసిన వాకర్స్ అసోసియేషన్‌ను ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాలదేవ్ అభినందించారు. అల్లూరి వాకర్స్ అసోసియేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంతారావు, మాజీ సర్పంచ్ పితంబర్, ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు జగన్నాథం, రామారావు, ముకుందు, కొండలరావు, మొద్దు, సహదేవ్ పాల్గొన్నారు.

## విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



కొయ్యూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం మండలంలోని రాజేంద్రపాలెం, యు.చీడిపాలెం, డౌనూరు, కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల పర్యవేక్షణలో విజయవంతంగా సాగింది. యు.చీడిపాలెం పిహెచ్‌సి పరిధిలో 709 మంది పిల్లలకు పోలియో చుక్కలు లక్ష్యం కాగా వారిలో 655 మంది పిల్లలకు చుక్కలు వేశారు. రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 70 బూతుల్లో కలిపి 2601 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. డా.జగదీష్ నాయక్, డా.స్నేహలతారెడ్డి ఆధ్వర్యంలో ఒక మొబైల్ బూత్‌లో రెండు ట్రాన్సిస్ట బూతుల్లో కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు. సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్, పీహెచ్ఎం భాగ్యవతి, హెచ్ వి భూలోక, లక్ష్మి, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఎమ్ఎల్ హెచ్ పీలు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆలయం ప్రాంగణంలో మాజీ సిఎం వై.ఎస్.జగన్ పుట్టిన రోజు వేడుకలు

పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కలపవల్లి పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండ అమ్మవారి సన్నిధిలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాడేరు పార్టీ సీనియర్ నాయకులు కిల్లు కోటిబాబు నాయుడు బోనంగి వెంకట రమణ దన్నేటి పలాస రాము లకే రత్నబయి వారి ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయంలో మాజీ సిఎం జగన్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఆలయ కమిటీ సభ్యుల ఎస్.రామకృష్ణ, బోనంగి వెంకటరమణ దన్నేటి పలాస రాము, కిల్లు చంద్రమోహన్ కుమార్ నాయుడు, కొణతాల సతీష్, కారం దేవుడు, లకే రత్నబయి, పలాసి రమణమ్మ, పిట్ట నవీన్ టీ. ఈశ్వరరావు టీ. కుమార్, మోద స్వరూప, అమ్మవారి సేవకులు కాళ్ల మోదక్ కిరణ్, భువనేశ్వరి, కిల్లు అనంత కుమారి, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, ఏ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం అందరి బాధ్యత



అరకులోయ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పోలియో రహిత సమాజంకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిలో సాయిరాం పిలుపునిచ్చారు. బుధవారం ఎండపల్లి వలసలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమానికి పరిశీలించిన ఆయన మాట్లాడారు. పల్స్ పోలియో కేంద్రాలకు విశేష స్పందన లభించిందని, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి బిడ్డ ఆరోగ్యానికి కీలకమని చెప్పారు. మాజీ సర్పంచ్ వంతల పూర్ణ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచడంలో స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించాలన్నారు. అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

పాడేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం సెరిబయలు గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని గిరిజన సహకార సంస్థ (జిసిసి) డైరెక్టర్ బొర్రా నాగరాజు సందర్శించారు. జీరో నుంచి ఐదు సంవత్సరాలు లోపు వయస్సు ఉన్న చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను బొర్రా నాగరాజు వేశారు. పల్స్ పోలియోచిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ నాగరాజు పిలుపు నిచ్చారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పొంగిన జగన్ జన్మదిన వేడుకలు



అడ్డతీగల డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయపల్లి గ్రామంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ అనంతబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరై భారీ కేక్ కట్ చేశారు. ఎమ్మెల్సీ అనంత బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రజాదరణతో పాటు అభివృద్ధి, సంక్షేమ పాలనతో ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని అన్నారు. పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## పల్స్ పోలియో నూరుశాతం పూర్తి

రాజవొమ్మంగి, డిసెంబరు 21, ప్రభాతవార్త



ఆదివారం రాజవొమ్మంగి మండలంలో గల మూడు పి.హెచ్.సిలు పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం నూరు శాతం పూర్తయ్యిందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. జడ్డంగి పి. హెచ్. సి పరిధిలో 0..5 సం లోపు చిన్నారులు 823 మందికి వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా, 910 మందికి వేయడం జరిగిందని డా.పావని తెలిపారు. డా.పావని, డా.నాగార్జున, గొడుగు నాగవాసు, నీలాద్రి లక్ష్మి, భూముల వెంకటరమణ, శ్యామ్యూల్, రాజబాబు, పద్దరాజు, ఆశలు, అంగన్వాడీ వర్కర్స్, హెల్త్ అసిస్టెంట్స్, ఏ.ఎన్.యంలు పాల్గొన్నారు. రాజవొమ్మంగి పి.హెచ్.సిలో 1,213 మందికి 1,338 మంది వ్యాక్సిన్ వేసినట్లు డా.సుష్మ తెలిపారు. పద్మావతి, శ్రీధర్, అప్పలనర్స, లక్ష్మయ్య, రాజబాబు, నానిబాబు, అధికారి సత్యనారాయణ, పాల్గొన్నారు. లాగ రాయి పి.హెచ్.సిలో 647 మందికి వ్యాక్సిన్ వేసామని డా.శరత్ చంద్ర, డా.సతీష్, విల్సన్‌బాబు, రమాబాయి, రామిరెడ్డి, రాజబాబు, ఆశలు, అంగన్వాడీ వర్కర్స్, ఏ.ఎన్.యంలు, పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిజన్మదిన వేడుకలు



హుకుంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అరుకు నియోజకవర్గం హుకుంపేట కేంద్రంలో ఆదివారం ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ టీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎన్నడూ లేని విధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చిన ఘనత ఆ మహనీయునిది ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిత్యం కృషి చేసిన జగన్ మోహన్ రెడ్డి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.